ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

#

***º$«§æþÐéÆæÿ…, Ðèþ*Ça 21, 2001***

వాల్యూం -- **IV** నంబరు -- **4**

శకసంవత్సరము – **1922,** ఫాల్గుణ –**30**

***WEDNESDAY, THE 21st MARCH, 2001***

VOL-- IV No. 4
30 - PHALGUN , 1922 - S.E.

**#**


శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు – **500 004.**
LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
**HYDERABAD**
500 004.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | | శ్రీ ఆర్. భాస్కరన్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| | | శ్రీమతి ఇందిరాగాంధి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

# అధికార నివేదిక

## ( నాల్గవ సమావేశము : ఇరవై రెండవ రోజు )
## బుధవారము, మార్చి 21, 2001
## సభ ఉ. 8 గం.30 ని. లకు ప్రారంభమైనది
## ( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

### విషయ సూచిక


1. సభా కార్యక్రమము
   వాయిదా తీర్మానముల అనుమతి గురించి
2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు
3. స్వల్ప వ్యవధి ప్రశ్నలు
4. జీరో అవర్
5. అర్జీల సమర్పణ
6. సభా సమక్షంలో ఉంచిన పత్రము

7. ప్రభుత్వ బిల్లులు

1. 2001, ఎన్.టి.ఆర్. వైద్య విజ్ఞాన శాస్త్రాల విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లు

2. ఆంధ్ర ప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమనిధి మరియు ఆంధ్ర ప్రదేశ్ న్యాయవాదుల గుమాస్తాల సంక్షేమ నిధి (సవరణ) బిల్లు

3. 2001, ఆంధ్ర ప్రదేశ్ విశ్వవిద్యాలయాల (సవరణ) బిల్లు

8. 2001 – 2002 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్లకొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం . XII -- హోంశాఖా
అభ్యర్థన నెం . XIII -- జైళ్ల నిర్వహణ
అభ్యర్థన నెం . X -- విత్తపాలన
అభ్యర్థన నెం . III -- న్యాయపాలన

(ప్రతిపాదించబడినవి)

9. సభా కార్యక్రమము

---------

## సభా కార్యక్రమము

## వాయిదా తీర్మానముల అనుమతి గురించి

( కాంగ్రెస్, బి.జె.పి., సి.పి.ఐ.–ఎం పార్టీలకు చెందిన సభ్యులు తమ తమ స్థానాలలో లేచినిలుచుని, తమ ఎడ్జర్న్‌మెంట్ మోషన్లపై మాట్లాడడానికి ప్రయతనంచారు)

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి (మడకశిర) : ఈ రాష్ట్రంలో ఎయిడ్స్ ఇంత ఎక్కువగా ఎందుకున్నదో మాకు అర్థం కాలేదు. కాని పరిస్థితి ఇది ('వార్త' దినపత్రికలో 'బలిపీఠంపై ప్రజారోగ్యం' అన్న శీర్షికను అధ్యక్ష స్థానం వైపు చూపారు) గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో యూజ్ చేసిన వాటినే మళ్లీ యూజ్ చేస్తున్నారు. సి.ఎం. ఆఫీసులోనే ఒక చిన్న సార్ హస్తం ఇందులో వుంది. రు.40.00 కోట్లు ఇందులో దుర్వినియోగమైంది.

MADAM SPEAKER: You all please come in another form, so that I will allow you to discuss.

( 'బలిపీఠంపై ప్రజారోగ్యం' అన్న 'వార్త' దినపత్రికలోని శీర్షిక జిరాక్స్ ప్రతులను కాంగ్రెస్ సభ్యులు సభలో ప్రదర్శించారు.)

శ్రీ ఎం.ధర్మారావు (హనుమకొండ) : పీటర్ సుబ్బయ్య అనే వ్యక్తి, నగర శివారు ప్రాంతాలలో వుండే లంబాడీ తెగలోని ఆడపిల్లలను విదేశాలకు అమ్మే పరిస్థితి వుంది. దీని మీద మేమిచ్చిన ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌పై చర్చకు అనుమతించండి.

('ఈనాడు' పత్రికలో 'మళ్లీ తెరపైకి పీటర్ సుబ్బయ్య' అన్న వార్తను అధ్యక్ష స్థానం వైపు ప్రదర్శించారు)

శ్రీ డి.నాగేందర్ (ఆసిఫ్‌నగర్) : మేడమ్, వన్ సజెషన్. గవర్నమెంట్ హాస్పిటల్స్‌లో వున్న దుస్థితిని ఆరోగ్య శాఖా మంత్రిగారి దృష్టికి తీసుకురావాలి.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : మేడమ్ అసలు గవర్నమెంట్ వున్నదా, లేదా అనేది అర్థం కావడం లేదు.

MADAM SPEAKER: First Adjournment Motion given notice of by Sri N. Indrasena Reddy, Sri M. Dharma Rao and Dr. K. Lakshman with regard to sale of infants, second Adjourment Motion given notice of by Sri Nomula Narsimhaiah and Sri Sunnam Rajaiah regarding partial demolition of Dr. Ambedker statue in the premises of Z.P. High School, Ivolavaram of East Godavari district, thereby insulting dalits in the State and the third Adjourment Motion given notice of by Dr. Y.S. Rajasekhar Reddy, Dr. P. Shankar Rao, Sri D. Srinivas, Dr. M.V. Mysura Reddy, Sri J.C. Divakar Reddy, Sri K. R. Suresh Reddy, Dr. G. Chinna Reddy, Sri N. Raghuveera Reddy, Sri J. Ram Mohan Rao, Smt. G. Kuthuhalamma, Sri A. Ramnarayana Reddy and Sri A. Vivekananda Reddy, were disallowed. You all please come in another form, so that I will allow you to discuss.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : మేడమ్, ఒక తప్పుడు కేసు పెట్టి, నిన్న నాలుగు గంటలసేపు సభా సమయాన్ని వృధా చేసారు. కాని ఇది చాలా ముఖ్యమైన విషయం. దయచేసి దీనిని చర్చకు అనుమతించండి.

MADAM SPEAKER: I don't allow anybody.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రేకల్) : అధ్యక్షా, ఇది దళితుల మనోభావాలకు సంబంధించిన సమస్య. దయచేసి మా ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌పై చర్చకు అనుమతించవలసిందిగా కోరుతున్నాను. అంబేద్కర్ మహానుభావుడు లేకపోతే, శాసన సభలో నాలాంటి వాడు వుండేవాడే కాదు. అటువంటి మహానుభావుడ్ని కూడా అవమాన పరచే పద్ధతిలో వున్నారు. అటువంటి వారిపై సరియైన చర్య తీసుకోవలసిన అవసరం వుంది. ఎక్కడ చూసినా ఏదోరకమైన దాడి దళితులపై జరుగుతోంది. (ఆంధ్ర భూమి దిన పత్రికను అధ్యక్షస్థానం వైపు ప్రదర్శించారు)

MADAM SPEAKER: You all please come in another form, so that I will allow you to discuss.

శ్రీ డి.నాగేందర్ : ఆర్థిక శాఖా మంత్రిగారిని స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

శ్రీ ఎం.ధర్మారావు : ఎన్.జి.ఒ. పేరుతో పీటర్ సుబ్బయ్య చేస్తున్న దురాగతాలను అరికట్టాలి. చిన్న పిల్లలను అమ్ముకుంటున్నారు.

శ్రీ నోముల నర్సింహయ్య : ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వుంది. ఇది దళితుల మనోభావాలకు సంబంధించిన సమస్య. దళితులకు ఏ రకమైన రక్షణ లేదు. దయచేసి దీనిని చర్చకు అనుమతించవలసిందిగా కోరుతున్నాను. నిన్న ఎటువంటి ప్రాధాన్యతా లేని విషయాలను గురించి మనం చర్చించాము. దళితులకు అవమానం జరుగుతోంది.

MADAM SPEAKER: You all please come in another form, so that I will allow you to discuss. మీరు సహకరిస్తేనే క్వశ్చన్ అవర్‌లోకి వెళతాము. దయచేసి కూర్చోండి.

శ్రీ డి.నాగేందర్ : క్వశ్చన్ అవర్ తరువాత మంత్రిగారిని ఒక స్టేట్‌మెంట్ ఇవ్వమనండి.

ఉ.8.40

MADAM SPEAKER: You please come in another form, I will definitely allow you to discuss.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి (పులివెందల) : సభ్యులు ఇచ్చిన మూడు అడ్జర్న్‌మెంట్ మోషన్స్, కాంగ్రెస్, బిజెపి, సిపియం అన్నీకూడా చాలా ముఖ్యమయినవి. మొదటిది దాదాపు రు.30, 40 కోట్లకు సంబంధించింది.

మేడమ్ స్పీకర్: మళ్లీ సబ్జక్ట్‌లోకి పోవలసిన అవసరం లేదు. నేను చదివాను....

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: ~~ఈ~~ మూడు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ గురించి ప్రభుత్వం ~~ఈ~~ రోజు కాకున్నా రేపు అయినా ఒక్కోదానికీ స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. దీనికి మళ్లి డిస్‌కషన్ అవసరం లేదు. ఆఖరి వారంలోకి వచ్చాము. మళ్లీ ఇంకొక ఫార్మ్‌లో రండిఅని అంటే కష్టము.

శ్రీ నోముల నర్సింహయ్య: మా అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద ఇవ్వమనండి...

మేడమ్ స్పీకర్: నర్సింహయ్యగారూ, ప్రభుత్వం స్టేట్‌మెంట్ ఇస్తామని చెప్పడం జరిగింది. ప్రభుత్వం చెప్పేది మీకు వినడానికి ఇష్టం లేదా? వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారూ, మీరే వారికి చెప్పండి, మీరు చెబితే వారు వినేటట్లు ఉన్నారు. ...

శ్రీ నోముల నర్సింహయ్య: చెప్పమనండి.....

SRI Y. RAMAKRISHNUDU: With reference to the point raised by Sri N. Narasimhaiah, I am once again telling that we will come forward with a statement. రాజశేఖరరెడ్డిగారు మూడు అడ్జర్న్‌మెంట్ మోషన్స్ మీద స్టేట్‌మెంట్ ఇస్తారాఅని అడిగారు. మూడిటి మీద ఇస్తామన్నాము. మళ్లీ బొట్టు పెట్టి ప్రతి ఒక్కరికి చెప్పవలసిన అవసరం లేదు........

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) : వారికి బొట్టు పెట్టి చెప్పినట్లేకదా.......

శ్రీ వై. రామకృష్ణుడు: ఆయనకు బొట్టు ఉన్నట్లే కనబడుతుంది. Again with a partiular reference to the three adjournment motions, I am once again assuring you that the Government will come forward with necessary statements.

## నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమధానములు

## నల్లగొండ – మహబూబ్‌నగర్ ఆర్ అండ్ బి రోడ్డును వెడల్పు చేయుట

ప్రశ్న నెం:181(1503)

శ్రీ జి. జైపాల్ యాదవ్ (కల్వకుర్తి) : గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింద సమాచారం తెలియచేస్తారా?

అ) నల్గొండ, మహబూబ్‌నగర్ ఆర్ అండ్ బి రోడ్డును చౌరస్తా మల్లేపల్లి నుండి చించోళి వరకు విస్తరింపచేయడానికి ఏదేని ప్రతిపాదనలు ఉన్నాయా?

ఆ) అయినట్లయితే, పై రోడ్లు నాలుగు రాష్ట్రాలకు అంటే మహారాష్ట్ర, కర్నాటక, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్ వెళ్లడానికి వీలు కల్పిస్తున్నందున ప్రాధాన్యతనిస్తూ సదరు రోడ్డును వెడల్పు చేసి పనులను ప్రారంభించేందుకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**రోడ్లు, భవనాల శాఖామంత్రి (శ్రీ కె. విజయరామారావు)**

అ) అవునండీ

ఆ) టెండరు విధానాన్ని తగు రీతిగా పాటించడం ద్వారా త్వరలో ఈ పనులను చేపట్టడం అవుతుంది.

శ్రీ జి. జైపాల్ యాదవ్: గౌరవ మంత్రిగారు చెప్పిన విధంగా, మహబూబ్‌నగర్ ఆర్ అండ్ బి రోడ్డును చౌరస్తా మల్లేపల్లి నుండి చించోళి వరకు విస్తరింప చేయడానికి ఏదేని ప్రతిపాదనలు ఉన్నాయాఅని అంటే, ఉందని అన్నారు. ఈ రోడ్డు అతి ప్రాచీనమయినది. చాలా ప్రాధాన్యతను సంతరించుకుంది. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నిర్మాణం చేసిన రోడ్డులో ఇది ముఖ్యమయినది. ఐదు రాష్ట్రాలను కలిపే రోడ్డు. ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్ర, ఒరిస్సా, పశ్చిమ బెంగాల్‌ని కలిపే 200 కి.మీ తక్కువ నిడివిగల రోడ్డు. కొడంగల్ నుండి కల్వకుర్తి, దేవరకొండ ద్వారా ఇది అక్కడి ప్రాంతాలను కలుపుతూ ఒరిస్సా చేరుతుంది. శ్రీకాకుళం ద్వారా వెళుతుంది. ఈ రోడ్డును వెడల్పు చేయకపోతే కొంతవరకూ టెండర్స్ పిలుస్తామన్నారు. ఎక్కువ సంఖ్యలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం తీసుకువెళుతున్న మిషనరీ, సిమెంట్ లారీలు ఎక్కువగా వెళ్లడంవల్ల ఎక్కువ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇది సింగిల్ రోడ్డు. మొత్తం రోడ్డు దేవరకొండ నుండి చించోళి వరకూ వెడల్పు చేసే కార్యక్రమం మొత్తం ఈసంవత్సరం టేకప్ చేయడానికి ఏ నిధుల నుండి ఎప్పటివరకూ టేకప్ చేస్తారో చెప్పమనండి.

శ్రీ కె. విజయరామారావు: ఈ రోడ్డు ముఖ్యమయినదనే విషయం గౌరవ సభ్యులు చెప్పినదానికి నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఈ ప్రాముఖ్యతను గుర్తించే మహబూబ్‌నగర్ నుండి చించోళి వరకూ సిఆర్ఎఫ్ స్కీమ్ క్రింద రు.520 లక్షలు అంటే రు.5.2 కోట్ల ఖర్చుతో వెంటనే ఈ రోడ్డు నిర్మాణం బహుశా ఒక నెల రెండు నెలల్లో వైడెనింగ్ టేకప్ చేయడం దరుగుతుంది. అదే విధంగా, ఈ రోడ్డు మహబూబ్‌నగర్ నుండి నల్గొండే కాకుండా, మహబూబ్‌నగర్ నుండి చించోళి వెళుతుంది. ఆ రోడ్డు కూడా ఇంతకు ముందు ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ రు.9.20 లక్షల ఖర్చుతో వెడల్పు చేసే కార్యక్రమం కూడా చేపట్టడం జరిగింది. ఈ రెండు వర్క్స్ ఒకేసారి ఈ నెలలో మొదలుపెడతామని తమ ద్వారా వారికి తెలియచేస్తున్నాను. వారు అన్నట్లు, ఇదీ మరీ పొడవైన రోడ్డు. షుమారు 163 కి.మీ. మహబూబ్‌నగర్ నుండి నల్గొండ, మహబూబ్‌నగర్ నుండి చించోళి 92కి.మీ. ఉంది. అన్నీ ఒకేసారి చేయడం వీలు కాదు. కాబట్టి ఇప్పుడు 28.6 కి.మీ స్ట్రెచ్, తరువాత 13.1 కి.మీ స్ట్రెచ్, 32 కి.మీ ఇంకొక స్ట్రెచ్ అన్నీ కలిపి ఈ సంవత్సరం టేకప్ చేయడం అవుతుంది. మిగిలిన

సంవత్సరాలలో అంటే మూడు సంవత్సరాల లోపు మ్యాగ్జిమం ఈ రోడ్డు నలొండ నుండి మహబుబ్‌నగర్ ద్వారా చించోళి వరకూ వైడెనింగ్ పూర్తి చేయాలని ప్రభుత్వ సంకల్పం . దీనికి తగిన నిధులు టైఅప్ చేయడం జరుగుతోంది. ప్లానింగ్ అయ్యింది. వర్క్స్ కూడా త్వరలో మొదలుపెడతాము.

శ్రీ పి. రాములు (అచ్చంపేట) : ఇది మహబూబ్‌నగర్ జిల్లా, నల్గొండ జిల్లా మధ్యన ఉన్న అతి ప్రధానమయిన మార్గము. మంత్రిగారు సమాధానంలో టెండర్ విధానాన్ని తగు రీతిగా పాటించడం ద్వారా త్వరలో ఈ పనులను చేపట్టడం అవుతుందని అన్నారు. ఇప్పుడున్న టెండర్ ఈ రోడ్డు చేపట్టడానికి తగిన విధంగా లేవనా లేదా ఈ రోడ్డుకు ప్రత్యేకమయిన ఏదయినా కార్యక్రమం ద్వారా టెండర్ పిలిచి చేస్తారా? అదే విధంగా జడ్చర్ల నుండి కల్వకుర్తి, దేవరకొండ, మల్లేపల్లి చౌరస్తా వరకూ చాలా ప్రధానమయిన రోడ్డు ఉంది. దేవరకొండ నుండి కల్వకుర్తి ద్వారా జడ్చర్ల వరకూ ఈ రోడ్డును మొత్తం చేపట్టడం జరుగుతుందా?

శ్రీ కె. విజయరామారావు: నేను టెండర్ ద్వారా తగు రీతిగా అని తెలుగులో చెబితే అలా వచ్చింది. అసలు వర్క్ శాంక్షన్ అయ్యింది. ఫాలోయింగ్ డ్యూ ప్రొసీజర్ ఇన్ టెండర్స్‌ని తెలుగులో తగు రీతిగాఅని చెప్పడం జరిగింది. టెండర్స్ పిలవడం వర్క్స్ చేయడం జరుగుతుంది. కొత్తగా ఏమీ లేదు. మామూలు టెండర్ ప్రొసీజర్ ఫాలో అవ్వడం జరుగుతుంది. వారు చెప్పిన ప్యాచెస్ నల్గొండ నుండి మహబూబ్‌నగర్ వరకూ వైడెన్ అయ్యింది. వివరంగా చెప్పాను. ఇంకా కొన్ని భాగాలు మిగిలి ఉంటాయి. అది వచ్చే సంవత్సర ప్రోగ్రామ్‌లో పూర్తి చేయడం జరుగుతుంది. ఈ రోడ్డు మాత్రం ముఖ్యమయినదని గుర్తించడం జరిగిందని తమ ద్వారా గౌరవసభ్యులకు తెలుపుతున్నాను.

MADAM SPEAKER: Question No. 182 (2121) is postponed at the request of the Member. Question No. 2036, Minister for Backward Classes Welfare and Fisheries.

ఉ. 8.50

## శ్రీకాకుళం జిల్లాలో భావనపాడు చేపలరేవు

ప్రశ్న నెం. 183( 2036.)

సర్వ శ్రీ జి.ఎస్.ఎస్. శివాజి (సోంపేట), శ్రీ కె.అచ్చన్నాయుడు (హరిశ్చంద్రపురం) : గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమం, మత్స్య పరిశ్రమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

(అ) శ్రీ కాకుళం జిల్లాలోని ''భావనపాడు'' చేపలుపట్టే ఓడరేవు పనులను ఏ తేదీన ప్రారంభిస్తారు.
(ఆ) దీనికి అంచనావేసిన వ్యయం ఎంత ?
(ఇ) ఇప్పటివరకు ఎంత మొత్తం ఖర్చు చేశారు.
(ఈ) ఇది ఎప్పటిలోపు పూర్తవుతుంది ?

**వెనుకబడిన తరగతుల సంక్షేమం, మత్స్య పరిశ్రమ శాఖ మంత్రి ( శ్రీ ఎస్ నర్సింహారావు)**

(అ) భావనపాడు చేపలు పట్టే ఓడరేవు పనులు 1-5-1982 తేదీన ప్రారంభమయ్యాయి.
(ఆ) రూ.412.00 లక్షల వ్యయంతో ప్రాజెక్టును అంచనా వేయడం జరిగింది.
(ఇ) చేపలుపట్టే ఓడరేవు నిర్మాణం కోసం సుమారుగా రూ. 370 లక్షలు ఖర్చు చేయడం జరిగింది.

(ఈ) చేపలు పట్టే ఓడరేవుకు సంబంధించిన సివిలు పనులన్నింటిని 1988లో పూర్తి చేయడం జరిగింది. అయితే, కాలువ ముఖద్వారం వద్ద ఇసుక మేట వేయడం మూలంగా ఓడరేవుపని ప్రారంభించలేదు. కాలువ ముఖద్వారం వద్ద ఇసుక మేట సమస్యను అధిగమించడానికి తగిన నిర్మాణాలతోపాటు పూడిక తీసే పనిని ఇంకా పూర్తి చేయాల్సి వున్నది.

శ్రీ జి.ఎస్.ఎస్. శివాజీ :- అధ్యక్షా, గత 20 సంవత్సరాల నుండి శ్రీకాకుళం జిల్లాలో ఈ సమస్య అపరిష్కృతముగా ఉంది. ఎప్పటిలోపు దీనిని పుర్తి చేస్తారని స్పెసిఫిక్‌గా అడిగాను. దానికి సరైన సమాధానము రాలేదు. ఎప్పటిలోపు పూర్తి చేస్తారో బహుశా మంత్రి గార్కే తెలిసుండకపోవచ్చు. ఈ విషయమై సమాధానం చెప్పించాలి. జరగాల్సిన పనేదైతే ఉందని చెపుతున్నారో దానికి కావాల్సిన అంచనాల విలువ ఎంత ? మీరు చెప్పిన సమాధానములో బ్యాలెన్స్ రూ. 42 లక్షలు ఉందన్నారు. కేటాయించి ఖర్చు చేసిన దాంట్లో ఈ రూ. 42 లక్షలు సరిపోతాయా ? బ్యాలెన్స్ పని చేయడానికి మీరేదైనా ఏజన్సీని ఫిక్స్ చేశారా ? ఈ ఆర్థిక సంవత్సరములో ఎన్ని నిధులను కేటాయించారు. నాకు తెలిసినంతవరకు 50 శాతం కేంద్ర ప్రభుత్వ నిధులు మిగిలిన 50 శాతం రాష్ట్ర ప్రభుత్వ నిధులు ఉన్నాయి. ఆ విధంగా జరుగబోయే పనికి మీ అంచనావేస్తారో ఆ మొత్తం సొమ్ముని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందా ? లేక సెంట్రల్ గవర్నమెంట్, స్టేట్ గవర్నమెంట్ రెండూ కలిసి భరిస్తాయా తెలియజేయాలి.

శ్రీ ఎన్. నర్సింహారావు :- అధ్యక్ష, ఈ హార్బరు పనికి సెంట్రల్ వాటర్ పవర్ రిసెర్చ్ స్టేషన్, పూనా వారు కన్‌సల్టెంట్‌గా వ్యవహరించడం జరుగుతోంది. వారిచ్చిన గైడ్ లైన్స్ ప్రకారము హార్బర్ నిర్మాణము చేసినా, ఇసుక మేట వేయడం మాత్రం పోలేదు. అప్పటి నుండి 1998 వరకు అనేక రకాలైన సూచనలు చేశారు. చాలా వరకు షార్ట్ టర్మ్ డెసిషన్, లాంగ్‌టర్మ్ డెసిషన్ అని నాలుగు కోట్లు, 8 కోట్ల రూపాయల విలువగల ప్రాజక్టులు ఇవ్వడం జరిగింది. ఆ నిర్మాణాలు చేపట్టినా, వారు ఇసుకమేట వేయడం ఆగుతుందని ఎటువంటి హామీ ఇవ్వడం జరుగలేదు. 1998వసంవత్సరములో వాటర్ అండ్ పవర్ కన్సల్టెన్సీ, న్యూ ఢిల్లీ, వారిని సంప్రదించడం జరిగింది. వారు వీరు కలిసి పి.ఎస్.డి. సింధు అనే డ్రెడ్జరుతో డ్రెడ్జింగ్ చేస్తే ఆ ఇసుక మేట ఉండదని చెప్పడం జరిగింది. ముఖ్యమంత్రి గారు కేంద్ర ప్రభుత్వముతో కన్సల్ట్ చేసి డ్రెడ్జర్స్ తెప్పించుకొని 10-11-1999 నుండి 27 రోజుల పాటు డ్రెడ్జింగ్ చేయడం జరిగింది. అయినప్పటికీ ఆ తీసేసిన ఇసుక మళ్లీ మేట వేయడం వల్ల ఎటువంటి పరిస్థితుల్లో ఇది జరగదని ఆపివేయడం జరిగింది. అనేక కన్సల్టెన్సీలను కన్‌సల్ట్ చేస్తే, ఇండియాలో దీనిపై ఎవరూ సరైన రిపోర్టు ఇవ్వలేకపోవడం వల్ల ఆపివేయడం జరిగింది. ఈ మధ్యలో ఒక బెయిల్డ్ కంపెనీ కెనడా వారు వచ్చి రూ. 7 కోట్ల50 లక్షలతో వారు ప్రతిపాదనలు చేశారు. కెనడా నుంచే వారు ఫైనాన్స్ తీసుకువచ్చి ఈ ప్రాజక్టు పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అది ప్రభుత్వ పరిశీలనలో ఉంది. తప్పనిసరిగా అది చేపట్టడానికి ముఖ్యమంత్రి గారు ఆసక్తితొ ఉన్నారు. ఎలాగైనా పని చేయాలని ప్రభుత్వం ఆదుర్దాతో ఉంది. విశాఖ పట్టణం కాకినాడ నుండి ఫిషింగ్ బోట్లు ఒరిస్సా నుంచి ఫిషింగ్ చేసుకువచ్చేప్పుడు తుఫానులు వచ్చినప్పుడు ఏదైన అవసరమున్నప్పుడు అక్కడే బెర్తింగ్ సెంటర్ చాలా అవసరము. దీని విషయమై ఆ ప్రపోజల్ పూర్తి చేయడానికి ప్రభుత్వం పరిశీలిస్తుంది.

శ్రీ కె.అచ్చన్నాయుడు :- అధ్యక్షా, శ్రీకాకుళం జల్లాలో సుమారు 180 కి.మీ. తీరప్రాంతం ఉంది. ఇది మా జిల్లాలో ఉన్న చిరకాల సమస్య. ఎన్నో సందర్భాలలో ఎంతో మంది వచ్చి ఈ సమస్య పరిష్కారానికి హామి ఇవ్వడం జరిగింది. అయినా ఈ సమస్య పరిష్కారం కాలేదు. విశాఖపట్టణం నుంచి ఒరిస్సా, పారదీప్ మధ్యలో ఎక్కడా హార్బరు లేదు. తుఫానులు సంభవించినప్పుడు ఎంతో మంది మత్సకారులు చనిపోవడం జరుగుతోంది. ఈ మధ్య కాలములో కెనడా దేశానికి చెందిన ఒక సంస్థ వారు వచ్చి సర్వే చేసి పూర్తి చేస్తామని చెప్పి హామీ ఇచ్చినట్లు మంత్రి గారు చెప్పారు. దానికి ఎంత డబ్బు ఖర్చు ఔతుంది. దానికి ఎంత డబ్బు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంది. ఎంత కేంద్ర ప్రభుత్వం ఇస్తుంది. కెనడా సంస్థ ద్వారా పూర్తి చేయించడానకి ఆలోచిస్తున్నారా ? తప్పనిసరిగా ఈ కార్యక్రమం పూర్తి చేయాలి. దీని వలన జిల్లాలో రెండు లక్షల మంది మత్స్య కారులు

ఆధారపడి ఉన్నారు. ఎక్కువగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకొని పూర్తి చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె.రేవతీపతి (టెక్కలి) :- అధ్యక్షా, భావనపాడు శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గంలో ఉన్న పోర్టు. దీనికి సంబంధించి పూనాలోని నిపుణులతో సాంకేతిక లోపాలపై చాలాసార్లు యింక్వయిరీ చేయించారు. వారు గుర్తించడం జరిగింది. ఆ సాంకేతిక లోపాలపై ఇప్పటి వరకు సరైన డెసిషన్ తీసుకోవడం జరిగిందా లేదా అని మంత్రిగారిని అడుగుతున్నాను. ఇటీవల ముఖ్యమంత్రి గారు చొరవ తీసుకొని బ్రిడ్స్ అసోసియేట్స్ , నెదర్ల్యాండ్ కంపెనీతో చర్చలు జరపడం జరిగింది. అది ఏమైనా కన్క్లూజన్‌కి రావడం జరిగిందా ? లేదా ? ఎప్పటిలోపు పూర్తి చేస్తారు ? ఒకవేళ వారు ఓప్పుకోకపోతే ప్రత్యామ్నాయల గురించి మీరు ఆలోచిస్తారా ? లేకపోతే ప్రభుత్వమే దానిని చేస్తుందా ? చెప్పాలి.

శ్రీ డి. ప్రసాదరావు (నరసన్నపేట) :- అధ్యక్షా, మంత్రిగారు చెప్పిన సమాధానములోనే ఈ కెనాల్ డీపెనింగ్ చేయడంలోనే పెట్టిన పెట్టుబడి అంతా వృధా అయినట్టు సమాధానము ఉంది. లేటెస్ట్‌గా రూ. 7కోట్ల 50 వేలు పెడితేకానీ పూర్తికాదన్న కన్సల్‌టెన్సీ అభిప్రాయముతో ఏకీభవించినట్లు ఉంది. ఈ మొత్తానికి గాను బడ్జెటులో కేటాయింపులేమీ లేవు. మీరు ప్రభుత్వము తరఫున పెట్టకుండా ప్రయివేటు వారికి లీజ్ అవుట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారా ? ఆ ఆలోచన ఉందా ? లేకపోతే స్పష్టమైన హామీ ఇస్తారా ? ఈ సంవత్సరం పూర్తి చేస్తామన్న మాట మంత్రి గారి భావనలో కనిపించింది. ఈ సంవత్సరం పూర్తి చేస్తామనే విషయంలో మీరు తీసుకొంటున్న చర్యలేమిటి?

శ్రీ జి.అప్పల సూర్యనారాయణ (శ్రీకాకుళం) :- అధ్యక్షా, శ్రీకాకుళానికి చాలా వాస్ట్ సీషోర్ ఉంది. 1982లో పనులు ప్రారంభించి అనేక పర్యాయాలు డ్రెడ్జింగ్ చేశారు. అయినా మళ్లీ ఇసుక మేట వేస్తోంది. వయబిలిటీ, ఫీజిబిలిటీ లేదు. ఇటువంటి పరిస్థితుల్లో లేటెస్టు టెక్నాలజీ ఉపయోగిస్తే తప్ప ఇది సక్సెస్ కాదు. అప్పుడే సుమారు 20 సంవత్సరాలు కావస్తున్నది. కెనడా వారు ఖర్చులన్నీ పెట్టుకొని లేటెస్టు టెక్నాలజీతో చేస్తామని అంటున్నారని తెలియజేశారు. కాబట్టి, దీనిని సెటిల్ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటోందా ? లేదా ? కళింగ పట్నం సీషోరు చాలా ప్రాచీనమైనది. సుదీర్ఘమైన చరిత్ర ఉంది. కాబట్టి మీరు క్రొత్తది ఇన్‌స్టాల్ చేయడానికి ప్రయత్నం చేసి వీటిని ప్రజలకు అంకితం చేస్తే బాగుంటుంది. తుఫానులు సంభవించినప్పుడు పరదీప్ అనేక ప్రాంతాలకు ఫిషింగ్ నిమిత్తం వెళ్లిన మత్స్యకారులు శ్రీకాకుళం జిల్లా వారే చనిపోతున్నారు.

ఉ.9.00

ముఖ్యమంత్రి గారు అనేక సందర్భాలలో చర్యలు తీసుకుని వాళ్లకు డబ్బు యిచ్చే విధానంలో గానీ, వాళ్లకు అనేక విధాలుగా సహాయం చేసే విధానంలో గానీ ముఖ్యమంత్రి గారు తోడ్పడ్డారు. సంతోషం . అటువంటి పరిస్థితులలో యిక్కడ స్థానాన్ని కల్పించడానికి ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందన్నది మీ ద్వారా తెలియజేయవలసిందిగా వారిని నేను అడుగుతున్నాను.

శ్రీ ఎన్. నరసింహారావు :- అధ్యక్షా, దీనిని గురించి యింతకు ముందే సమాధానం చెప్పాను. గతంలో చేసినటువంటి ఈ యొక్క కన్సల్టెన్సీలన్నీ , కంపెనీలు చేసిన సూచనల మేరకు డ్రెడ్జింగ్ చేయడం జరిగింది. అది ఫెయిల్ అవడం వల్ల కూడా యిబ్బంది కలుగుతోంది. కానీ పెయిడ్ కంపెనీ అనేది అక్కడ విదేశాలలో అనేక షిపింగ్ హార్బర్స్‌ను నిర్మించింది . అది చూసిన తరువాత యిక్కడ కూడా ఏరియాలు సర్వే చేసి , సరైనవి చూసి ముందుగా హామీని యిచ్చి కడతామని చెప్పడం జరిగింది. ఎందుకంటే దీనికి యిచ్చిన హామీ కోసం వాళ్లు ఫండింగ్ చూసుకుని , కెనడా ప్రభుత్వం నుంచి డబ్బులు తీసుకుని వచ్చి, వాళ్లు

కట్టిన తరువాత మన దగ్గర నుంచి రీయింబర్సుమెంటు చేసుకునేదానికి అవకాశం ఉంది కనుక దీనిని బడ్జెటులో పెట్టలేదు. అతి తొందరలో దాని మీద ప్రపోజల్సు తయారు చేస్తున్నారు. ఏదైనా వెంటనే ప్రభుత్వం పరిశీలన చేసి, చర్యలు తీసుకుంటుందని తెలియజేస్తున్నాను. అదే విధంగా కళింగ పట్నం, భావనపాడుకు చాలా దూరం ఉంది. అక్కడ ప్రాజెక్టు అయిపోతే కళింగపట్నం దానికి దగ్గర అవుతుంది కనక అక్కడ ప్రాజెక్టు అవసరం లేదని అన్నారు. ఇది అయిన తర్వాత ఆ ప్రపోజల్సును పరిశీలన చేస్తాము.

## కాటేదాన్ ఐ.డి.ఎ.లో రోడ్ల నిర్వహణ

Question No. 184(1643-G )

SRI PREM SINGH RATHORE (Maharajgunj) AND SRI N. INDRASENA REDDY: Will the Minister for Major Industries be pleased to state:

a) Whether it is a fact that I.D.A., Kattedan, is a biggest Small Scale Industrial belt in the Country?
b) Whether it is also a fact that roads are not being maintained and repaired properly in the said area? and
c) If so, the action taken in this regard?

**MINISTER FOR MAJOR INDUSTRIES (SRI K. VIDYADHARA RAO) :**

a) Yes, Sir.
b) There is a registered service society which has to maintain the I.D.A. They have spent Rs. 8.30 lakhs in the year 2000. Taxes are to be collected by Society and improve the roads.
c) Does not arise.

شری پریم سنگھ راتھوڑ- ادھیکش مہادیو کسی بھی پردیش، کسی بھی راشٹر کی انتی ہونا ہے تو اسمال اسکیل انڈسٹریس کو بڑھاوا دینا ہوگا- اور ہمیں بہت ہی خوشی ہوتی ہے کہ آندھرا پردیش کہ اندر ہندوستان کی سب سے بڑی اسمال اسکیل انڈسٹری حیدرآباد میں کاٹے دھن میں ہے- منتری جی نے اپنے جواب میں بتایا ہے کہ یہاں پر ایک رجسٹرڈ سروِیس سوسائیٹی ہے جو روڈ وغیرہ مرمت کرتی ہے یا نئی روڈ ڈالتی ہے- انہوں نے نام نہیں بتایا کہ رجسٹرڈ سوسائیٹی کا کیا نام ہے- یہ سوسائیٹی برابر کام کر رہی ہے کیا؟ یہ سوسائیٹی کی میٹنگس برابر چل رہی ہیں کیا؟ یہ سوسائیٹی میٹنگس میں انفرا اسٹرکچر انڈسٹریل کارپوریشن کہ ادھکاری لوگ برابر جاکر کہ ان کا لیکھا جھوکا، حساب کتاب دیکھ رہے ہیں یا نہیں- ادھیکش مہادیو قریب دس سال سے وہاں پر کوئی روڈس نہیں ڈالی گئیں ہیں- انڈسٹری برباد ہو رہی ہے- وہاں پر لائیٹیں نہیں ہے، وہاں پر ڈرینج نہیں ہے، وہاں پر دنیا بھر کا pollution ہے- رات میں غریب مہیلائیں جب وہاں سے اپنی غریبی کو کم کرنے کے لئے کام کر کے آتیں ہیں تو ان کی چینے اٹھالی جاتی ہیں- ان کے ساتھ دروودھار ہوتا ہے- کیا اگر یہ سوسائیٹی صحیح کام نہیں کر رہی ہے تو سرکار اس take up کر کہ اپنی طرف سے روڈس، لائیٹیں، ڈرینج اور pollution ہٹانے کے لئے کام کریں گے میں آپ سے پوچھنا چاہتا ہوں-

SRI K. VIDYADHARA RAO: The Kattedan society is a registered service society in a notified industrial area. The Hon'ble Member has asked whether the APIIC is supervising and monitoring the functioning of this society. The Vice Chairman and the Ex-officio Chairman of the society is known as designated Commissioner and he happens to be a Deputy Zonal Manager or Assistant Zonal Manager of APIIC. In this case, he is a Deputy Zonal Manager. As far as the activities of this society are concerned, they have to collect an amount of Rs. 47. 00 lakhs, out of which they have collected only Rs. 25.00 lakhs. Out of this, they have spent Rs. 8.35 lakhs last year and the rest of the amount they are yet to collect and take-up the developmental works. Besides this, the infrastructure provided in the industrial areas is not upto the mark and they are able to meet the expenditure from the taxes which they are collecting, as out of total taxes collected, 30% of the amount has to be given to the local municipality and 70% of the amount has to be utilised by the society for providing of infrastructure. In addition to this, the Government have also sanctioned a critical infrastructure balancing fund scheme under which if 30% of the estimated cost is contributed by the society, 50% funds will be given by CIBFC and 20% funds will be given by APIIC. I have also convened a meeting with all these societies in the State and requested them to come forward with necessary proposals for the development of these notified industrial areas in the state. Again, soon, I am going to convene a meeting with the representatives of these service societies to verify the functioning of these societies.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారు రూ.45 లక్షలు కలెక్టు చేయాలని వుంటే రూ. ఎనమిదిన్నర లక్షలు మాత్రమే కలెక్టు అయిందంటున్నారు.

శ్రీ కె. విద్యాధరరావు :- అధ్యక్షా, రూ.45 లక్షలకు గాను రూ.25 లక్షలు కలెక్టు అయిందని, రూ.8 లక్షల 30 వేల తో గత సంవత్సరం మరమ్మతులు చేశామని చెప్పాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, ఇందులో ఇండస్ట్రియల్ ఏరియాలో రెగ్యులర్‌గా ఎన్నికలు జరగడం లేదు. దాని వలన అక్కడ పాతుకుపోయిన వాళ్లు ఎవరైతే ఉన్నారో వారు ఒక షాపు నుండి మరొక షాపును, మరొక షెడ్డును కొనుక్కోవడం లేదా కిరాయికి తీసుకోవడం జరుగుతోంది. తర్వాత డబ్బులను ఎందుకు ఖర్చు పెట్టాలని, కలెక్టు చేయకపోవడం వల్ల అక్కడ మెయింటెనెన్సు అన్నది లేదు. దాని వలన రెగ్యులర్‌గా పే చేస్తున్న వారికి ఇబ్బంది కలుగుతోంది. కాబట్టి మీరు అడిషనల్‌గా మీ వద్ద నుంచి డబ్బు ఇస్తామంటున్నారు. ఈ డబ్బు, ఆ డబ్బు ఎక్కడికి పోతోందో తెలియదు. అక్కడ త్రాగడానికి నీళ్లు లేవు. రోడ్లు లేవు, స్ట్రీట్ లైట్స్ సరైనవి లేవు. సానిటేషన్ లేదు. కేవలం యిక్కడే కాదు మునిసిపాలిటీలో within the jurisdiction of the municipal areas, మా వద్ద ఆటోనగర్, మేడ్చెల్, కుద్బుల్లాపూర్ లలో ప్రాపర్‌గా కలెక్టు చేయడం అనే సిస్టం లేదు. ఖర్చు పెట్టడం అనే దానిలో మన వాళ్లు ఇన్వాల్వ్ అవుతారా, లేదా, ఏమి చేస్తారు? అనేక సందర్భాలలో యిక్కడ వున్న అధికారులు కుమ్మక్కై డబ్బు కలెక్టు చేయరు. ఎందుకంటగే కలెక్టు చేసినట్లయితే అక్కడ వున్న వాళ్లే అంటే, ప్రెసిడెంట్, సెక్రటరీలే పే చేయవలసిన పరిస్థితి వుంది. కాబట్టి కలెక్టు చేయడం లేదు. అదేవిధంగా ఫెసిలిటీస్ యివ్వడంలో మినిమమ్ ఫెసిలిటీలు అయిన, రోడ్లు, మంచి నీరు, స్ట్రీట్ లైట్స్ ఎప్పటిలోపు యిస్తారు?

శ్రీ కె. విద్యాధర రావు :- అధ్యక్షా, జనరల్ ఎలిగేషన్ ఎపిఐఐసి ఎవరైతే ... తీసుకు వచ్చారు. నోటిఫైడ్ రిజిస్టర్డ్ ఏరియా సొసైటీని తీసుకు వచ్చారు. ఒక ఎలక్షను ద్వారా అక్కడ రిప్రజెంటేట్స్‌ని వాళ్లే ఎన్నుకునే వారు. వాళ్లకు అధికారం యిచ్చారు. టాక్స్ కలెక్టు చేయమన్నారు. అయితే గౌరవ సభ్యులు ఒకరికొకరు షెడ్స్, షాప్‌లను గానీ మార్చు కుంటున్నారు. That cannot be done without the consultation of the APIIC. The general allegation was that the APIIC was not maintaining the infrastructure in the notified industrial areas, upto the mark. Therefore, it was decided that the responsibility of maintaining the infrastructure was given over to the industries themselves in that industrial area. ఎక్కడయినా అవకతవకలు జరిగి వుంటే నా దృషికి తీసుకు వచ్చినట్లయితే తప్పకుండా చర్యలు తీసుకుంటాను. అసలు అవకతవకలు జరగలేదని కాదు, అలా నా దృష్టికి వచ్చిన వాటిని గూర్చి చర్యలు తీసుకోవడం జరిగింది తరువాత ఎప్పటిలోపు స్ట్రీట్‌లైట్స్, రోడ్స్, వాటర్ సప్లై ఏర్పాట్లు చేస్తారని అడిగారు. దాని కోసం బాలెన్స్ క్రిటికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా రాష్ట్ర ప్రభుత్వం డబ్బు కట్టింది. We are motivating these service societies only to come forward with 30% of the estimated cost of the works and remaining 70% of the amount will be given by the Government. The moment they come forward with their proposals, we are preapred to sanction the scheme.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, ముఖ్యమంత్రి గారున్నారు, ఈ 25, 30 సంవత్సరాలలో ఇండస్ట్రియల్ ఏరియా డెవలప్ చేశారని. కానీ బేసిక్ ఎమినిటీస్‌ని మాత్రం యివ్వలేదు. అక్కడ వున్న ప్రాబ్లెమ్‌ని గవర్నమెంటు అర్థం చేసుకోలేదు. ఎక్కడయినా బేస్ లేదని కాదు. గవర్నమెంట్ నుంచి 30 శాతం డబ్బులు యివ్వనక్కర లేదు. డబ్బును ప్రాపర్‌గా ఖర్చు పెట్టినప్పుడు ఈ ఫెసిలిటీస్ వస్తాయి. రెండు సంవత్సరాల నుంచి వాళ్లు యివ్వవలసిన కాంట్రిబ్యూషన్‌ని డిపార్ట్‌మెంట్ వారిచే ప్రాపర్‌గా యిప్పించమనండి. నేను నా ఏరియాలో మొత్తం రావలసిన ఫెసిలిటీస్ యిస్తామని చెప్పినట్లయితే బాగుంటుంది. మా దగ్గర ప్లేస్ వుంది. మేము యివ్వడానికి సిద్ధంగా వున్నాము. మీ డబ్బు కాదు. అక్కడ వున్నటువంటి డబ్బు కలెక్టు చేయడం లేదు.

ఉ.9.10

వాళ్లు నష్టం చేస్తున్నారని నేను చెబుతావుంటే వారు ఆ మాట చెప్పకుండా మిగతావి అన్ని చెబుతున్నారు. వారు నాతో రమ్మనమనండి ఎంత కలక్టు చేశారో నేను చూపిస్తాను. వీధి దీపాలు లేవు, రోడ్సు లేవు , ప్రభుత్వం వారు డబ్బులు ఖర్చు పెడుతున్నారు.

శ్రీ కె. విద్యాధరరావు:అధ్యక్షా, ఇంద్రసేనారెడ్డి ఎందుకు అపోహ పడుతున్నారు . I have no brief for any industrial service society. 47 లక్షల రూపాయల్లో 25 లక్షల రూపాయలు వసూలు చేశారని నేను స్పష్టంగా చెప్పాను. మొత్తం వసూలు చేశారని నేను చెప్పలేదు. బాలనగర్ చుట్టుప్రక్కల ప్రాంతాలలో ఉన్న పారిశ్రామిక వేత్తలందరితోను సమావేశం ఏర్పాటు చేసి చెప్పాము. "Please forward with infrastructure, we are prepared for seventy per cent". అక్కడ ఉన్నటువంటి ఎంటర్‌ప్రెన్యూవర్స్ ముందుకు రాకపోతే గతంలో ప్రభుత్వం సక్రమంగా చేయడం లేదని ఎంటర్‌ప్రెన్యూవర్స్‌కు ఆ భాద్యత అప్పచెప్పాము. ఎంటర్‌ప్రెన్యూవర్సు సక్రమంగా చేయడంలేదు ప్రభుత్వం తీసుకోవాలని ఇంద్రసేనారెడ్డి ప్రతిపాదన పెడుతున్నారు.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, దానిని మానటరింగ్ చేయమని చెప్పాము.

శ్రీ కె. విద్యాధరరావు: అధ్యక్షా, నేను ఇప్పుడే చెప్పాను We are monitoring. I will again strenuously follow it up still further .

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, స్థానింగా ఉన్న ఎంఎల్ఏకు సంబంధం లేదు, మున్సిపల్ ఛైర్మన్‌కు సంబంధం లేదు. స్థానికంగా ఉన్న మున్సిపల్ ఛైర్మన్ సభ్యులుగా చేసి ఎంఎల్ఏను మానటరింగ్ చేసే దాంట్లో సభ్యులుగా చేర్చండి. మేము క్వొశ్చన్ చేస్తాము.

శ్రీ కె. విద్యాధరరావు: అధ్యక్షా, all these issues were debated right from 1989. నేను ఎపిఐసిసి ఛైర్మన్‌గా ఉన్నప్పుడు డిబేట్ జరిగింది. మున్సిపల్ ఛైర్మన్స్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ రోడ్సును ఒక్క రోజున కూడా పట్టించుకోలేదు. ఈ నాడు కొన్ని సొసైటీస్ ఫారమ్ అయినా ఇప్పటికి local bodies are not bothered about it. ఇంద్రసేనారెడ్డిగారు మున్సిపల్ ఛైర్మన్‌ను ఆ సొసైటీలో కో ఆప్టు చేయమని అన్నారు. వాళ్లు సక్రమంగా పనిచేయకపోబట్టే ఈ ఇండస్ట్రియల్ సర్వీస్ సొసైటీ విధానం, సెల్ఫ్ నోటిఫైడ్ ఏరియా విధానం వచ్చింది. అందుకని we will see to it because they are the industrialists, they are the benefciaries and they are the persons who get benefit out of it. So, we will take necessary precautions to see that it is effectively implemented.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, టోటల్‌గా మిస్ లీడ్ చేస్తున్నారు. 1989లో అప్పుడు మాత్రం గ్రామ పంచాయితీలు ఉన్నాయి. అప్పటికి మున్సిపాలిటీస్ లేవు.

శ్రీ కె.విద్యాధరరావు: అధ్యక్షా, అక్కడ లోకల్ బాడీస్ wherever municipalities were there, they were not maintaining. I have said that.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధక్షా, ఇండస్ట్రీస్‌ను డెవలప్ చేయడానికి స్టేట్ లెవెల్లో కమిటీ వేయండి.

శ్రీ కె . విద్యాధరరావు: అధ్యక్షా, ఇప్పుడు సర్వీస్ సొసైటీస్ చేశాము. దీనికి మళ్లీ వేరే కమిటీ అక్కరలేదు. I will closely monitor and see that it is effectively implemented with the resources available.

## ఆంధ్ర ప్రదేశ్ వైద్య విధాన పరిషత్తు ఆసుపత్రిలలో ఆయుర్వేద, హోమియో వార్డులు

ప్రశ్న నెం .185(646)

శ్రీ సీతంశెట్టి వెంకటేశ్వరరావు (యల్లవరం) : గౌరవనీయులైన వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) ఆంధ్రప్రదేశ్ వైద్య విధాన పరిషత్తు (ఎ.పి.వి.వి.పి) నిర్వనిస్తున్న అసుపత్రులలో ఆయుర్వేదం, హోమియోపతి వార్డులను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సమక్షంలో ఏదైనా ప్రతిపాదన వున్నదా?
ఆ) అయితే, రాష్ట్రంలో వీటిని ఎప్పుడు అమలు పరుస్తారు?

**ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (డా ఎస్.అరుణ)**

అ) అవునండి.
ఆ) ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో వున్నది.

శ్రీ సీతంశెట్టి వెంకటేశ్వరరావు: అధ్యక్షా, రాష్ట్రంలో వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో హోమియోపతి, ఆయుర్వేదం, యునాని ఎప్పటిలోగా వార్డులు ఏర్పాటు చేస్తారు? వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో డాక్టర్సు పోస్టులు, పారామెడికల్ సిబ్బంది పోస్టులు చాలా ఖాళీగా ఉన్నాయి. నా నియోజకవర్గంలో రంపచోడవరం, అడ్డతీగల, వై. రామవరం మండలాలలో ఈ ఆసుపత్రులలో డాక్టర్సు పోస్టులు, సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రం మొత్తం మీద ఈపోస్టులు ఎప్పటిలోగా భర్తీ చేస్తారు? ఈ ఆసుపత్రులకు ప్రజలు దూరప్రాంతాలనుంచి వస్తారు కాబట్టి వైద్య విధాన పరిషత్ అసుపత్రులకు అంబులెన్సు సౌకర్యం ఏర్పాటు చేస్తారా? తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

డా.ఎస్.అరుణ: అధ్యక్షా, ఈ యొక్క భారతీయ వైద్యంలో ఆయుర్వేదం, యునాని, హోమియోపతి అనేది చాలా వరకు గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి పేద ప్రజలకు బాగా సేవలు చేస్తావున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా 1026 డిస్‌పెన్సీరీస్ పనిచేస్తున్నాయి. బెడ్ సౌకర్యం ఉన్నటువంటి ఆసుపత్రులు 20 మాత్రమే, గౌరవ ముఖ్యమంత్రిగారు దీనిని పాపులరైజ్ చేయడం కోసం ప్రజల సౌకర్యం కోసం ఒక రూఫ్ క్రింద కు తీసుకురావడానికి జిల్లా హెడ్ క్వార్టర్సులో ఆసుపత్రులు కట్టడం కోసం ఒక ప్రతిపాదన చేయమని మేము కమీషనర్‌గారిని అడగడం జరిగింది. హోమియోపతి కమీషనర్ 9-12-99 ఆ ప్రతిపాదన పంపించారు. ఆయుర్వేదం, యునాని, హోమియోపతి ఒక్కొక డిపార్టుమెంటుకి 5 బెడ్సు ఇవ్వమని చెప్పడం జరిగింది. దానికి అయ్యేటటువంటి వైద్య సదుపాయానికి ఎక్స్‌ట్రా మెడికల్ ఫెసిలీటీస్ వాటి అన్నీటిని కూడా ఒక మెడికల్ ఆఫీసర్, కాంపౌండర్, ఎఎన్ఎం, స్టాఫ్ నర్సు, ఫోర్తు క్లాస్ స్టాఫ్ అని ప్రతిపాదనలు పంపించారు. దానికి అయ్యే ఖర్చు మూడు కోట్ల 69 లక్షల 60 వేల అని వారు ప్రతిపాదనలు పంపించారు. తెలంగాణా, రాయలసీమ, కోస్తా ప్రాంతాలలో హోమియోపతి, ఆయుర్వేదం, యునానీ

ఒక్కొక డిస్‌పెన్సరీని ఏర్పాటు చేసి వీటి అన్నీటీని కూడా ఒక రూఫ్ క్రిందకు తీసుకురావడానికి గట్టిగా ప్రభుత్వం జూన్ లోపల అమలు పర్చడానికి ట్రై చేస్తాము. ఆయుర్వేదంలో 550 మంది డాక్టర్సు వర్క్ చేస్తావుంటే 98 పోస్టులు ఖాళీగా ఉన్నాయి యునానీలో 193 డాక్టరు పోస్టులు వుంటే 61 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అందులో ఆల్‌రెడి25 పోస్టులు నోటిఫై చేశాము. మేము నోటిఫై చేసినా స్టే ఆర్డర్ ఉన్నది, స్టే ఆర్డర్ వెకేట్ చేయించాము. ఇప్పుడు మొత్తం 50 డాక్టర్ పోస్టులు భర్తీ చేస్తున్నాము. హోమియోపతిలో 283 డాక్టర్సు వుంటే 27 డాక్టర్సు పోస్టులు ఖాళీగా ఉన్నాయి . ఈ డాక్టర్సు పోస్టులు అన్నీ కాంట్రాక్టు బేసిస్‌లో అతి తొందరలోనే భర్తీ చేస్తామని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

శ్రీ ఆర్.వెంకటేశ్వరరావు (గుడివాడ) : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన హోమియోపతి మెడికల్ కాలేజి గుడివాడ నియోజకవర్గంలో ఉన్నది . చాలా కాలం నుంచి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పెసిలిటీస్ ఏమి ఏర్పాటు చేసుకోలేకపోయాము. అనేక సందర్భాలలో మంత్రిగారిని కూడా కలిశాము. ఆసుపత్రిలో ఉన్న అన్నీ బిల్డింగ్స్‌కు నెలకు 70 వేల రూపాయు రెంట్ ఇచ్చి విద్యార్థులను అక్కడ ఉంచుతున్నాము. అందువల్ల ఒక స్పెసిఫిక్ టైము పెట్టుకొని ఆ పనులు పూర్తి చేయవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

డా. ఆర్.రవీంధ్రనాథ్‌రెడ్డి (అలంపూర్) : అధ్యక్షా, polypathy is the need of the hour. We can cure only acute diseases in allopathy. హోమియోపతి, ఆయుర్వేదం, యునానీ, క్రానిక్ డిసీజెస్‌ను పరఫెక్టుగా క్యూర్ చేయడానికి అవకాశాలు ఉన్నాయి. కొన్ని గ్రామాలలో హోమియోపతి, ఆయుర్వేదం ఆసుపత్రులు ఓపెన్ చేశారు. అక్కడ డాక్టర్సు అపాయింట్‌మెంటు చేశారు. కాని ఎక్కడ కూడా పరఫెక్టుగా ట్రీట్‌మెంటు జరగడం లేదు. మందుల గురించి 500 రూపాయలు మాత్రమే ఇస్తున్నారు. ఆ 500 రూపాయలలోనే సర్దుకోమని ప్రభుత్వం వారు అంటున్నారు. ఓపీ చూస్తే కొన్ని వందల మంది పేషెంట్సు అక్కడికి పోతున్నారు. హోమియోపతి, ఆయుర్వేదం వీటి అన్నిటిని ఒక రూఫ్ క్రిందకు తీసుకొని రావాలి. హోమియోపతి ఆసుపత్రులు నడుస్తున్నాయి వాటిని పిహెచ్‌సికి తరలించడం, వీటిని ఒకే రూఫ్ క్రిందకు తీసుకోవడానికి మీరు చర్యలు తీసుకుంటారా? ఎందుకంటే అక్కడ ఇన్‌ఎఫెక్టువ్‌గా పని చేస్తున్నాయి పి.హెచ్.సి.లోకి తీసుకొచ్చి అక్కడ డాక్టర్సు ట్రీట్‌మెంటు కొనసాగిస్తారా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.
ఉ.9.20

డా. పి. శంకరరావు (షాద్‌నగర్) : మంత్రిగారు సమాధానం చెప్పినప్పుడు ఇది గ్రామీణ ప్రాంతాల్లో పేదప్రజానీకం గురించి చెప్పారు. ముఖ్యమంత్రిగారు కూడా ఇక్కడ ఉన్నారు. There is no treatment for chronic diseases like asthama, allergy, skin diseases, jaundice, arthiritis. దీనికి కేవలం ఇండియన్ మెడిసిన్‌లోనే, హోమియోపతి, ఆయుర్వేదిక్, యునానిలోనే నివారణ సాధ్యం. ప్రపంచం మొత్తంలో western countries like Germany and other Gulf countriesలలో కూడా ఇండియన్ మెడిసిన్‌కు ఎంతో ప్రాముఖ్యత ఉన్నది. 'Resistence' అనే పదంతో సంబంధం ఉన్న వ్యాధులన్నింటికీ this is the only solution. మంత్రిగారు మాట్లాడుతూ పరిశీలనలో ఉన్నదనే విషయాన్ని చెప్పారు. ఆవిధంగా కాకుండా స్పెసిఫిక్‌గా ఏమేమి చర్యలు తీసుకుంటారో చెప్పాలి. ఈ సిస్టమ్‌ను ఎంకరేజ్ చేయటానికి ప్రభుత్వం పెద్దయెత్తున ముందుకువచ్చి ఎక్కువ ఫండ్స్ ప్రొవైడ్‌చేసి అల్లోపతిక్‌లోవలెనే ప్రతి జిల్లా హాస్పటల్‌లో ప్రత్యేకంగా ఒక వార్డును ఈ ఇండియన్ మెడిసిన్స్ అయిన హోమియోపతిక్, ఆయుర్వేదిక్, యునానీలకు ఏర్పాటుచేసి ఈ సిస్టమ్‌ను ఎంకరేజ్ చేయవలసిన అవసరం ఉన్నది. ఈ విషయంలో ఈ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రిగారు ఏదైనా హామీని ఇచ్చినట్లయితే క్రానిక్ డిసీజెస్‌తో బాధపడేవారికి కొంత ఊరట ఉంటుందని తెలియచేస్తున్నాను.

డా. కె. రేవతీపతి: మేడమ్ స్పీకర్, డాక్టర్ రవీంద్రనాధరెడ్డిగారు మాట్లాడుతూ పి.హెచ్.సి.లలో అల్లోపతితోపాటు హోమియోపతిక్, ఆయుర్వేదిక్, యునాని మెడిసిన్స్ లభ్యమయ్యేట్లు చూడాలని చెప్పారు. ఇది చాలా మంచి సూచన. క్రానిక్ డిసీజెస్ గురించి అసెంబ్లీలో చర్చించుకుంటున్నాము. 'జపనీస్ ఎన్‌సెఫిలిటిస్'కు మందు ప్రత్యేకంగా హోమియోపతిలో మాత్రమే ఉన్నది. కనుక ఇటువంటి ఉపయోగకరమైన సిస్టమ్‌ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రతి రెవెన్యూ సబ్‌డివిజన్ హెడ్‌క్వార్టర్‌లో హోమియోపతిక్ డిస్పెన్సరీ స్టార్ట్‌చేసే ప్రతిపాదన ఏమైనా ఉన్నదా? బడ్జెట్ కేటాయింపులలో ఇండియన్ మెడిసిన్‌కు ఎంత శాతం కేటాయిస్తున్నారు? ఒకసారి ప్రపోర్షనేట్‌గా చూసుకుని ఆ ప్రకారంచేయాలి.

డా. ఎస్. అరుణ: స్పీకర్ మేడమ్, శీతంశెట్టి వెంకటేశ్వరరావుగారు మట్లాడుతూ రంపచోడవరంలో ఖాళీలు ఉన్నాయని చెప్పారు. వాటిని ఫిలప్ చేస్తాము. గుడివాడ శాసనసభ్యులు వెంకటేశ్వరరావుగారు మాట్లాడుతూ డబ్బు కేటాయింపులగురించి చెప్పారు. ఆల్‌రెడీ నెగోషియేట్ చేస్తున్నాము, అతి తొందరలోనే అక్కడ ప్రెస్టీజియస్ కాలేజ్‌ను కట్టాలనే అభిప్రాయంలో ఉన్నాము. డెఫినెట్‌గా ఈ కార్యక్రమాన్ని ముందుకుతీసుకువెళతాము. రవీంద్రనాధరెడ్డిగారు మాట్లాడుతూ మూడు సిస్టమ్స్ పి.హెచ్.సి.లలోనే ఏర్పాటుచేయాలనే అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. ఈ మూడు సిస్టమ్స్ ఒకే హాస్పటల్‌లో ఏర్పాటుచేయాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉన్నది. నారా చంద్రబాబునాయుడుగారు కూడా ఇదే అభిప్రాయంలో ఉన్నారు. ప్రస్తుతం తమిళనాడులో ఈ సిస్టమ్ ఉన్నది. ఎ.పి.వి.పి. క్రింద దీనిని స్టార్ట్ చేసి ఏవిధంగా పనిచేస్తుందో గమనించదలచాము. ఒక నెల రోజుల లోపల మూడు సెంటర్స్‌లో హోమియోపతిక్, ఆయుర్వేదిక్, యునాని మెడిసిన్స్‌ను కలిపి ఒక డిస్పెన్సరీని స్టార్ట్‌చేసి తరువాత ఫేజ్‌వైజ్‌గా అన్ని డిస్పెన్సరీలకు విస్తరింపచేయాలని, తదనంతరం ఈ సిస్టమ్స్ క్రింద ట్రీట్‌మెంట్ పొందే పేషెంట్స్‌కు ఆయా హాస్పటల్స్‌లో బెడ్ సౌకర్యం కూడా కలుగచేయాలని నిర్ణయించటం జరిగింది.

శంకరరావుగారు మాట్లాడుతూ క్రానిక్ డిసీజెస్‌కు ఈ సిస్టమ్స్‌లో రెసిస్టెన్స్ పెంపొందించే విధంగా ట్రీట్‌మెంట్ ఇవ్వటం జరుగుతుందని, తప్పనిసరిగా వీటిని ఎంకరేజ్ చేసేందుకు చంద్రబాబునాయుడుగారు ఒక హామీని ఇవ్వాలని కోరారు. ఈ విషయంలో మేము పాజిటివ్‌గా ఉన్నాము. తప్పనిసరిగా ఈ మూడు సిస్టమ్స్‌ను ఒక రూఫ్ క్రిందకు తీసుకురావటానికి మేము ప్రయత్నిస్తాము. Being myself a doctor, జబ్బు నయంచేయటమనేది ఒక సిస్టమ్‌లో ఫెయిలైతే పేషంట్ ప్రక్కనే అందుబాటులో ఉన్న మరొక సిస్టమ్‌లో ప్రయత్నించటానికి అనుకూలంగా ఉంటుంది. మిగిలిన సిస్టమ్స్ ఎక్కడో ఉన్నట్లయితే పేషంట్‌కు ఇబ్బంది కలుగుతుంది. కనుకనే ఈ మూడు సిస్టమ్స్ ఒకేరూఫ్ క్రిందకు తీసుకురావటానికి ప్రయత్నంచేస్తున్నాము. రేవతీపతిగారు మాట్లాడుతూ బెలెడోనా ట్రీట్‌మెంట్ గురించి చెప్పారు. It is a wonderful medicine and it works effectively. Number of deaths were controlled by taking Beledona medicine. We will try to take this action in future. We will bring all these systems of medicine under one roof. ఫేజ్‌వైజ్‌గా వీటిని ఒక రూఫ్ క్రిందకు తీసుకురావటానికి పయత్నం చేస్తాము.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: మేడమ్ మీ దృష్టికి నేను తీసుకువచ్చే విషయమేమంటే మా పార్టీకి ప్రతిరోజూ 4 క్వశ్చన్స్ రావాలని మేము అడిగితే, కాదని తమరు 3 క్వశ్చన్స్ ఇస్తామని అన్నారు. అయితే ఈరోజు 2 క్వశ్చన్స్ మాత్రమే వచ్చాయి. ఈ రెండూ చాలా ముఖ్యమైన ప్రశ్నలు. అవి లాస్ట్‌లో వచ్చాయి. ముందు వచ్చిన 5 ప్రశ్నలు రూలింగ్ పార్టీకి సంబంధించినవి. ముఖ్యమైన మా ప్రశ్నలు లాస్ట్‌లో ఇచ్చారు. 9.30 తరువాత సింగిల్ సప్లిమెంటరీస్ ఇస్తారు. అందువలన మాకు అన్యాయం జరిగే పరిస్థితి ఉన్నది.

మేడమ్ స్పీకర్: మీరు కూర్చోండి. దీనికి నేనే ఆన్సర్ చేయాలి, గవర్న్‌మెంట్‌గాని లేక మరొకరుగాని ఆన్సర్ చేయరు. ఫస్ట్ క్వశ్చన్స్, లాస్ట్ క్వశ్చన్స్ ఏవిధంగా వస్తాయనేది మనందరకు తెలుసు. 3 క్వశ్చన్స్‌కు బదులు 2 క్వశ్చన్స్ వచ్చాయని చెప్పారు.

Question Number.2121 is postponed at the request of the Member Sanyasi Appala Naidu. సన్యాసి అప్పలనాయుడు ఏ పార్టీ? He belongs to Congress party and from Gajapathinagaram constituency. బి. సత్యారావుగారు వేసిన Question Number 2278కు దేవాదాయ శాఖామంత్రిగారు సమాధానం చెబుతారు. డా. పి. శంకరరావుగారు వేసిన క్వశ్చన్ నంబరు.1604. How can you speak like that? బి.ఎ.సి.లో ఇవన్నీ డిస్కస్ చేయటం జరిగింది. Now Question number.2278, Minister for Endowments.

## దేవాలయ ధర్మకర్తల నియామకం

ప్రశ్న నంబరు.186 (2278)

సర్వశ్రీ బి. సత్యారావు (చోడవరం), పి. కిష్టారెడ్డి (నారాయణ్‌ఖేడ్) , ఎ. విఠల్‌రెడ్డి (రామాయంపేట) , పి. లక్ష్మయ్య (జనగాం), శ్రీమతి వి. సునీత లక్ష్మారెడ్డి (నర్సాపూర్) : గౌరవనీయులైన దేవాదాయ శాఖామంత్రిగారూ, దయచేసి ఈక్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) దేవాలయాలలో ట్రస్టీల నియామకం కోసం ప్రభుత్వం ఏవైనా విధివిధానాలు జారీచేసిందా?
ఆ) అయితే ఆ వివరాలు ఏమిటి?

**దేవాదాయ శాఖామంత్రి (శ్రీ డి. శివరామరాజు):**

అ) లేదండీ.
ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ బి. సత్యారావు: అధ్యక్షా, దేవాలయాలలో ట్రస్టీల నియామకం కోసం ప్రభుత్వం ఏవైనా విధివిధానాలు జారీచేసిందా అని ప్రశ్నించగా మంత్రిగారు ' లేదండీ ' అని సమాధానమిచ్చారు. ఈ సభలోనే మంత్రిగారు ట్రస్ట్ బోర్డ్‌ల నియామకం చేస్తామని, కాలపరిమితిని కూడా సంవత్సరంనుండి రెండు సంవత్సరాలకు పెంచుతామని చెప్పారు. రాష్ట్రంలో ఉన్న అన్ని దేవాలయాలకు ట్రస్ట్‌బోర్డ్‌లు ఏర్పాటుచేస్తామని చెప్పటం జరిగింది. సింహాచలం, అన్నవరం, కనకదుర్గా దేవాలయం వంటి పెద్ద దేవాలయాలకు దేవాదాయ శాఖామంత్రిగారే ట్రస్ట్‌బోర్డ్ నియామకం జరుపుతారు. తక్కువ ఆదాయం కలిగిన చిన్న దేవాలయాలకు పూర్వం ఆయా నియోజకవర్గ శాసనసభ్యులే బోర్డు నియామకం చేసే ఆనవాయితీ ఉండేది. ఈవిధంగా చేయటంవలన ఆధ్యాత్మిక భావన కలిగినవారిని, మంచి స్వభావం కలిగినవారిని చూసి శాసనసభ్యులు ధర్మకర్తలుగా నియమించటంవలన డబ్బు కూడా మిస్‌అప్రాప్రియేట్ అవ్వకుండా సద్వినియోగం అవుతుంది. కనుక చిన్న దేవాలయాలకు ట్రస్ట్‌బోర్డ్‌ల నియామకంలో

శాసనసభ్యులకు అవకాశం కల్పిస్తారా?  లేకుంటే రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని దేవాలయాలకు మీరే ట్రస్ట్‌బోర్డ్‌ల నియామకం చేస్తారా?

శ్రీ కె.పి. కొండారెడ్డి (మార్కాపురం) :  మేడమ్ స్పీకర్, శాసనసభలో ఉండే స్వపక్ష , విపక్ష శాసనసభ్యులకు ఈ దేవాలయాల ట్రస్ట్‌బోర్డ్‌ల పునర్నియామకం విషయంలోఅవకాశం ఇస్తారా, లేదా అనే ది మంత్రిగారు తెలియచేయాలని కోరుతున్నాను.

డా. పి. జగన్మోహనరావు (బొబ్బిలి) :  మేడమ్ స్పీకర్, ఈ ప్రశ్న మొదటి భాగానికి మంత్రిగారు ' లేదండీ ' అని సమాధానమిచ్చారు.  ఈ ట్రస్ట్‌ల నియామకం కోసం ప్రభుత్వం ఏయే విధివిధానాలను జారీచేసిందని ప్రశ్నిస్తే ' లేదండీ ' అని సమాధానమిచ్చారు.  మంత్రిగారు దేవాలయాల ఆస్తులు అన్యులపరం కాకుండా రక్షించటానికి ఎన్నో ప్రయత్నాలు చేశారు, చాలా సంతోషం.  అన్నవరంగురించి చెబితే దానిపైన కూడా చర్య తీసుకున్నారు.   We appreciate him. భవిష్యత్తులో మంత్రిగారు దేవాలయాల ఆదాయం పెంచుతారని మా నమ్మకం.  మార్గదర్శక సూత్రాల విషయాన్ని ఒకసారి పరిశీలించాలి.  మార్గద ర్మక సూత్రాలు లేవంటే ఎట్లా?  అవి ఉండాలి కదా?   మార్గదర్మక సూత్రాలు పెట్టుకోమని మంత్రిగారిని కోరుతున్నాను.  ఆ ప్రకారం పనిచేస్తే దేవాలయాలు ఇంప్రూవ్ అవుతాయి.  మంచివారు వస్తారు.  పార్టీ ప్రమేయం లేకుండా మార్గదర్మక సూత్రాలు తయారుచేయాలి.

ఉ.9-30

శ్రీ డి.శివరామ రాజు: అమ్మా, ఈ ప్రశ్నలో ప్రభుత్వంఏమైనా మార్గదర్శక సూత్రాలను జారీ చేసిందా అని అడిగారు. మార్గదర్శక సూత్రాలను ప్రభుత్వం వేరుగా ఇవ్వనవసరం లేదు. ఎండోమెంట్ యాక్ట్,1987  సెక్షన్ 18 ప్రకారం ట్రస్టు బోర్డు సభ్యులకు సంబంధించిన అర్హతలు నిర్దేశించబడ్డాయి. ఆ సెక్షన్ ప్రకారం  మంచి నడవడిక గలవారు, గౌరవప్రతిష్టలు గలవారు, దేవాలయాలను నిర్మించుటకు గాని,  పునర్నిర్మాణం కొరకు లేదా అభివృద్ధి చేయుటకు  ఆర్థిక సహాయం చేసిన వారు మరియు ఉత్సవాలను నిర్వహించిన వారు, మత సంస్థలకు సంబంధించిన కార్యక్రమాలను మరియు  ధార్మిక కార్యక్రమములను చేపట్టిన వారు ట్రస్టీలుగా నియామకమునకు అర్హులు. ఇక సెక్షన్ 19 వారి యొక్క అనర్హతలను తెలియజేస్తున్నది. దాని ప్రకారం  ఒక వ్యక్తి ఋణభారంతో ఉన్నట్లయితే, ఒక వ్యక్తికి వ్యతిరేకంగా ఏదైనా కోర్టు తీర్పు వచ్చినట్లయితే, చెవుడు, మూగ, కుంటి మరియు మానసిక వైకల్యం  కుష్టు  వంటి వ్యాధులు, వైకల్యాలు, అంటురోగాలు, త్రాగుడు, జూదం వంటి దురలవాట్లు, దుర్వ్యసనాలు, కోర్టులందు శిక్షలకు గురైన వారు, మత, ధార్మిక సంస్థలకు వ్యతిరేకంగా పని చేసిన వారు మరియు వ్యతిరేకంగా కోర్టులందు వాదించిన న్యాయవాదులు  30 సంవత్సరముల వయసు నిండని వారు వరుసగా రెండు సంవత్సరములు ట్రస్టీగా వ్యవహరించని వారు అనర్హులు.

(అంతరాయం)

ఇక ఎంఎల్యేలకు ట్రస్ట్ బోర్డులను నియమించే అధికారాలివ్వాలని కొంతమంది గౌ.సభ్యులు సూచించడం జరిగింది.1987 దేవాదాయ చట్టం ప్రకారం 108 దేవాలయాలకు ప్రభుత్వమే ట్రస్టు బోర్డులను నియమించాలి. అదేవిధంగా 39 దేవాలయాలకు కమీషనర్, 895 దేవాలయాలకు డెప్యూటీ కమీషనర్లు, 7,698 దేవాలయాలకు అసిస్టెంట్ కమీషనర్లు చొప్పున రాష్ట్రంలోని మొత్తం 8,740 దేవాలయాల ట్రస్టు బోర్డుల నియమకం జరుగుతుంది. నియమ నిబంధనల ననుసరించి  ప్రభుత్వం తగు జాగ్రత్తలతో ఈ ట్రస్టు బోర్డుల నియామకం చేపడుతుందని గౌ.సభ్యులకు తెలెయజేసుకుంటున్నాను. కాబట్టి రూల్స్ ప్రకారం ఎంఎల్యేలకు ట్రస్టుబోర్డులను నియమించే అవకాశాలు లేవని మనవి చేసుకుంటున్నాను.

డా. ఎం .వి.మైసూరా రెడ్డి (కమలాపురం) : మేడమ్ స్పీకర్: మా సభ్యుల అభిప్రాయమేమంటే ఈ దేవాలయాల ట్రస్ట్‌బోర్డుల కాలపరిమితి తీరిపోయింది కాబట్టి ఇప్పుడు ట్రస్టు బోర్డుల నియామకాలకు నోటిఫై చేసి ఈ కమీషనర్లు గాని, డీసీలు, ఏసీలు గాని వాటి నియామకాలు చేసేటప్పుడు స్వపక్షీయులు, విపక్షీయులు అన్న తేడాలు లేకుండా దేవాదాయశాఖ మంత్రి గారు దేవుడి సాక్షిగా అందరినీ సమాన దృష్టితో చూసి నియమ నిబంధనల మేరకు నియామకాలు జరిపేలా చూడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ డి.శివరామ రాజు: మేడమ్ స్పీకర్,కనీసం ఈ ఒక్క దేవుడి విషయంలోనైనా అందరం కలిసివుందామని గౌ.సభ్యులు మైసూరా రెడ్డి గారికి తెలియజేసుకుంటున్నాను.

**MADAM SPEAKER:** This is 9.35 A.M. Now, onwards I will allow only single supplementary.

## కల్లుగీత కార్మికులకు భూమిని కేటాయించుట

L.A.Q.NO. 187(657)

SARVASRI: G.BABU RAO (Cheepurupalli) , K.ATCHANNAIDU, AND S.VENKATESWARA RAO:Will the Minister for Revenue be pleased to state

(a) Whether any representation has been received by the Government from the A.P. Toddy Tappers Association demanding immedite allocation of land to the toddy tappers for which even a G.O. was issued earlier.
(b) if so, the action taken by the Government thereon; and
(c) if not, whether the Government will consider their demands atleast now?

**MINISTER FOR REVENUE & REHABILITATION (SRI P.ASHOK GAJAPATHI RAJU):**

(a) A representation has been received from the Managing Director, A.P.Geetha Parisramika Arthika Samkshema Samstha, Hyderabad.
(b) Government have examined and considered the representation. Accordingly, orders have been issued vide G.O.Ms.No.599, Revenue (Assn.I) Department, dated 8-9-2000 directing the District Collectors to allot Government waste land to each of the Toddy Tappers Cooperative Societies in the shape of pieces, if necessary, upto an extent not exceeding Ac.5.00 and not less than Ac.1.00 at a place for the purpose of raising date and palm trees.
(c) Action already taken as above.

శ్రీ గద్దె బాబు రావు: మేడమ్ స్పీకర్, ఇది చాలా ఇంపార్టెంట్ క్వశ్చన్. కాని సింగిల్ సప్లిమెంటరీ టైం వచ్చింది. అయినా మేము దానికి కట్టుబడి ఉన్నాము. కాని ఇంతకు ముందే వారు చెప్పారు. రోజూ టైం వేస్ట్ చేస్తూ సింగల్ సప్లిమెంటరీ టైం వచ్చేసరికి వాళ్లందరికీ అవకాశమివ్వాలని పట్టుపడతారు......

మేడమ్ స్పీకర్: ఇప్పటి నుండీ కేవలం సింగల్ సప్లిమెంటరీనే అలౌచేయబడుతుంది. దానికి అందరూ కట్టుబడవలసిన అవసరముంది.

శ్రీ గద్దె బాబు రావుః అధ్యక్షా, ఇది సెగిడి, గౌడ, యాత, ఈడిగ, గముళ్ల కులస్తులకు సంబంధించిన ప్రశ్న. ఈ కులాలకు చెందిన వారు చాలా పేద కుటుంబాలకు చెందిన వారు.వీరు తమ వృత్తి చేసుకోవడంలో చాలా ఇబ్బందుల నెదుర్కొంటున్నారు. అధ్యక్షా, తమరికి కూడా తెలుసు. ఈ కులస్తులు ఎక్కువగా శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో ఉన్నారు. ఆ జిల్లాలలోనే వారి వృత్తి చేసుకోవడానికి అవసరమైన ఈత, తాటి చెట్లు కూడా ఎక్కువగా ఉన్నాయి. అయితే ఆ చెట్లను వాళ్లు రైతుల దగ్గర నుండి అద్దెకు తీసుకోవడంలో ఎన్నో ఇబ్బందుల నెదుర్కొంటున్నారు.కాబట్టి గవర్నమెంట్ ఈ కల్లు గీత సొసైటీలకు ఒక్కొక్క దానికి ఐదు ఎకరాల చొప్పున ప్రభుత్వ పరంగాకేటాయించడానికి ఉత్తర్వులిచ్చినట్లు మంత్రిగారు చెప్పడం జరిగింది. ఇందుకోసం రంగారెడ్డి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నుండి ఎక్కువ దరఖాస్తులు వచ్చిన మాట వాస్తవమేనా? ఆ ఐదు ఎకరాలు ఒకే చోట అవైలబుల్ కాకున్నట్లయితే వీలునుబట్టి ప్రభుత్వ భూమిని ఎకరం ఎకరం చొప్పున అక్కడ కొంతా అక్కడ కొంతా ఇవ్వమన్న విషయం వాస్తవమేనా?అయితే కల్లు గీత సొసైటీల వారు ప్రభుత్వ భూమి కేటాయింపు కోసం హైదరాబాదు వరకు రావాలంటే ఇబ్బంది అవుతుంది కాబట్టి జిల్లా కలెక్టర్లకే ఆ భూమిని కేటాయించే అవకాశం కల్పిస్తారా?

శ్రీ పి.అశోక్ గజపతి రాజుః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది వాస్తవం. పేదరికంలో ఉన్న కల్లుగీత వృత్తి పనివారిని దృష్టిలో పెట్టుకుని ఈత, తాటి చెట్లు నానాటికి తరిగిపోతున్న సమయంలో ఈ చెట్లను పెంచేందుకు గాను ఒక్కొక్క సొసైటీకి ఐదు ఎకరాలకు మించకుండా ప్రభుత్వ భూమిని కేటాయించడానికి గాను జిల్లా కలెక్టర్లకు ఉత్తర్వులివ్వడం జరిగింది.ఒక వేళ ఒకే చోట ఐదెకరాలు దొరకడం కష్టమైనట్లయితే ఒక్కొక్క ఎకరం చొప్పున ఐదు చోట్ల మొత్తం ఐదెకరాలకు మించకుండా ఒక్కొక్క చోట ఒక ఎకరాకు తగ్గకుండా ఆయా సొసైటీలకు అలాట్ చేయడానికి తద్వారా ఈ చెట్లను పెంచడానికి తద్వారా వారి వృత్తిని కొనసాగించుకోడానికి అవకాశం కల్పించడం జరిగింది. వారు ఇంకా కొన్ని డిటెయిల్స్ అడిగారు. ఆ వివరాలను గౌ.సభ్యులకు పంపించడం జరుగుతుంది. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని కల్లు గీత వృత్తి పనివారు సద్వినియోగం చేసుకోవాలని తమరి ద్వారా అన్ని కల్లుగీత పారిశ్రామిక సొసైటీల వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఉ 9.40

MADAM SPEAKER: Question No. 188(374) is postponed at the request of the Member.

## రాష్ట్రంలో పాల శీతలీకరణ కేంద్రాలు

**క్వశ్చన్ నెం . 189 (1604)**

సర్వశ్రీ పి .శంకరరావు, ఎ.ఇంద్రకరణ్‌రెడ్డి (నిర్మల్) : గౌరవనీయులైన పశు సంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో పాల శీతలీకరణ కేంద్రాలు ఎన్ని వున్నాయి?
ఆ) ఈ కేంద్రాల ద్వారా ప్రతిరోజు సేకరించే పాల పరిమాణం ఎంత?
ఇ) లీటరు ఒక్కింటికి రేట్లను ఆఖరిసారిగా ఏ సంవత్సరంలో నిర్ణయించారు?

**పశు సంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రి( శ్రీ నిమ్మల కిష్టప్ప)ః**

అ) రాష్ట్రంలో 57 పాల ఉత్పత్తుల ఫ్యాక్టరీలు, 11 జిల్లా పాల కేంద్రాలు, 64 పాల శీతలీకరణ కేంద్రాలు, 28 బల్క్ కూలింగు యూనిట్లు పని చేస్తున్నాయి.

ఆ) 2000-2001 ప్రస్తుత సంవత్సరంలో (ఏప్రిల్- జనవరి) రాష్ట్రంలో ప్రతిరోజు సరాసరి 9.302 లక్షల లీటర్ల పాలను సేకరించడం జరిగింది.

ఇ) ఆంధ్రప్రదేశ్ పాడిపరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య యూనిట్లలో అనుసరించిన విధంగా ప్రస్తుత కొనుగోలు ధరను 2000, నవంబరులో నిర్ణయించడమైంది. సంవత్సరపు కాలిక పరిస్థితులను(ఫ్లష్/లీన్) , సేకరణ ధరను యూనియన్ల ఆర్థిక పరిస్థితి ఆధారంగా వివిధ జిల్లాల పాల ఉత్పత్తిదారుల యూనియన్లు తమ కొనుగోలు ధరను నిర్ణయిస్తున్నాయి.

డా .పి .శంకరరావు: అధ్యక్షా, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివశించే బీద రైతులకు ఈ పాడిపరిశ్రమ ఒక్కటే మిగిలిపోయింది. Is there any proposal to increase centres in future for want of more demand in rural areas from the farmers? Because this is the only livelihood for the rural people. Secondly, kindly inform about the break up of procurement in Telangana, Rayalaseema and Andhra regions. Thirdly, what is the rate they have fixed up in the month of November, 2000 in different districts? Finally, due to the increase of costs పశుగ్రాసం, ట్రాన్స్‌పోర్టు ఛార్జీలు పెరగడం వల్ల పాడిపరిశ్రమను టేకప్ చేసిన వారు పాలకు సరైన ధరలు లేక ఇబ్బందులు పడుతున్నారు. మినరల్ వాటర్ లీటరుక కనీసం రూ.14 చొప్పున బజారులో అమ్ముతున్నారు కాని మిల్క్‌కు సంబంధించి లీటరుకు కనీసం రూ.8, 9 లు కూడా ధర ఇవ్వడం లేదు. కావున ప్రభుత్వం రైతుల రెస్క్యూకు రావలసిన అవసరం వుంది. పాల రేటును తక్షణమే పెంచాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పాల రేటును ఇన్‌క్రీజ్ చేస్తారా? లేదా? రెండవదేమంటే, 1994లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వున్నపుడు అనంతపురం జిల్లాలోని గుదిబండ మండలంలో మిల్క్ సెంటర్‌న్ శాంక్షన్ చేశారు. దాన్ని తప్పకుండా ఏర్పాటు చేస్తామని హామీ మీరు ఇచ్చారు . టెండర్లు పిలిచారు, అంతా ఫైనలైజ్ అయినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కేవలం హెరిటేజ్ వారికే గాకుండా సామాన్య రైతుకు కూడా ప్రయోజనం వుండే విధంగా ప్రభుత్వపరంగా పాల రేటును పెంచడానికి ఏమైనా చర్యలు తీసుకుంటారా? లేదా? స్పెసిఫిక్‌గా మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను. హెరిటేజ్‌ను మీరు పెంచి పోషిస్తున్నారు, సామాన్య రైతుల కడుపులు కొడుతున్నారు. ఇది చాలా అన్యాయం .

శ్రీ నిమ్మల కిష్టప్ప: అధ్యక్షా, 2000-2001 సంవత్సరంలో తెలంగాణా జిల్లా లైన మహబూబ్‌నగర్ జిల్లాలో 102.57 లక్షల లీటర్ల పాలను ప్రొక్యూర్ చేయడం జరిగింది. వరంగల్ జిల్లాలో 55.53 లక్షల లీటర్లు, మెదక్, నిజామాబాదు జిల్లాల్లో 88.78 లక్షల లీటర్లు, ఖమ్మం జిల్లాలో 11.61 లక్షల లీటర్లు, నల్గొండ, రంగారెడ్డి జిల్లాల్లో 200.58 లక్షల లీటర్ల పాలను ప్రొక్యూర్ చేయడం జరిగింది. జిల్లాలకు సంబంధించి డిఫరెంట్ రేట్లు ఇస్తున్నారని వారు చెప్పారు. ఎక్కడైతే యూనియన్లు వుంటాయో, వారి ఆర్థిక పరిస్థితులను, వారు చేసే వ్యవహారాలను బట్టి వారే ధరను నిర్ణయించుకోవడం జరుగుతుంది. ఏ ప్రాంతాలైతే మా ఫెడరేషన్ కంట్రోల్ క్రిందకు వస్తాయో అక్కడ మాత్రమే ప్రభుత్వ తరపున రేట్లను మేము నిర్ణయించడం జరుగుతుంది. రేట్లను పెంచుతారా? అని వారు అడిగారు. ఆ విషయాన్ని పరిశీలించడం జరుగుతుంది. ప్రస్తుతం ఇదివరకు వున్న ధరలనే కొనసాగిస్తున్నాం . సీజన్‌ను (ఫ్లష్/లీన్) బట్టి పాల సేకరణ రేటును నిర్ణయించడం జరుగుతుంది. భవిష్యత్తులో అవకాశం వుంటే పాల సేకరణ ధరను పెంచడానికి ప్రయత్నం చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

1994లో అనంతపురం జిల్లా, గుదిబండ మండలంలో మిల్క్ సెంటర్ శాంక్షన్ అయిన విషయాన్ని గౌరవ సభ్యులు ప్రస్తావించారు. వాస్తవానికి దానికి సంబంధించి ఆరోజు డిఆర్‌డిఏ నుంచి శాంక్షన్ తీసుకున్నారు, జిల్లా కలెక్టర్‌కు శాంక్షన్ చేసే అధికారం లేదు, శాంక్షన్ ఇవ్వకపోయినా ఆరోజు ఫౌండేషన్ స్టోన్ వేశారు. భవిష్యత్తులో దీని విషయం పరిశీలించడం జరుగుతుంది.

డా.పి . శంకరరావుః అధ్యక్షా, ఎప్పటిలోగా ఈ పాల సేకరణ ధరను పెంచుతారని మేము అడిగితే మంత్రిగారు సరైన సమాధానం చెప్పలేదు. పరిశీలిస్తామని అన్నారు, ప్రతి దానికి పరిశీలన చేస్తామని చెప్పడం వారికి ఒక ఊత పదం అయిపోయింది. నేను మళ్లీ స్పెసిఫిక్‌గా అడుగుతున్నాను, ఎప్పటిలోగా రేట్లను ఇన్‌క్రీజ్ చేస్తారు? గుదిబండ మిల్క్ సెంటరు ఏర్పాటుకు సంబంధించి టెండర్లు పిలిచారు, తర్వాత ఎటువంటి చర్యలు తీసుకోలేదు, ఎప్పటిలోగా దాన్ని ఏర్పాటు చేస్తారో తెలియజేయాలని కోరుతున్నాను.

శ్రీ నిమ్మల కిష్టప్పః అధ్యక్షా, గత సంవత్సరాలతో పోల్చుకుంటే, ఈ సంవత్సరం ఫెడరేషన్‌కు లాస్ లేకుండా రూ.63లక్షల ప్రాఫిట్ లోకి తీసుకరాగలిగాము. పరిస్థితి ఇంకా కొంత మెరుగైన తర్వాత, రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకుని, ఉన్నటువంటి పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రేట్లను పెంచడానికి ప్రయత్నం చేస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MADAM SPEAKER: Question No. 190 (71) is postponed at the reuest of the Member.

**కర్నూలు జిల్లాలోని మహానంది వ్యవసాయ కళాశాలలో తగినంత మంది బోదనా సిబ్బంది లేకపోవుట**

**షార్ట్ నోటీసు క్వశ్చన్ నెం . 190-ఎ(2790-ఎస్)**

శ్రీమతి బి. శోభానాగిరెడ్డి (ఆళ్లగడ్డ) : గౌరవనీయులైన వ్యవసాయ, ఉద్యానవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) కర్నూలు జిల్లా, మహానంది మండలంలోని మహానంది వ్యవసాయ కళాశాలలో బోధనా సిబ్బంది కొరత వుందా?
ఆ) అయితే, ఆ పదవులను భర్తీ చేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

**వ్యవసాయం, ఉద్యానవనాల శాఖా మంత్రి(శ్రీ వి. శోభనాద్రీశ్వరరావు)ః**

అ) అవునండీ
ఆ) 1. మహానందిలో వ్యవసాయ కళాశాలను 1991-92 విద్యాసంవత్సరంలో ఆరంభించడమైంది. మొదట్లో 50 మంది విద్యార్థులను చేర్చుకోవడం జరిగింది. అయితే, మౌళిక సదుపాయాలు మెరుగుపడిన తర్వాత దశల వారీగా వారి సంఖ్యను పెంచడమవుతుంది.

2.1 16 బోధన పదవులను, 30 బోధనేతర పదవులను ఏర్పాటు చేయడం కోసం ప్రభుత్వం 31.7.92 తేదీగల ఆహార, వ్యవసాయం (అగ్రి.III) శాఖ ఎం .ఎస్. నెం . 1051లో మంజూరు నిచ్చింది.

2.2. విశ్వవిద్యాలయం రూ.86.46 లక్షల ఖర్చు కాగల 32 బోధన పదవులను, 41 బోధనేతర పదవులను మంజూరు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరింది.

3. హేతుబద్ధమైన ప్రతిపాదనను పరిశీలన నిమిత్తం ప్రభుత్వానికి సమర్పించవలసిందిగా ఆచార్య రంగా వ్యవసాయం విద్యాలయాన్ని 2000, జూన్ నెలలో కోరడమైంది.

4.1. యుజిసి/ఎఐసిటిఇ క్రింద అదేవిధమైన ప్రొఫెషనల్ కోర్సుల విషయంలో మాదిరిగానే హేతుబద్దీకరణను చేయాలని ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ప్రభుత్వం తెలియజేసింది.

4.2. ఐసిఎఆర్ ' ఎటువంటి ప్రమాణాల' ను నిర్ణయించలేదని ఆచార్య ఎన్.జి.రంగా విశ్వ విద్యాలయం ప్రభుత్వానికి తెలియజేసింది.

5. అయితే ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి ప్రభుత్వం సూచించిన విధంగా ప్రతిపాదనలు అందవలసి వున్నాయి.

ఉ. 9.50

## విశాఖపట్నం జిల్లా బుచ్చయ్యపేట మండలంలో కరక గ్రామం వద్ద జలాశం

ప్రశ్న నెం .190-బి (ఎస్.ఎన్.క్యూ 2786-ఇ)

శ్రీ బి. సత్యారావుః-గౌరవ చిన్న నీటి పారుదల శాఖామంత్రి ఈ క్రింది విషయము తెలిపెదరా?

అ. విశాఖ జిల్లాలోని బుచ్చయ్యపేట మండలము నందు కరక గ్రామం దగ్గర నీరు-మీరు కార్యక్రమంలో రిజర్వాయరు నిర్మాణం చేపట్టబడినదా?
ఆ. అయినచో రిజర్వాయరు నిర్మాణంనకై ఇప్పటి వరకు ఎంత ఖర్చు జరిగినది?
ఇ. ఈ రిజర్వాయరు పని ఎప్పటికి పూర్తి కాగలదు?

**చిన్న నీటి పారుదల శాఖామాత్యులు (శ్రీ కె.ఇ.ప్రభాకర్ )**

అ. అవును. ఈ పని విశాఖ డెయిరీ వారి ఆధ్వర్యంలో జరుగుచున్నది.
ఆ. నీరు-మీరు నిధులు 8.155లక్షలు, ఎం .పి.లాడ్స్ నుంచి రు.8.178లక్షలు మొత్తం రు.16.33 లక్షలు ఖర్చు కాబడినవి.
ఇ. మే 2001 నెలాఖరునకు మొత్తం పని పూర్తి కాగలదని విశాఖ డెయిరీ వారు తెలియచేశారు.

శ్రీ బి.సత్యారావ్ః అధ్యక్షా, నా నియోజక వర్గంలో చాలా వెనుకబడిన మారుమూల ప్రాంతం ఇది. అక్కడి ప్రజలకు సాగునీరు, త్రాగునీరుకు చాలా ఇబ్బంది కలుగుతుంది. అక్కడున్న కొండల నుంచి వచ్చే నీరు వృధాగా పోయే నీరును ఉపయోగించుకునే ఉద్దేశ్యంతో విశాఖ డైరీ వారు దీనిని చేపట్టారు. దీనిని రు.50 లక్షల ఖర్చు అవుతుందనే ఉద్దేశ్యంతో చేపట్టారు. కలెక్టరుగారు నుంచి రు.10లక్షలు, ఎమ్.పి.గారి నిధుల నుంచి రు.10 లక్షలు , రైతుల దగ్గర లేకున్నా వడ్డీకి తెచ్చి రు.12లక్షల కంట్రిబ్యూషన్ చేశారు. ఆ విధంగా భాగస్వామ్యంతో ఆ కార్యక్రమాన్ని చాలా వరకు పూర్తి చేశారు. మంత్రిగారు సరిగా ఇన్ఫర్మేషన్ తెప్పించుకోలేదేమోననుకుంటాను. అక్కడ 95 శాతం పని పూర్తి అయింది. ఇంకా ఐదు శాతం పని పూర్తి కావలసి ఉంది. చాలా చక్కగా జరుగుతున్న తరుణంలో ఫారెస్టు కన్సర్వేటర్ వచ్చి ఫారెస్ట్ ల్యాండ్ సబ్ మెర్జ్ అవుతుందని , మీకెవరు పర్మిషన్ ఇచ్చారని , ఒక ప్రొక్లెయినర్ , మూడు టిప్పర్స్, ఒక రోలర్, ఒక ట్యాంకరును సీజ్ చేశారు. రు.1204లు అపరాధ రుసుము చెల్లించి రైతులు ఆ వస్తువులను విడిపించుకున్నారు. ఎందుకలా జరిగిందో తెలుసుకొని చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

ఫారెస్టు ల్యాండ్ సబ్‌మెర్జ్ అయిందనే ఆటంకం ఉందని రైతులు చాలా ఆందోళన చెందుతున్నారు. వారి కష్టాలు గట్టెక్కుతాయన్న తరుణంలో ఈ విధంగా జరిగింది. క్రిందటి నెల పంతొమ్మిదో తేదిన పది లారీలతో వెళ్లి కలెక్టరు ఆఫీసు ముందు ప్రజలు ధర్నా చేశారు. కలెక్టరుగారు లేకపోవడంతో జాయింట్ కలెక్టరు దగ్గర నుంచి హామీ తీసుకొని వారు రావడం జరిగిందని తెలియచేస్తున్నాను. తొందర పడవద్దని, ప్రభుత్వం ఇంత డబ్బు ఖర్చు పెట్టిన తరువాత పూర్తి చేస్తారని చెప్పాను. అయినా కూడా వారి ఆందోళన వారికి ఉంది. 600 ఎకరాలకు నీరు వస్తుందని సన్న, చిన్నకారు రైతులు అప్పు తెచ్చి రు.12లక్షలు పెట్టారు. అందుకని ఈ విషయమై మంత్రిగారు అర్థం చేసుకోవాలి. ఆదిపత్యం కోసమనో, వర్గ పోరాటం కోసమనో ఏదో ఆటంకం కలిగిందనే అభిప్రాయాలు వారిలో ఉన్నాయి. వాటి వివరాలకు పోవడంలేదు. వారి వివాదాలు ఎన్ని ఉన్నా ఇంకో రకంగా చూసుకోవాలి తప్ప ఈ వివాదాల వల్ల రైతాంగాన్ని నష్ట పెట్టడం అన్యాయం . లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్ వచ్చినట్లయితే ప్రభుత్వం బాధ్యత వహించవలసి ఉంటుంది. అందుచేత మీరు ఖచ్చితమైన హామీ ఇవ్వాలని, వచ్చే సీజన్‌కు నీరు ఇవ్వాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.ఇ.ప్రభాకర్ః అధ్యక్షా , గౌరవ శాసనసభ్యులు చెప్పిన ఆవేదనను అర్థం చేసుకున్నాను. చిన్న టెక్నికల్ ప్రాబ్లమ్‌తో ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌లో ఉన్న రెండు, మూడు ఎకరాల వల్ల ఈ పనులు ఆగిపోయాయి. ఈ రోజు ఉదయం విశాఖ జిల్లా కలెక్టరుతో మాట్లాడడం జరిగింది. సబ్‌స్టిట్యూట్‌గా వేరే ల్యాండ్ ఇస్తామని కలెక్టరుగారు చెప్పారు. ఈ ప్రక్రియ పూర్తి కాగానే 2003 వరకు పూర్తి చేస్తామని విశాఖ డైరీ వారు హామీ ఇచ్చారు.

శ్రీ బి.సత్యారావ్ః అధ్యక్షా, విశాఖ డైరీ వారి ఆటంకం ఏమి లేదు. ఫారెస్ట్ ల్యాండ్ సబ్‌మెర్జ్ అయిందనే ఆటంకం ఉంది. కాబట్టి ప్రత్యామ్నాయంగా రెవిన్యూ ల్యాండ్ ఇస్తామన్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని చేయాలి. విశాఖ డైరీ వారిని తప్పు పట్టడం సబబు కాదు. దీనిని వచ్చే సీజన్‌లో పూర్తి చేయాలని ఈ సభ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె.ఇ.ప్రభాకర్ః కలెక్టరుగారు సబ్‌స్టిట్యూటెడ్‌గా ల్యాండ్ ఇస్తామన్నారు. అప్పటి వరకు వెయిట్ చేయవలసిన అవసరం ఉంది. ఫారెస్టు క్లియరెన్సు రాకుండా ఏ పని చేపట్టడం మంచిది కాదు. ఫారెస్టు క్లియరెన్సు కోసం వెయిట్ చేస్తున్నారు. ఇది రు. 50లక్షలతో పని ప్రారంభించడం జరిగింది. విశాఖ డైరీ వారు ముందుకు రావడం జరిగింది. తొంభై శాతం పని పూర్తి అయింది. వారు పని పూర్తి చేస్తామని ముందుకు వచ్చినందుకు, నీరు మీరు కార్యక్రమంలో ఈ ప్రోగ్రామ్ తీసుకోవడం జరిగిందని తెలియచేస్తున్నాను.

MADAM SPEAKER: Question Hour is over. Now let us go to Zero Hour.

SRI N. KIRAN KUMAR REDDY (Vayalpad) : Madam, we had given a privilege motion. What happened to that?

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ః మీరు ఒకసారి ప్రివిలేజ్ మోషన్ ఇచ్చిన తరువాత ఐ హావ్ టు ఎగ్జామిన్ ఇట్.

SRI K. R.SURESH REDDY (Balkonda) : Last time assurance is given. It is most important.

MADAM SPEAKER: I have sent it to the Minister for his comments. I will let you know.

డా.ఎమ్.వి .మైసూరా రెడ్డిః అధ్యక్షా................

(అంతరాయం)

మేడమ్ స్పీకర్: మినిస్టరుగారికి పంపడం జరిగింది. వచ్చిన తరువాత చేస్తాము. ఐ విల్ లెట్ యు నో. మైసూరా రెడ్డిగారు మీకు తెలుసు. I will ask him to send me back as early as possible.

## జీరో అవర్

శ్రీ సత్యనారాయణ గౌడ్ (చొప్పదండి) : అధ్యక్షా, నా నియోజక వర్గంలో గంగాదర మండలం ఉంది. అది కరువు ప్రాంతం . చాలా ఎత్తైన ప్రాంతం . అక్కడ ఫ్లోరైడ్ శాతం అధికంగా ఉన్నందువల్ల ప్రజలు చాలా అనారోగ్యానికి గురి అవుతున్నారు. గతంలో ప్రభుత్వం గంగాధర ప్రాజెక్టు అని పంచాయితీ రాజ్ శాఖ ద్వారా అనుమతి ఇచ్చి టెండర్సు పూర్తి చేశారు. ఎన్నికల తరువాత రద్దు చేశారు. స్వర్గీయ మాధవ రెడ్డిగారు వచ్చిన సందర్భంలో వారికి విన్నవించడం జరిగింది. వారు రివైజ్డ్ ఎస్టిమేట్స్ వేయాలని అన్నారు. గత అసెంబ్లీ సమావేశాలలో ఈ విషయం తమరి దృష్టి కి తెచ్చాను. ముఖ్యమంత్రిగారు కూడా ప్రకటన చేశారు. రివైజ్డ్ ఎస్టిమేట్సు అందిన తరువాత పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఇంతవరకు కాలేదు. రు.12.5కోట్లతో ప్రతిపాదనలు పంచాయితీరాజ్‌కు వచ్చింది. సిఇ దగ్గర పెండింగులో ఉంది. దానిని త్వరగా పూర్తి చేయించాలని కోరుతున్నాను. అది ఇప్పుడు కూడా కరువుతో సతమతమౌతుంది. సాగునీరు, త్రాగునీరు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్రజాస్వామ్యంలో మాకున్న హక్కు ఏమిటి? మా బ్రతుకుదెరువు ఏమిటని వారు బాధ పడుతున్నారు.
ఉ.10 .00

ప్రజలు బాధపడుతున్నారు . దయచేసి , ప్రభుత్వం యుద్ధప్రాతిపదిక మీద పూర్తి చేయాలి . ముఖ్యమంత్రిగారు కూడా అసెంబ్లీలో ఒప్పుకున్నారు . పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది . నా నియోజకవర్గం వెనుకబడిన ప్రాంతం . ప్రజలు అనారోగ్యంతో బాధపడే పరిస్థితి వుంది . ఎస్టిమేట్స్ తయారు చేసి ప్రభుత్వానికి పంపడం జరిగింది . దయచేసి, పంచాయతిరాజ్ శాఖ మంత్రిగారు దీనిని పూర్తిచేయాలని కోరుతున్నాను .

శ్రీ పి . శ్రీనివాస రెడ్డి : గౌరవసభ్యులు చెప్పింది నోటు చేసుకున్నాను . చర్యలు తీసుకుంటాను .

శ్రీ జి . రామకృష్ణారెడ్డి (పెద్దపల్లి) : అధ్యక్షా, కరీంనగర్, వరంగల్లు జిల్లాలో ఎక్సు . ఎల్ . 35 పత్తి విత్తనాలు తీసుకుని రైతులు పంట వేశారు . 5000 ఎకరాలలో పత్తి పంట వేశారు . కరింనగర్ జిల్లాలో ఎక్సు . ఎల్ . 35 పత్తి విత్తనం వేసిన తరువాత అక్కడ వున్న రైతాంగం చేనులో కాయకాయలేదు – పూవు పూయలేదు . రైతంగం ఎంతో నష్టపోయారు . అదే వరంగల్లు జిల్లాలో కూడా సేమ్ కంపెని నుంచి – సాయిబాబా ఏజెన్సి లో కొన్నారు . కరీంనగరు వారు కూడా అదే సాయిబాబా ఏజెన్సి దగ్గర పత్తి విత్తనాలు కొని పంట వేశారు . సుమారు 2 కోట్ల 25 లక్షల రూపాయలు నష్టపరిహంగా చెల్లించాలి . వరంగల్లులో చెల్లించినట్లుగానే కరీంనగరలో కూడా నష్టపరిహారం ఇవ్వాలి . 5 వేల ఎకరాలు సేమ్ ఎక్సు . ఎల్ . 35 విత్తనాలు వీరు కూడా వేశారు . ఆ పంట పోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించడంలో జాప్యం జరుగుతోంది . అక్కడ ఆందోళన జరుగుతున్నది . ఆమరణ నిరాహారదీక్ష జరుగుతున్నది . రైతులు పోరాటం చేస్తున్నారు . వరంగల్లు జిల్లాలో ఇచ్చినట్లు నష్టపరిహారం కరీంనగర్ జిలా రైతులకు ఇప్పించాలి . అది సరైన పరిష్కారమని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను . మంత్రిగారు మొన్న జరిగిన డిమాండుపై జరిగిన చర్చకు ఇచ్చిన సమాధానంలో కుడా ఆలోచించి ఇప్పిస్తామన్నారు . పర్సనల్‌గా కూడా కలిసి చెప్పినప్పుడు ఆలోచిస్తామన్నారు . జిల్లా లో జరిగిన డిడిఆర్‌సి లో ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది . కరీంనగర్ రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని

ప్రభుత్వానికి ఆ తీర్మానాన్ని పంపడం జరిగింది . ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకోలేదని మీద్వారా తెలియచేస్తున్నాను . తప్పకుండా అక్కడి రైతులకు నష్టపరిహారం ఇప్పించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను . దీనికి సమాధానం ఎప్పుడూ రావడం లేదు . జీరో అవర్ జీరోగానే వుంటుందా? సంబంధిత మంత్రిగారు కనీసం రిటెన్‌గా నైనా జవాబు ఇస్తే బాగుంటుంది . చర్య తీసుకోవాలి . ఇది సరైన విషయం . మంత్రిగారు సభలో హామీ ఇవ్వాలి . కూలంకషంగా చర్చ జరిగిన తరువాత సభలో హామీ ఇవ్వాలి . రైతాంగాన్ని ఆదుకోవాలి . ధర్మం, బాధ్యత ప్రభుత్వానికి వుందని తెలియచేస్తున్నాను .

శ్రీ వి . శోభనాద్రీశ్వరరావు : గౌరవసభ్యులు చెప్పిన విషయాన్ని నోటు చేసుకోవడం జ రిగింది . తప్పకుండా పరిశీలించి తగిన చర్య తీసుకుంటాము .

(అంతరాయం – బిజెపి సభ్యులు లేచి వున్నారు . )

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి : డిమాండ్సుపై ఇచ్చిన సమాధానంలో కన్‌సిడ్ చేస్తామన్నారు . ఎందుకు చేయలేదు . ఈరకమైని రిప్లయి ఇవ్వడం ఎందుకు? ....

శ్రీ వి . శోభనాద్రీశ్వరరావు : అధ్యక్షా, డిమాండు మీది చర్చ జరిగినప్పుడు నేను చెప్పాను . ఇప్పుడు జీరో అవర్‌లో ప్రస్తావించారు . నియమం ప్రకారం నేను చెప్పాల్సింది చెప్పాను .

(అంతరాయం )

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి: సమాధానం ఇవ్వాలి ..........

మేడమ్ స్పీకర్ : ఐవిల్ నాట్ ఎలౌ ఎనిబడి – ఇది జీరో అవర్ ...

శ్రీ వి . శోభనాద్రీశ్వరరావు : గౌరవసభ్యులు మొన్న డిమాండు మీద చర్చ జరిగినప్పుడు ప్రస్తావించారు . ఆ సందర్భంగా నేను రిప్లయి చెప్పేటప్పుడు చెప్పాను . కొంత మంది రైతులు కోర్టుకు వెళ్లారు . పరిశీలిస్తాము – తరువాత తెలియపరుస్తామని చెప్పాను .

(అంతరాయం )

SRI D. SRINIVAS (Nizamabad) : I am on a point of submission. జీరో అవర్‌ను ప్రభుత్వం పూర్తిగా తప్పుడుగా అర్థం చేసుకుంటున్నది .

MADAM SPEAKER: It is not proper. I will not allow anybody.

డా కె . లక్ష్మణ్ (ముషీరాబాద్) : పరిశీలిస్తామన్నారు . న్యాయం చేస్తామని చెప్పమనండి?

శ్రీ ఎం . ధర్మారావు (హనుమకొండ) : అందరికి సమానమైన న్యాయం చేయాలి . ముఖ్యమంత్రిగారు ఇచ్చిన హామీని, నెరవేరుస్తారా లేదా?

మేడమ్ స్పీకర్ ః డీటేల్డు ఇన్‌ఫర్‌మేషన్ కావాలంటె, వేరే ఫామ్‌లో రండి .. ఎలా చేస్తాను . ఇది జీరో అవర్ .. ..

SRI ASADUDDIN OWAISI (Charminar) : Madam Speaker, on 16th of this month an incident took place. I am very surprised that the Hon'ble Home Minister despite coming to know of the incident which involves aiding and abetting by some senior IPS officials towards extortionists, did not take any action.

A complaint was lodged by Chief City Planner of MCH with IG (Intelligence) that he had received a threatening letter from a naxalite group asking him to pay some money. The IG (Intelligence) had referred that case to DIG, SIB Mr. Ratna Reddy. A trap was laid by the SIB officicers and one Mr. Krishna Murthy who was part of this gang was supposed to come and collect money from the CCP's House was arrested by SIB along with the Task Force officials on Friday night. On interrogation he spilled the beans saying, 'Yes Sir. We are part of a gang posing as naxalites. We have taken away nearly Re.1.00 crore by writing threatening letters to all Government officials.' This Murthy was taken to the house of Srinivas the main person. From there the SIB people contacted Srinivas and when he was contacted Mr. Murthy told him, 'why he has been arrested by the SIB and Task Force officials and the trap was laid.' Then the SIB people said, 'OK. If you give us Rs.50.00 lakhs we will release you.' This is only a trap laid. When the same was spoken, he told Mr. Srinivas that there was one Additional SP Mr. Janardhan Reddy. He is also an IPS officer. Sri Janardhan Reddy came on telephone line and said,'Don't worry I will settle the issue.'

Madam Speaker, the DIG, SIB and the Commissioner of Police should immediately arreast that Additional SP Janardhan Reddy along with Srinivas. When raid was conducted on the house of Srinivas, 13 credit cards, 4 luxory cars and 3 Lion Membership of top social people of Hyderabad were found. Both Srinivs and Murthy were arrested and handed over to the Task Force of Greenlands. This Additional SP Mr. Janardhan Reddy in a very blatant way walked inside the Task Force office and took away the Mitsubishi car which was seized by the Task Force.

Madam Speaker, I want to know from the Hon'ble Home Minister - what is their policy towards naxalites. What is their policy towards killing of APCS leaders? When their own IPS officials - I don't want to name them, but I only name one. Why do they not arrest them? How can an IAS Officer walk inside the Task Force office and take away the seized car? Are they supporting? What is the policy towards naxalites? These people have collected more than Re.1.00 crore by way of extortion. IPS officers are helping them. What is the Chief Minister doing? What is the Government doing? I want to know. They want to frame up all the politicians. The accused contact the Chief Minister's office and the Chief Minister's office contact the Commissioner of Police and direct, 'You release immediately. We will take guarantee.' What for the Commissioner of Police? I want to thank him. He has taken a firm stand. So, far, those IPS officials have not been arrested. They are clearly backing these people who are taking money from Government officials posing as naxalites. How can an IPS official walk into the Task Force Office and take away the Mitsubishi car. Let him answer. APCS Leaders have been murdered in broad day-light and police is helping. All these fake naxalites are extorting money.

(At this stage some of the Members belonging to CLP uttered, 'Noted. Noted.')

ఉ. 10.10

SRI T. DEVENDER GOUD: Honourable Members are themselves telling 'noted'. He raised that matter. we noted the facts. Anyway we are investigating. Definitely we will act on it.

SRI ASADUDDIN OWAISI: What is your policy. How can an IPS Officer take away the seized property from police custody. You please tell him. How can an IPS Officer walk into the Task Force Office and take away the seized car.

SRI D. SRINIVAS: I am on a Point of Order.

MADAM SPEAKER: No Point of Order in Zero Hour.

శ్రీ డి. శ్రీనివాస్: స్టేట్‌మెంట్ రూల్స్‌కి విరుద్ధంగా ఉంది.

SRI ASADUDDIN OWAISI: Do you mean to say that I can go to the Task Force Office and take away all the seized property from there. Madam Speaker, it is a clear-cut case. He knows about it.

శ్రీ డి. శ్రీనివాస్: మంచి సలహా చెప్పడానికి కూడా అవకాశం ఇవ్వరా?

శ్రీ టి. దేవేందర్ గౌడ్: ఇది జీరో అవర్. ఆయన రెయిజ్ చేశారు. నేను హామీ ఇస్తున్నాను. ఎవరినీ స్పేర్ చెయ్యము. తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము. I am assuring the House that we don't spare anyone. We will definitely act on it.

SRI ASADUDDIN OWAISI: It is a seized property. It is a part of FIR.

میرے پاس انفارمیشن ہے لیکن اگر آپ زیرو اور میں اٹھائے تو میں کیا جواب دوں -

We are not going to spare anyone.

SRI ASADUDDIN OWAISI: More than five days have passed. I have intentionally not raised the issue. I wanted the Home Minister to react. But he has not taken action so far. Why does he not arrest that IPS Officer. He abused the Task Force Officials and taken away the Mitsubishi car. Can Asaduddin walk into the police station and take away the seized material. What is the rule of law? They are not arresting any of them.

SRI T.DEVENDER GOUD: Madam Speaker, I told very clearly. Department is enquiring into it. Whatever information he has any further, he can also pass it on to me. We are not going to spare anybody. Because it is Zero Hour I am not able to tell all the facts now.

SRI D. SRINIVAS: I want a clarification in Zero Hour.

SRI ASADUDDIN OWAISI: Let the Home Minister make a statement at least tomorrow.

SRI Y. RAMAKRISHNUDU: Every Member knows that it is Zero Hour. Certain guidelines governing the Zero Hour have been issued by the Hon'ble Speaker. If we don't adhere to the guidelines it will be very difficult to continue further Agenda. It is well taken whatever issue that has been raised during Zero Hour by the Hon'ble Member. Government will look into it. If the Member wants to take up the issue, he can give notice and can come in another form. Discussion will take place then. Government is always ready and willing to answer.

SRI ASADUDDIN OWAISI: Minister Ramakrishnudu is a lawyer by profession. Does he not know that the seized material should not be taken away by anybody.

SRI T. DEVENDER GOUD: Let him come in some other form. Definitely we will give answer.

SRI ASADUDDIN OWAISI: He has taken away the seized car.

SRI T.DEVENDER GOUD: We will definitely act on it. జీరో అవర్‌లో ఎట్లా సమాధానం చెబుతాము? మేము ఎవరినీ స్పేర్ చెయ్యము.

(అంతరాయం)

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రేకల్) ః ఇంతకంటే ఏం కావాలి? అన్ని పత్రికలలో వచ్చింది.

మేడమ్ స్పీకర్ః దయచేసి వినండి. He wants to take action. I don't know what you say.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః డెఫినిట్‌గా ఎవరినీ తప్పించే ప్రయత్నం చెయ్యము. ఖచ్చితంగా దోషులెవరయినా వారి మీద చర్య తీసుకుంటాము. ఇక్కడే జవాబు కావాలంటే ఎట్లా? జీరో అవర్‌లో రెయిజ్ చేసి అడిగితే ఎట్లా సాధ్యం?

SRI ASADUDDIN OWAISI: As per Cr.P.C. and also Evidence Act, action has to be taken. They have destroyed the evidence. The IPS Officer has taken away the car very blatantly. What is he doing?

శ్రీ నోముల నర్సింహయ్యః 5 రోజులయింది. యాక్షన్ తీసుకోలేదు. ప్రభుత్వం ఏం చేస్తోంది?

MADAM SPEAKER: He will take action. He wants to take action.

SRI ASADUDDIN OWAISI: Will he protect them?

SRI T. DEVENDER GOUD: Nobody is protecting the accused. Because this is Zero Hour, I am unable to tell anything. We have no objection if the Hon'ble Speaker allows to tell. There is absolutely nothing to hide. I will definitely give answer in whatever from they want. What is the necessity for us to protect anyone. There is no necessity for us. Certainly we will act. Whatever occurred we are ready to disclose. Let them come in some other form. తప్పకుండా యాక్షన్ తీసుకుంటాము. ఏం జరిగిందో చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. వారిని వేరే ఫార్మ్‌లో రమ్మనండి.

MADAM SPEAKER: Rajasekhar Reddy garu, this is Zero Hour. Only mention will be allowed.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః జీరో అవర్‌లో పద్ధతి ఏమంటే, వన్ వీక్ తరువాత మెంబర్ అడిగిన స్పెసిఫిక్ పబ్లిక్ ఇంపార్టెన్స్‌కు సంబంధించి మంత్రిగారు వారికి సమాధానం పంపాలి. కానీ అది జరగడం లేదు. వారం రోజులలో దీనికి సంబంధించిన రిప్లయ్ వారికి పంపుతాము అని చెప్పమనండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః ఏ మాత్రం సమస్య లేదు. నేను తప్పకుండా పంపుతాను.

SRI ASADUDDIN OWAISI: Madam, the car has been taken away from the police station.

MADAM SPEAKER: Necessary action they will take.

SRI ASADUDDIN OWAISI: It is a grave offence. It is a seized car. Car is taken away. What is their policy? Car ought to be recovered.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం) ః మేడమ్, భద్రాచలం ఐ.టి.డి.ఎ పరిధిలో గిరిజన వి.ఎ.వోలను 538 మందిని 1998వ సంవత్సరంలో ప్రభుత్వం గ్రామ పరిపాలనాధికారులుగా తీసుకున్నది. 3 సంవత్సరాల నుంచి వారికి నామమాత్రంగా జీతాలు ఇస్తున్నారు. ప్రభుత్వం వారిచే చాకిరీ చేయించుకుంటున్నది కానీ కేవలం వారికి నెలకు రు. 1500 మాత్రమే ఇస్తున్నది. రోజు కూలీ కూడా గిట్టుబాటు కావడం లేదు. జన్మభూమి కార్యక్రమం వచ్చినా, అసెంబ్లీ జరుగుతున్నా, అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల కార్యక్రమం

జరుగుతున్నా, 304 నిబంధన క్రింద అంశాలు వచ్చినా వీరు పగలు, రాత్రి కష్టపడి సమాచారం సేకరించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఇటువంటి యువతీయువకులకు ఇచ్చే వేతనం నామమాత్రంగా ఉంది. 1999లోనే వారిని రెగ్యులరైజ్ చెయ్యాలని ట్రిబ్యునల్ తీర్పు ఇచ్చినా, దానిని అమలు చెయ్యడం లేదు. వెంటనే వారిని రెగ్యులరైజ్ చెయ్యాలి. కోర్టు తీర్పును వెంటనే అమలు చెయ్యాలి. పే స్కేల్స్ అమలుపరచాలి. రెవెన్యూ శాఖ మంత్రిగారు ఏం చర్య తీసుకుంటారు? ఎన్ని ఇబ్బందులు వచ్చినా, రాత్రి పగలు వారు సమాచారాన్ని సేకరించి, ప్రభుత్వానికి ఇస్తున్నారు. గిరిజన యువతీ యువకులు. ఇంటర్మీడియెట్, డిగ్రీ చదువుకున్న వారు. వారికి ఇది తప్ప వేరే ఆధారం లేదు. 3 సంవత్సరాల నుంచీ పనిచేస్తున్నారు. పర్మనెంట్ చెయ్యాలి. పేస్కేల్స్ ఇవ్వాలి. ట్రిబ్యునల్ తీర్పును అమలు చేస్తారా, లేదా?

శ్రీ పి. అశోక్ గజపతి రాజు: వారు చెప్పింది నోట్ చేసుకున్నాము. చర్య తీసుకుంటాము.
ఉ.10.20

శ్రీ బి. సత్యనారాయణ మూర్తి (పరవాడ) :- అధ్యక్షా, నేను మాట్లాడేది పంచాయతీ రాజ్ శాఖా మంత్రి గారికి, ఎనర్జీ మినిస్టర్ గారికి సంబంధించిన విషయం. 1987 లో ఆనాడు తెలుగు దేశం ప్రభుత్వం మైనర్ పంచాయతీలలో డ్రింకింగ్ వాటర్‌కు కరెంటు బిల్లులు కట్టకూడదు అని ఎక్జంప్షన్ ఇస్తూ జీఓ ఎమ్ఎస్ నెం.44, 11.5.1987 లో ఇచ్చారు. ఏవైతే చిన్న పంచాయతీలు, ఆర్థికవనరులు లేనివి ఉంటాయో వాటికి ఉచితంగా వీధి దీపాల నిమిత్తం, మంచి నీటి సరఫరా కోసం అందిస్తాము అన్నారు. ఈ మధ్యన ఎపి ట్రాన్స్‌కో కానిస్టిట్యూట్అయిన తరువాత వారు మళ్లీ రివైజ్ చేస్తూ ఆర్డరు ఇచ్చారు. ఏవైతే డిస్ట్రిబ్యూటింగ్ కమిటీలు ఉన్నాయో వాటికి ఈ జీఓ వర్తించదు 250 యూనిట్ల వరకు కూడా కరెంటు బిల్లులు తీసుకోకండి, వారికి ఎక్జంప్షన్ ఇవ్వండి అని చెప్పి డిస్‌కనెక్టు చేయవద్దు అని ఒక ఆర్డర్ పంపిరిచారు. ఈ ఆర్డర్ మన రాష్ట్రంలో రూరల్ ఎలక్ట్రిసిటీ కోఆపరేటివ్ సొసైటీలు ఉన్నాయో ఆ 7 సొసైటీలకు ఈ ఆర్డర్ పోకపోవడం వల్ల గ్రామపంచాయతీలలోని స్ట్రీట్‌లైట్స్ కు డ్రింకింగ్ వాటర్ సప్లయ్ చేసే కనెక్షన్స్‌ను డిస్‌కనెక్టు చేస్తున్నారు. నేను పంచాయతీరాజ్ మినిస్టర్ గారిని, పవర్ మినిస్టర్ గారిని రిక్వెస్టు చేస్తున్నాను. బోర్డుతో, ఎపి ట్రాన్స్‌కో వారితో మాట్లాడి ఇమీడియట్‌గా ఈ జీఓ ను ఎపి ట్రాన్స్‌కో ఇచ్చిన దానిని ఈ రెస్కోలకు వర్తించే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతున్నాను. ఆ విధంగా ఆర్డర్స్ ఇవ్వకపోతే రెస్కోలలో డిస్‌కనెక్ట్ చేస్తారు. రాబోయే సమ్మర్‌లో విపరీతమైన డ్రింకింగ్ వాటర్ ప్రాబ్లమ్ వస్తుంది. నిన్న మా జిల్లాలో ఉన్నటువంటి కసింకోట, అనకాపల్లి, పర్వాడ కాన్‌స్టిట్యుయన్సీలలో అన్ని మైనర్ పంచాయతీలలో ఒకేరోజు డిస్‌కనెక్టు చేశారు. తమరి ద్వారా పవర్ మినిస్టర్ గారిని, పంచాయతీ రాజ్ మినిస్టర్ గారిని కోరేది రెస్కోలకు ఆర్డర్స్ వర్తించే విధంగా ట్రాన్స్‌కో వారికి డైరెక్షన్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ పి.శ్రీనివాస రెడ్డి:- గౌరవ సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. డెఫినెట్‌గా యాక్షన్ తీసుకుంటాను.

శ్రీ ఎన్. గోపాలరావు (కొత్తూరు) :- అధ్యక్షా, రాష్ట్రంలో కొన్ని వేల వరకూ గిరిజన బోగస్ సర్టిఫికెట్స్ పుట్టగొడుగుల్లా పుట్టుకు వస్తున్నాయి. మా శ్రీకాకుళం జిల్లాలో సంతబొమ్మాళి మండలంలో గత రెండు నెలల క్రితం 120 వరకు బోగస్ కార్డులు ఇచ్చారు. స్థానిక రెవిన్యూ అధికారులు అందరూ కూడా కుమ్మక్కయ్యి స్థానికంగా ఉన్న వారి దగ్గర లంచాలు తీసుకుని ఈ రకంగా గిరిజనులకు అన్యాయం చేస్తున్నారు. దీని పైన జెసి గారు ఎంక్వయిరీ చేశారు. చేసిన తరువాత స్థానిక రెవిన్యూ అధికారులు చట్ట విరుద్ధంగా ఈ బోగస్ సర్టిఫికెట్స్ ఇచ్చారు అని ధృవీకరించడం జరిగింది. ధృవీకరించినప్పటికీ స్థానికంగా ఈ అన్యాయానికి పాల్పడిన రెవిన్యూ అధికారులపైన ఎలాంటి చర్యలు ప్రభుత్వ పరంగా తీసుకోలేదు అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ముఖ్యంగా నిబంధనలకు విరుద్ధంగా ఎవరైతే ఈ బోగస్ సర్టిఫికెట్లు ఇచ్చారో వారిపై తక్షణమే కఠినమైన చర్యలు తీసుకోవలసినదిగా కోరుతున్నాను. మీకు తెలుసు. రాష్ట్రంలో చాలా వరకు బోగస్ సర్టిఫికెట్లు ఇచ్చినప్పటికీ ప్రభుత్వ పరంగా ఎలాంటి స్పందన లేదు. సర్టిఫికెట్స్ ఇచ్చిన అధికారులపైన ఎలాంటి చర్యలు తీసుకోనందువల్లనే ఈ రోజు చాలా విపరీతంగా అడ్డు అదుపులేకుండా బోగస్

సర్టిఫికెట్లు ఇస్తున్నారు. దీని పైన రెవిన్యూ మినిస్టరు గారు స్పందించి వెంటనే శ్రీకాకుళం, సంతబొమ్మాళి మండలంలో 120 సర్టిఫికెట్లు ఇచ్చిన అధికారులను సస్పెండు చేసి, వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. చర్యలు తీసుకోకపోతే ఇంకా ఎక్కువగా ఇలాంటి బోగస్ సర్టిఫికెట్స్ ఇచ్చే అవకాశం ఉంది. ఈనాడు రాష్ట్రంలో గిరిజన ఉద్యోగాలలో సుమారు 3 శాతం మంది ఈ బోగస్ సర్టిఫికెట్లతో ఉద్యోగాలలో ఉంటున్నారు. ఇవన్నీ కూడా రెవిన్యూ మినిస్టర్ గారు స్పందించి చర్య తిసుకోవాలని, గిరిజనలకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ పి. అశోకగజపతి రాజు:– గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను.

## అర్జీల సమర్పణ

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:– మేడమ్, గాంధీనగర్ ఇండస్ట్రియలే ఏరియాలో ఇఎస్ఐ డిస్పెన్సరీ ఏర్పాటు చేయాలని అక్కడ నివసిస్తున్న పారిశ్రామిక కార్మికులు తెలియపరచుకున్న విన్నపం మీకు పంపిస్తున్నాను.

(గౌ. సభాపతికి పిటిషన్‌ను సమర్పించారు)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు) :– మేడమ్, పంచాయతీరాజ్ శాఖా మంత్రి గారికి సంబంధించి ఉన్న పిటిషన్. పెదకూరపాడు, నగడపాలెం గ్రామపంచాయతీలో చేసిన మిస్ అప్రాప్రియేషన్ పైన కలక్టరు గారు 99 లో ఆర్డరు ఇచ్చినా ఇంతవరకూ ఇంప్లిమెంటేషన్ జరగలేదు. ఈ పిటిషన్‌ను మీ ద్వారా పంచాయతీ రాజ్ శాఖా మంత్రి గారికి పంపిస్తున్నాను.

(గా. సభాపతికి పిటిషన్‌ను సమర్పించారు)

శ్రీ కె. సత్యానారాయణ (సంగారెడ్డి) :– మేడమ్, మన రాష్ట్రంలో 3400 మంది కంట్రాక్ట్ లెక్చరర్లను నియమించడం జరిగింది. వారికి ఇంతవరకు జీతాలు ఇవ్వలేదు. వారిని తీసి వేస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం దీని మీద చర్యలు తీసుకుని న్యాయం చేయాలని కోరుతూ వారు ఇచ్చిన పిటిషన్‌ను మీకు పంపిస్తున్నాను.

(గా. సభాపతికి పిటిషన్‌ను సమర్పించారు)

డా. కె. లక్ష్మణ్:– మేడమ్, ప్రకాశం జిల్లా కొప్పెరపాడు విలేజ్ నేషనల్ హైవేను మరియు బరియల్ గ్రౌండ్‌ను ఆక్రమణ చేస్తున్నారని ఇచ్చిన పిటిషన్‌ను తమకు పంపుతున్నాను.

(గా. సభాపతికి పిటిషన్‌ను సమర్పించారు)

డా. జి. చిన్నా రెడ్డి (వనపర్తి) :– శ్రీ సూర్యతేజ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు , గాంధీనగర్ కుత్బుల్లాపూర్ మునిసిపాలటీలో కోటి రూపాయల వరకూ పబ్లిక్ నుంచి తీసుకుని ఇళ్లు కట్టించి ఇస్తామని ఇవ్వకుండా ఛీట్ చేశారు. వారి పిటిషన్‌ను మీకు పంపిస్తున్నాను.

(గౌ. సభాపతికి పిటిషన్‌ను సమర్పించారు)

శ్రీమతి కొండా సురేఖ (శ్యాంపేట) :– మేడమ్, మా కాన్‌స్టిట్యుయన్సీలో లాస్టియర్ బిసి రెసిడెన్షియల్ స్కూల్ స్టార్ట్ చేశారు. కాని దానిలో ఉపాధ్యాయులను నియమించ లేదు. విద్యార్థులు పరీక్షలు పాస్‌కాలేక పోతున్నారు. దీనిని పరిశీలించి వెంటనే మంత్రి గారు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతున్నాను. పిటిషన్‌ను తమకు పంపుతున్నాను.

(గౌ. సభాపతికి పిటిషన్‌ను సమర్పించారు)

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి:– మేడమ్, ఎయిడెడ్ డిగ్రీ కాలేజెస్‌లలో ఎస్‌సి, ఎస్‌టి బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాలని ఇచ్చిన పిటిషన్‌ను తమకు పంపుతున్నాను.

(గౌ. సభాపతికి పిటిషన్‌ను సమర్పించారు)

శ్రీ ఎమ్. ధర్మారావు:– మేడమ్, అమీర్‌పేట, న్యూసైన్స్ కాలేజీలో వివిధ కోర్సులకు సంబంధించి ఉన్న ఎయిడెడ్ బోధనా సిబ్బంది ఇచ్చిన పిటిషన్ మీకు పంపుతున్నాను.

(గా. సభాపతికి పిటిషన్‌ను సమర్పించారు)

శ్రీ ఎమ్. మారప్ప (ఆలూరు) :– అధ్యక్షా, ఆదోని నియోజక వర్గంలో అటవీ శాఖలో లక్షలాది రూపాయలు దుర్వినియోగం జరుగుతున్నది. దానికి సంబంధించిన పిటిషన్‌ను తమకు పంపుతున్నాను.

(గౌ. సభాపతికి పిటిషన్‌ను సమర్పించారు)

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి:– అధ్యక్షా, బషీరాబాద్‌లో కమ్మరపల్లిలో పీపుల్స్‌వార్ గ్రూప్ వారు ఒక ఇంటిని పేల్చివేసిన సందర్భంలో ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ఇవ్వలేదు. దానికి సంబంధించి ఇచ్చిన పిటిషన్ తమకు పంపుతున్నాను.

(గౌ. సభాపతికి పిటిషన్‌ను సమర్పించారు)

డా. జి. కుతూహలమ్మ (వెపంజరి):– అధ్యక్షా, పోతుపట్టు మండలంలో పిహెచ్‌సిలో 30 పడకల హాస్పిటల్‌ను అప్‌గ్రేడ్ చేస్తామని చేయలేదు. 6 ముఖ్యమంత్రులు హామీ ఇచ్చారు. కానీ అమలు జరగలేదు. ఆ హామీలు ఎన్నికలు హామీలు అని ప్రజలు అనుకుంటున్నారు. ఆ పిటిషన్‌ను తమకు పంపిస్తున్నాను.

(గౌ. సభాపతికి పిటిషన్‌ను సమర్పించారు)

శ్రీ ఆర్. శ్రీనివాస్ (మిర్యాలగూడ) :–అధ్యక్షా, నల్గొండ జిల్లాలో ఎఫ్‌సిఐ వారి బియ్యం సేకరణ నత్తనడక నడుస్తున్నది. దానికి సంబంధించిన పిటిషన్‌ను తమకు పంపుతున్నాను.

(గౌ. సభాపతికి పిటిషన్‌ను సమర్పించారు)

శ్రీ సున్నం రాజయ్య:- మేడమ్, గవర్నమెంటు జూనియర్ కాలేజీలలో పార్ట్‌టైమ్ లెక్చరర్లుగా పని చేస్తున్న వారికి రెమ్యూనరేషన్ గురించి వారు ఇచ్చుకున్న పిటిషన్ తమకు పంపుతున్నాను.

(గౌ. సభాపతికి పిటిషన్‌ను సమర్పించారు)

శ్రీ ఎస్. ఉదయభాను (జగ్గయ్యపేట) :- మేడమ్, ఎస్‌పిఎఫ్ పోలీసు నందు సెలక్టు అయిన వారిని ఇంకా ఉద్యోగాలలో నియమించలేదు. సెలక్షన్ వచ్చిన వారు ఎదురు చూస్తున్నారు. త్వరగా వారిని తీసుకోవాలని కోరుతున్నాను. ఆ పిటిషన్ తమకు పంపుతున్నాను.

( గౌ. సభాపతికి పిటిషన్‌ను సమర్పించారు)

MADAM SPEAKER: Paper included in the Agenda is deemed to have been laid.

## సభా సమక్షంలో ఉంచిన పత్రము

A copy of the 40th Annual Administration Report for 1999-2000 of A.P.State Road Transport Corporation, Hyderabad as required under Section 35(3) of the Road Transport Corporation's Act, 1950.

## ప్రభుత్వ బిల్లులు

### 1. 2001, ఎన్.టి.ఆర్. వైద్య విజ్ఞాన శాస్త్రాల విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లు

DR. S. ARUNA : Madam Speaker, I beg to move:

"That leave be granted to introduce the NTR University of Health Sciences (Amendment) Bill, 2001."

MADAM SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the NTR University of Health Sciences (Amendment) Bill, 2001."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

### 2. ఆంధ్ర ప్రదేశ్ న్యాయవాదుల సంక్షేమనిధి మరియు ఆంధ్ర ప్రదేశ్ న్యాయవాదుల గుమాస్తాల సంక్షేమ నిధి (సవరణ) బిల్లు

SRI P. CHANDRASEKHAR : Madam, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Advocates' Welfare Fund and the Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2001."

MADAM SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Advocates' Welfare Fund and the Andhra Pradesh Advocates' Clerks' Welfare Fund (Amendment) Bill, 2001."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

## 3. 2001, ఆంధ్ర ప్రదేశ్ విశ్వవిద్యాలయాల (సవరణ) బిల్లు

SRI P.ASHOK GAJAPATHI RAJU (Deputising the Minister for Higher Education): Madam, with your permission, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Universities (Amendment) Bill, 2001.

MADAM SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Universities (Amendment) Bill, 2001."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

ఉ.10.30

## 2001 - 2002 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయ పట్టిక (బడ్జెట్) గ్రాంట్లకొరకు అభ్యర్థన

అభ్యర్థన నెం . **XII** -- హోంశాఖా
అభ్యర్థన నెం . **XIII** -- జైళ్ల నిర్వహణ
అభ్యర్థన నెం . **X** -- విత్తపాలన
అభ్యర్థన నెం . **III** -- న్యాయపాలన

శ్రీ టి. దేవేందర్ గౌడ్: అధ్యక్షా అభ్యర్థన నంబర్ 12, హోం శాఖ క్రింద రు. 1228,10,21,000 కు మించని సొమ్మును ప్రభుత్వానికి మంజూరు చేయవలసిందిగా ప్రతిపాదిస్తున్నాను.

అధ్యక్షా, అభ్యర్థన నంబర్ 13 జైళ్ల నిర్వహణ క్రింద రు. 73,26,50,000 కు మించని సొమ్మును ప్రభుత్వానికి మంజూరు చేయవలసిందిగా ప్రతిపాదిస్తున్నాను.

SRI Y. RAMAKRISHNUDU: Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.2812,52,51,000/- under Demand No.X - Fiscal Administration."

SRI P. CHANDRASEKHAR:Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs.156,06,84,000/- under Demand No.III - Administration of Justice."

MADAM SPEAKER: Demands moved. Cut-Motions from Sl.No.553 to 583 are deemed to have been moved.

The House is adjourned for Tea for ten minutes.

(The House then adjourned at 10.32 A.M for Tea break)

( సభ తిరిగి ఉదయం 11 గం .05 ని.లకు సమావేశమైంది)
(గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు.)

**సభా కార్యక్రమము**

డా. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి: మేడమ్ స్పీకర్‌గారు, the other day when we discussed about IMFL issue ప్రభుత్వం, బేవరేజెస్ కార్పోరేషన్ మద్యం కంపెనీలకు అధిక ధరలు చెల్లిస్తున్నది అనే విషయం గురించి మాట్లాడుతున్నప్పుడు, స్టేట్ విజిలెన్స్ కమీషన్ రిపోర్టును మీ ముందు ఉంచాలని, మేము చెప్పిన ఆర్గ్యుమెంట్స్‌ను స్టేట్ విజిలెన్స్ కమీషన్ రిపోర్టు కొరాబరేట్ చేస్తే, సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత జ్యూడీషియల్ ఎంక్వయిరీ వేయమని చెప్పి మేము అడిగాం . మీరు ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రభుత్వం కూడ రిపోర్టు పెడతామని ఒప్పుకొంది. మేము మీ ముందు కూర్చొన్నప్పుడు కూడ జ్యూడీషియల్ ఎంక్వయిరీ వేయమని మేము అడిగాం . ప్రభుత్వం కూడ ఇన్ ప్రిన్సిపుల్ అగ్రిమెంట్‌కు వచ్చింది. వచ్చిన తరువాత, మీ ఛాంబర్స్‌లో రిపోర్టును ఫ్లోర్ లీడర్స్ ముందు ఉంచడం జరిగింది. ఆ రిపోర్టును మేము చూసిన తరువాత మేము చెప్పాం మా ఆర్గ్యుమెంట్‌కు ఆ రిపోర్టులో ఉన్న ఫైడింగ్స్ టోటల్‌గా కొరాబరేట్ అయ్యాయని. ఏ ఈశాణ్మాత్రం కూడ తేడాలేదు. నూటికి నూరుపాళ్లు కొరాబరేట్ అయిన తరువాత మళ్లీ నిన్న గాక మొన్న ప్రభుత్వం తన అధికారులను పిలిపించి మాకు కొంత ఎక్స్‌ప్లేయిన్ చేయించే ప్రయత్నం చేసింది. ఆ ఎక్స్‌ప్లేనేషన్ విన్న తరువాత జరిగిన ఇర్రెగ్యులారిటీస్ మేము అనుకొన్న మోతాదు కంటె ఎక్కువుగానే ఉన్నాయి. మేమ అసెంబ్లీలో ఎక్స్‌పోజ్ చేసిన దాని కంటె ఎక్కువుగానే ఇర్రెగ్యులారీటీస్ జరిగి నట్లుగా మాకు కనపడింది. మేము అసెంబ్లీలో చెప్పింది కేవలం ఇట్ ఈజ్ ఏ టిప్ ఆఫ్ ఐస్ బగ్. ప్రతి నెల ప్రభుత్వం అధికంగా చెల్లిస్తున్న 18 కోట్ల రూ.లు ఎక్కడకి పోతున్నదో అర్థం కావడం లేదు. బేవరేజస్ కార్పోరేషన్ లిక్కర్ కంపెనీలకు అధికంగా ధరలు చెల్లిస్తున్న విషయం తేటతెల్లమయింది. దాని వల్ల సంస్థ నష్టపోతున్నది. దాని వల్ల రాష్ట్ర ప్రభుత్వానికి రావలసిన ఆదాయం రాకుండా పోతున్నది. కాబట్టి ఈ విషయం గురించి సుప్రీంకోర్టు జడ్జి చేత ఎంక్వయిరీ చేయించవలసిన అవసరం ఎంతైనా ఉంది. We request the Hon'ble Speaker to please advise the Government to come forward with an enquiry by a Supreme Court Judge ముందుకు రమ్మనమని చెప్పడం జరుగుతున్నది.

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, ఈ విషయం గురించి శాసనసభలో 304 క్రింద చర్చించడం జరిగింది. దాని మీద చాల క్షుణ్ణంగా, చాల సేపు సభ్యులందరూ డిస్‌కస్ చేయడం జరిగింది. డిస్‌కస్ చేయడమే కాకుండా, డిస్‌కస్ చేసిన అనంతరం కూడ గౌరవ సభ్యులు రాజశేఖర్‌రెడ్డిగారు గాని, వారి పార్టీ వారు గాని మిగతా సభ్యులు గాని డిమాండ్ కూడ చేయడం జరిగింది డిమాండ్ చేసిన తరువాత మినిస్టర్‌గారు రిప్లయ్ చెపుతూ, డిమాండ్ మీద క్లారిఫై చేయడం జరిగింది. రిపోర్టు కావాలన్నారు. దానిని మీ ముందు పెడతామని చెప్పాం . దానిని తమరి సమక్షంలో ఉంచాం . మిగతా ఇన్‌ఫర్మేషన్ కావాలంటే దానిని కూడ మీ ఛాంబర్స్‌లో వారికి సమాధానం చెప్పడం జరిగింది. క్లారిఫికేషన్ ఇవ్వడం జరిగింది. మీ ముందు కూడ సభ్యులు డిమాండ్ చేశారు. గవర్నమెంట్ క్యాటగారికల్‌గా వారి డిమాండ్‌కు సమాధానం చెప్పడం జరిగింది. అంచేత లాంగ్ టైమ్ హౌజ్‌లో డిస్‌కస్ చేసిన తరువాత తిరిగి ఇప్పుడు రేయిజ్ చేయవలసిన అవసరం లేదు. అపోజిషన్ వాళ్ల ' వ్యూ' వాళ్లు చెప్పారు. గవర్నమెంట్ యొక్క 'వ్యూ ' ను గవర్నమెంట్ చెప్పింది. అంతేకాకుండా ఈ ఇష్యూ మీద 304 మొదలుపెట్టినప్పటి నుండి ఇప్పటి వరకు వచ్చిన రిపోర్టులను వారికి చూపించడం జరిగింది . ఈ ఇష్యూ మీద ఎప్పటికప్పుడు వారూ ప్రెస్ కాన్ఫరెన్స్ ద్వారా చెప్పారు. మేము కూడ ప్రెస్ కాన్ఫరెన్స్ ద్వారా చెప్పాం . ఈ హౌజ్‌లో డిస్‌కస్ చేయవలసిన ఇష్యూస్ చాల ఉన్నాయి. మనం ఇప్పటివరకు కేవలం ఒక అగ్రికల్చర్ డిమాండ్ ఒకటే పాస్ చేసుకొన్నాం . మిగతా డిమాండ్స్ చాల ఉన్నాయి. అంచేత డిస్‌కస్ చేసిన దానినే మళ్లీ మళ్లీ డిస్‌కస్ చేయడం కంటె కొత్త ఇష్యూస్‌ను డిస్‌కస్ చేసుకొంటే సభా సమయాన్ని సద్వినియోగం చేసుకొన్న వాళ్లమవుతాం . రాజశేఖర్‌రెడ్డిగారు ఇంతకు ముందు చేసిన డిమాండ్‌నే ఇప్పుడు చేస్తున్నారు. కొత్తగా ఏమి లేదు. ఈ రోజు వీవర్స్ గురించి 304 ఉంది. దాని గురించి డిస్‌కస్ చేసుకోవాలి. అంచేత మన రూల్స్ ప్రకారం, ట్రెడిషన్స్ ప్రకారం జరిగినటువంటి సంఘటన చూసినట్లయితే మళ్లీ ఈ ఇష్యూని లేవనెత్తవలసిన అవసరం లేదు.
ఉ.11.10

డా వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి :- అధ్యక్షా, మేము చర్చ చేయాలని ఏమాత్రం అడగడం లేదు. సమయం వృధాచేయాలనే ఉద్దేశ్యం మాకు లేదు. మేమల్లా అడిగేది after getting convinced that ప్రతి నెలా కనీసం రూ.18 కోట్లు బివరేజస్ కార్పొరేషన్‌కు అదనంగా పే చేస్తున్నాము అన్న తరువాత కన్విన్స్ అయిన తరువాత, గవర్నమెంట్ ఆర్గ్యూమెంట్స్ చెప్పింది. మేము మా ఆర్గ్యూమెంట్స్ చెప్పాము. వారి ఆర్గ్యూమెంట్స్ కూడా తమరు విన్నారు. పూర్తిగా విన్న తరువాత ప్రతి నెలా రూ. 18 కోట్లు ప్రభుత్వానికి రావలసిన ధనం లేకపోతే, కన్స్యూమర్స్‌కి సంబంధించిన ధనం ఎక్కడికి పోతున్నదో మాకు తెలియదు. దానిని తెలుపవలసిన బాధ్యత ప్రభుత్వానికి వున్నదా లేదా? తెలుసుకోవలసిన బాధ్యత రాష్ట్ర ప్రజలకు వుందా లేదా? అది తెలియజేయడం కోసం కమీషన్ ఆఫ్ ఎంక్వయిరీ యాక్ట్ చట్టం క్రింద సుప్రీం కోర్ట్ జడ్జితో ఎంక్వయిరీ చేయించమని అడుగుతున్నాము. ఇంతకంటే మేము ఏ చర్చా అడగడం లేదు. దయచేసి చర్చ సమస్యకాదు. Let them come with a categorical answer.

శ్రీ వై.రామకృష్ణుడు :- అధ్యక్షా, నేను ఇందాక చెప్పాను. చాలా క్యాటగారికల్‌గా గవర్నమెంట్ రిప్లై యివ్వడం జరిగింది. అందుచేత యిప్పుడు ఏ ఇష్యూమీద అయినా కోర్టులో డిస్కషనుకు రావడం తప్పులేదు. ఆల్ రెడీ మనం డిస్కషన్ చేశాము. అందులోని మెరిట్స్, డీమెరిట్స్ చూశాము. ఈ రోజు వున్న స్టేజ్‌లో యిప్పుడు వారు పెట్టిన ఎలిగేషన్ గవర్నమెంట్ అవలంభించడం లేదు. ఈ ఇష్యూ అంతా హై కోర్ట్‌లో డివిజన్ బెంచ్ ముందు వుంది. అలా వుండగా మళ్లీ మనం ఎంక్వయిరీ వేయడం సబ్ జుడీస్ అవుతుంది. ఈ కేసుకు సంబంధించిన వివరాలు అన్నీ హైకోర్టులో పెండింగులో వున్నాయో , హైకోర్ట్ జడ్జిమెంట్ రాకుండా, ఈ సందర్భంలో వాటిని యిక్కడకి తెచ్చి మళ్లీ ఇంకో ఎంక్వయిరీ వేయడం మంచిది కాదు. ఇంతకు ముందు అనేక జడ్జిమెంట్స్ వున్నాయి. కోర్ట్ ఆఫ్ లా లో పెండింగులో వున్నటువంటి కేసులు ఎన్ని వున్నాయో వాటికి సంబంధించినంతవరకూ ఎంక్వయిరీ కమీషన్‌లు వేయవలసిన అవసరం లేదని చెపుతున్నాను. ఇంతకు ముందు జడ్జిమెంట్స్

వున్నాయి, కావాలంటే కోట్ చేయడానికి అభ్యంతరం లేదు. అందువల్ల మనం ఒక ఇష్యూ మీద ఒక కంక్లూషన్‌కు వచ్చాము. వాళ్లు శాటిస్‌ఫై అయ్యారా లేదాన్నది డిఫరెంట్. ఎందుకంటే మేము సాటిస్‌ఫై కాలేదు. హౌస్‌ని స్టాల్ చేయడం మంచిది కాదు. జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేస్తారా లేదాని పట్టు పట్టడం మంచిది కాదు. The Government has categorically said that there is no need to appoint a Commission of Enquiry in this issue. చాలా స్పష్టంగా వుంది. Because it is already pending in the court of law. The court of law will take its own course, it will give its decision. We will abide by the decision given by the court of law. కనుక ఎంక్వయిరీ వేయమని హౌస్ ను స్టాల్ చేయడం మంచిది కాదు.

డా ఎమ్.వి.మైసురా రెడ్డి :– స్పీకర్ మేడమ్, మీ దృష్టికి తెచ్చేదేమంటే, మంత్రి గారు చెప్పారు. డిస్కషను జరిగిందని వాస్తవాన్ని ఒప్పుకున్నారు . కానీ డిస్కషన్‌లో మేము ఒకే పాయింట్ అడిగాము. మీరు రికార్డులను పరిశీలించినట్లయితే , మేము అడిగిన విషయం తెలుస్తుంది. అది ఏమిటంటే మంత్రి గారు సమాధానం చెపుతూ క్షుణ్ణంగా చెప్పిన తరువాత కూడా మేము ఏ వాదన చేస్తున్నామో విజిలెన్స్ డిపార్ట్‌మెంట్ వాళ్లు ఎంక్వయిరీ చేసి ఒక రిపోర్ట్ యిచ్చారు. మేము చేసిన వాదనను కోర్ట్ సమర్థించితే, మేము సుప్రీం కోర్ జడ్జితో విచారణ చేయించాలని మంత్రి గారిని అడిగాము. తరువాత మంత్రి గారు మా ఇష్టానికి వదలి పెట్టారు. మీరు రికార్డుల పరిశీలించండి.

కావాలంటే హౌస్‌ను అడ్జర్న్ చేసి రికార్డులు పరిశీలించండి. అప్పుడు మీకు ఆ విషయం అవగతమవుతుంది . మేము డిస్కషను చేయాలని అనుకోవడం లేదు. మంత్రి గారు పత్రికలకు యిచ్చిన నోట్‌లోను, మీ ఛాంబర్‌లో అధికారులతో సంభాషణ జరిగిన విషయాలతో యిక్కడ వున్న మద్యం ప్రొక్యూర్‌మెంట్ ప్రైస్ ఎక్కువ అనిచెప్పి అంగీకరించారు. దానికి మళ్లీ పోవలసిన అవసరం లేదు. ఎక్కువ పే చేసింది ఐ.ఎమ్.ఎఫ్.ఎల్ లిక్కర్స్‌కు. ఐఎమ్ఎఫ్ఎల్ మాన్‌ఫ్యాక్చరర్స్ రాజకీయ నాయకులకు, అధికారులకు ఎవరికి ముడుపులు యిచ్చారు అన్నది మా వాదన. దానిపై ఎంక్వయిరీ తేలాలంటే కమీషన్ ఆఫ్ ఎంక్వయిరీస్ యాక్ట్ క్రింద సుప్రీం కోర్ట్ జడ్జిమెంట్ కావాలని మా డిమాండు. మంత్రి గారు కంటెంప్ట్ అవుతుంది అన్నారు. లేక పోయినా జడ్జిమెంటులు వున్నాయన్నారు. ఒక కేసు ఏదైతే వుందో ఆ కేసు కోర్టులో వున్నప్పుడు మళ్లీ మనం కమిషన్ ఆఫ్ ఎంక్వయిరీస్ యాక్ట్ క్రింద ఒకరిని నియమించడానికి లేదని అంటున్నారు. కానీ అలా లేదని అంటున్నాను. I want to bring to your notice that it is not correct. ఇది సత్య దూరం. దీనిని మీ దృష్టికి తేవాలని చెప్పడం జరుగుతోంది. The Commission of Inquiry Act, 1952 పిఎల్. మాలిక్ రివ్యూ రాస్తూ దీనిలో కొన్ని జడ్జిమెంట్స్ యిచ్చారు. వాటిని మీ దృష్టికి తెస్తున్నాను.

In the case of Jagannadha Rao vs. State of Orissa, the appellant has challenged the Notification issued under Section 3 of the Commission of Inquiry Act, appointing Commission of Inquiry to enquire into certain allegations against persons who had held the offices of Chief Minister and Ministers in Orissa. An argument was advanced in that case that one of the items of the charges, which were to be enquired into by the Commission, was the subject matter of an appeal pending in the High Court. As told by the Minister the questions arose regarding setting up of Commission of Inquiry by the State Government or the continuation of the enquiry by the Commission would be tantamount to the contempt of court. This court held that the above acts would not constitute contempt of court and observed that it was pointed by this court in Ramakrishna Dalmia Vs. Justice S.R.Tendulkar that the enquiry cannot be looked upon as a judicial enquiry and order ultimately passed cannot be enforced proprio vigore.

The enquiry and the investigation by the Commission do not therefore amount to usurpation of the function of the courts of law. Therefore, amount to usurpation of functions of courts of law. This probe for the trial by the courts of law and the Commission of Enquiry is altogether different. In any case, it cannot be said that the Commission of Enquiry would be liable for the contempt of court, if it proceeds to enquire into the matters referred to it by the Government's notification.

In appointing a Commission of Inquiry under Section 3 and in making enquiry contemplated by the notification, the Commission is performing its statutory duty. We have already held that in appointing Commission of Enquiry, the Government was acting bonafide. It is therefore, not possible to accept the argument of the appellant that setting up of the Commission of Inquiry by the State Government or the continuance of enquiry by the Commission so constituted would tantamount to contempt of court. ఇంకోటి కూడా వుంది. This fact was also laid down in Shambunath vs. Kedar Prasad. సభలో సంప్రదాయం వుంది. దేశంలో సాంప్రదాయాలు వున్నాయి. కానీ కొన్ని కేసులు కోర్టులో వున్నప్పుడు కమిషన్ వేసిన కేసులు మీకు ఉదహరిస్తాను.

అధ్యక్షా, రాజీవ్ గాంధీ హత్య కేసులో సిబిఐ స్పెషల్ కోర్టులో వున్నప్పుడు కమిషన్ వేశారు. తరువాత స్టెయిన్స్ కేసులో బీహారులో జరిగిన కేసు కోర్టులో పెండింగు వున్నప్పుడు కమిషన్ వేశారు. అలాగే బొంబాయ్‌లో మతకలహాలు, అల్లరులు జరిగినప్పుడు కోర్టులో కేసులు ఎన్నో పెండింగులో వున్నప్పుడు శ్రీకృష్ణయ్య కమిషన్ వేశారు. Letter of Indent హైకోర్టులో కేసులు పెండింగులో వున్నప్పుడు కూడా వై.వి.ఆంజనేయులు కమిషన్ వేసి మద్యానికి సంబంధించి కొన్ని లైసెన్సులు ఇండస్ట్రీస్‌కు ఇష్యూ చేశారు. అది తప్పని పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్ కేసు పెండింగులో వుండగానే యిక్కడ వై.వి. ఆంజనేయులు గారి కమిషనును వేశారు. అది మీ దృష్టికి వచ్చింది. మీరు అప్పుడు మంత్రిగా వున్నారు. కోర్టులో పెండింగు వున్నా కమిషన్ ఆఫ్ ది ఎంక్వయిరీ యాక్ట్ క్రింద సెక్షన్ –3 క్రింద చేయడం తప్పు కాదని చెప్పడానికి లాట్ ఆఫ్ జడ్జిమెంట్స్ వున్నాయి . సంప్రదాయాలు వున్నాయి కాబట్టి ఈ రాష్ట్రం ప్రభుత్వం కూడా ఒప్పుకున్నది. ఏమంటే ఐఎమ్ఎఫ్ఎల్ లో మానిఫెక్చరర్స్‌కు యిస్తున్న ప్రొక్యూర్‌మెంట్ ప్రైస్ ఎక్కువని ఒప్పుకున్నారు. తరువాత ఇష్యూ ప్రైస్ సమానమని ఒప్పుకున్నారు.
ఉ. 11.20

రీటె యిల్ ప్రైస్ ఈరోజు చాలా ఎక్కువగా ఉంది . ఈ మద్యపాన ప్రియులయినా, ఎంత తాగుబోతులయినా, వారిమీద భారం పడడం వలన అధికధరలకు మద్యం అమ్మడంవలన ఒకచోట సిండికేట్ పెట్టుకుని తన్నుకుంటున్నారు . మరొకవైపు ఏపిబిసిఎల్ వారు తన్నుకుంటునారు . ఈ ప్రశ్న బయటకు రావాలంటే ఎంక్వయిరి జరపాల్సిన అవసరం ఉంది . అలాగే ప్రొక్యూర్‌మెంట్ రేటు ఎక్కువగా ఉందని ప్రభుత్వం ఒప్పుకున్న తరువాతనే కమీషన్ ఆఫ్ ఎంక్వయిరీకి అడుగుతున్నాము . విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్ ఒప్పుకుంది . కోర్టులో కేసు ఏదన్నా పెండింగులో వున్నా దానికి అతరువాత వస్తాను . కాబట్టి మంత్రిగారు కమీషన్ ఆఫ్ ఎంక్వయిరీ యాక్ట్ సెక్షన్ 3 క్రింద ఖచ్చితంగా వేసేదానికి ప్రభుత్వానికి హక్కు ఉంది కాబట్టి ప్రభుత్వానికి తమరు డైరెక్షన్ ఇచ్చి సుప్రీంకోర్టు జడ్జిని వేయమనండి, వారి నిజాయితీ, పారదర్శకత పదిమందికీ తెలియాల్సిన అవసరం ఉంది . రాజకీయనాయకులకు అందిన ముడుపుల విషయం కూడా తేలుతుంది .

శ్రీ వై. రామకృష్ణుడు : గౌరవసభ్యులు కొన్ని కేసులు చెబుతూ, కంటెమ్ట్ ఆఫ్ కోర్టు అని చెప్పారు . ఈ కేసులో పర్టిక్యులర్‌గా చూస్తే I will also quote certain cases. గవర్నమెంట్‌కు లాస్ వస్తుందనే ఉద్దేశ్యంతో ఒక డెసిషన్ తీసుకోవడం జరిగింది . ఇందులో అవతల ఎఫెక్టెడ్ పార్టీ కోర్టుకు వెళ్లారు . హైకోర్టు దీనిని పిటీషనర్‌కు ఫేవర్‌గా డిస్పోజ్ చేశారు . చేసిన తరువాత మళ్లీ గవర్నమెంట్ డివిజన్ బెంచికి అపీల్ చేయడం జరిగింది . ఇది పెండింగ్‌లో లేదు . కంటెమ్ట్ ఆఫ్ కోర్టుకు దీనికి సంబంధం లేదు . ఏదయితే కేసు ఇప్పటివరకు డిస్పోజ్ చేయలేదో , కోర్టు ఎగ్జామిన్ చేయలేదో దానికి ఆల్‌రడి ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది . ఆ ఆర్డరు గవర్నమెంట్‌కు ఫేవర్‌గా లేదనే ఉద్దేశ్యంతో గవర్నమెంట్ అపీల్‌కు వెళ్లింది . అదేవిధంగా గౌరవసభ్యులు ఏదయితే చెప్పారో వారు చెప్పింది కంటెమ్ట్ ఆఫ్ కోర్టుకు వర్తించదు . 79 లో ఒక జడ్జిమెంట్ ఇవ్వడం జరిగింది . ఏ ఐ ఆర్ , 1979 కలకత్తా, పేజి 114 " In Matters disposed off by the legal proceedings, the Government cannot appoint a Commission for a

matter in respect of which the legal proceedings have already been taken and disposed off such matter is not a matter of public importance." దీంట్లో చాలా క్లియర్‌గా కంటెమ్ట్ కేసు క్రింద ఒరిస్సా కేసు ఏదయితే చెప్పారో 1969, 1972 లలో డిస్కషన్ అయిన తరువాత 79 లో ఇటువంటి కేసు వెళ్లినప్పుడు కలకత్తా హైకోర్టు చాలా సుస్పష్టంగా చెప్పింది . ఒక కేసు కోర్టాఫ్ లా డిస్పోజ్ చేస్తే అటువంటి కేసుకు కమీషన్ వేయాల్సిన అవసరం లేదు . ఈ తీర్పుకు సంబంధించిన ప్రొసీజర్ చూచినపుడు 1971 లో కూడా చెప్పడం జరిగింది . మనం ప్రొసీజర్ చూశాము, అంతా డిస్కషన్ అయి మీ వ్యూస్ చెప్పారు . గవర్నమెంట్ వ్యూస్ క్యాటగరికల్‌గా చెప్పాము . ఇందులో ఎంక్వయిరీ వేయాల్సిన అవసరం లేదు . The Government has already taken action, the Government has gone on appeal after the matter was disposed off by the single bench. సింగిల్‌బెంచి తీర్పు గవర్నమెంట్‌కు ఫేవరబుల్‌గా లేదనే ఉద్దేశ్యంతో మళ్లీ అపీల్‌కు వెళ్లాము . It is before the court of law ie., division bench of the High Court which is a higher authority. Let it examine. Here, we have to examine two issues. The court of law is a judicial body. మనం కమీషన్ ఆఫ్ ఎంక్వయిరీ వేసినా అది కేవలం రికమండేషన్ చేయడానికి వీలుంటుంది . దానికి ప్రభుత్వం బౌండ్ కావలసిన అవసరం లేదు . హైకోర్టు డైరెక్షన్ ఇస్తే that is binding on the Government. ఈ కేసు పెండింగ్ ఉంది కాబట్టి దీనిపై వేరే ఎంక్వయిరీ వేయాల్సిన అవసరం లేదు . వేయాల్సిన అవసరం లేదని గవర్నమెంట్ చాలా క్యాటగరికల్‌గా చెప్పింది, హౌస్ సమయం దీనిగురించి వృధా చేయకుండా వీవర్స్ ఇస్యూలున్నాయి ఇంకా వేరే ఉన్నాయి, వాటిని గురించి డిస్కస్ చేద్దామని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను .

డా . ఎం వి మైసూరా రెడ్డి : మంత్రిగారు సభను తప్పుదోవ పట్టిస్తున్నారు . ఈ రెండు కేసులు ఒకసారి ఆలోచన చేయమనండి నేను కంటెమ్ట్ ఆఫ్ కోర్టు కాదని చెబుతున్నాను . కాదని అంటున్నారు . అయినా కోర్టులో ఉండే సమస్య వేరు . మన ముందున్న సమస్య వేరు . ఈ విషయానికి కూడా ముందే వస్తారని చెబుతున్నాను . ఇక్కడ ఉన్న కేసు ఒకసారి పరిశీలించండి . సింగిల్ బెంచికి ఒక రిట్ పిటీషన్ మాకు ఇస్తున్న రేట్లకే ఇవ్వాలని వేశారు . అయితే ఇంతకుముందున్న పిటీషన్ పరిశీలించండి . పిటీషనర్ మెక్‌డెవెల్ కంపెనీ, పెరల్ డిస్టిలరీస్, బాలజీ డిస్టిలరీస్ ఈ మూడు కూడా యు . బి గ్రూపునకు సంబంధించినవే . రెస్పాండెంట్స్ ఆంధ్రప్రదేశ ప్రభుత్వం ప్రిన్సిపల్ సెక్రటరీ వస్తారు, కావాలంటే బ్రివరేజ్ కార్పొరేషన్, కమీషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ ఈ ఎఫిడవిట్ మీదగ్గర ఉండి ఉంటుంది . నా దగ్గర కూడా ఉంది . కోర్టు ఆర్డరు రిట్ పిటీషనర్‌కు ఫేవర్‌గా వచ్చింది . వచ్చిన తరువాత ప్రభుత్వం అపీల్‌కు వెళ్లింది . ఆ అపీల్‌ను రాష్ట్రప్రభుత్వాన్ని ఒకసారి వెరిఫై చేసుకోమనండి . బ్రివరేజ్ కార్పొరేషన్ వెర్సెస్ మెక్ డెవెల్ కంపెనీ, పెరల్ డిస్టిలరీస్, బాలాజీ గ్రూపు, ఇదంతా ఒక గ్రూపుకు సంబంధించిన సమస్య . రేటుకు సంబంధించిన సమస్య . గ్రూపుకు సంబంధించి జడ్జిమెంటు చేశారు . మాకు పాతరేటు ప్రకారం .......

SRI Y.RAMAKRISHNUDU: As long as he confines to the technical problem, we have no objection. If the Hon'ble Speaker permits him to raise the subject matter then we have got a point of order. వారు టెక్నికాలిటీ గురించి చెప్పేది ఒ . కె . మాకు అభ్యంతరం లేదు . సబ్జక్టు మ్యాటర్‌లోకి వెళ్లకుండా ఉంటే బాగుంటుందని నా ఉద్దేశ్యం . తమరు అనుమతించిన తరువాత సబ్జక్టు మ్యాటర్‌లోకి వెళితే మాకు అభ్యంతరం లేదు .

డా . ఎం వి మైసూరా రెడ్డి : అధ్యక్షా, జస్టిస్ రఘురాం గారు జడ్జిమెంటును సస్పెండ్ చేశారు . దానిమీద మాకు ఇసున్న పాతరేటు ఇవ్వాలని అపీల్ చేసుకున్నారు . పాయింట్‌ను చెప్పకుండా ఏమి చెప్పమంటారు ? నేను మెరిట్స్, డీమెరిట్స్‌లోకి వెళితే తప్పవుతుంది . మేము ఇవ్వలేమని రఘురాంగారి జడ్జిమెంటు మీద అపీల్ చేసుకున్నారు . ఆ గ్రూపుకు సంబంధించిన, రేటుకు సంబంధించిన సమస్య పెండింగ్ ఉంది . బ్రివరేజ్ కార్పొరేషన్‌కు సంబంధించిన అన్ని కంపెనిలకు ప్రొక్యూర్‌మెంట్ ప్రైస్ ఎక్కువ ఇస్తున్నారు . దీనిపైన షేర్ పోతున్నది . ఎ, బి క్యాటగరీ మధ్యానికి 10

శాతం ఎక్సైజ్ డ్యూటీ తగ్గించిన తరువాత తమిళనాడు ప్రొక్యూర్‌మెంట్ కంటే మనది ఎక్కువ ఉంది. మొత్తం ఏబి క్యాటగరీ మద్యం సప్లయి చేస్తున్న కంపెనీలకు ప్రొక్యూర్‌మెంటు ఎక్కువ ఇస్తున్నారు. 1997 లో ఎక్సయజ్ డ్యూటీ 10 శాతం తగ్గించిన తరువాత కూడా ప్రొక్యూర్‌మెంటు రేటు ఎక్కువ ఉంది. దీనివలన కంపెనీలకు లాభాలు ఎక్కువ వచ్చాయి. దాంట్లో నుండి రాజకీయనాయకులకు, అధికార యంత్రాగానికి ముడుపులు ముట్టింది కాబట్టి ఎంక్వయిరీ వేయాలని కోరుతున్నాను. నిజ నిర్ధారణ జరగాలి కాబట్టి .....

( అంతరాయం )

beyond doubt మీదగ్గర జరిగిన చర్చలలో గానీ, శాసనసభలో జరిగిన చర్చలలో గానీ ప్రభుత్వం ఇచ్చిన నోటు లో గానీ ప్రొక్యూర్‌మెంటు రేటు ఎక్కువ ఉందని ఒప్పుకున్నారు. 10 శాతం ఎక్సయజ్ డ్యూటీ తగ్గించిన తరువాత కూడా .... ముడుపులు అందాయి. హైకోర్టులో రిట్ పిటీషన్ పెండింగ్‌లో ఉంది. దీనిమీద ఎంక్వయిరి కమీషన్ యాక్ట్ మీద జడ్జిని అపాయింట్ చేయడానికి ఎటువంటి అభ్యంతరం లేదు. గవర్నమెంట్ నిజాయితీ, పారదర్శకత నిరూపించుకోవాలంటే కమీషన్ ఆఫ్ ఎంక్వయిరీ జరిపించండి. ప్రస్తుతం హైకోర్టులో వున రిట్ పిటీషన్ ఏ ఎంక్వయిరీ వేసేదానికి ఎటువంటి అడ్డంకి కానే కాదు కాదు అని చెబుతున్నాను.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, నేను మిస్‌లీడ్ చేయడం కాదు. గౌరవసభ్యులు చాలా క్లియర్‌గా హౌస్‌ను, ప్రజలను మిస్‌లీడ్ చేస్తున్నారు. హైకోర్టులో ఆల్‌రడి అపీల్ ఉంది. గవర్నమెంట్ అపీల్ చేశారు. ఇది కాకుండా పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్ పెండింగ్ ఉంది. ఇందులో కూడా సేమ్ ఇస్యూ రెయిజ్ చేశారు -same issue of paying more price to the distilleries. మొత్తం పి ఐ ఎల్ petition ఉంది. కావాలంటే తమకు పంపుతాను.
ఉ.11.30

అందుచేత హైకోర్టులో పెండింగ్‌లో వుంది. మీరు ఒక్కసారి మెయిజ్ పార్లమెంటరీ ప్రాక్టీసెస్ చూస్తే, అందులో కూడా క్యాటగారికల్‌గా చెప్పడం జరిగింది. దిసీజ్ మెయిజ్ పార్లమెంటరీ ప్రాక్టీసెస్, పేజ్–326 - Matters awaiting judicial decision - It says, 'The House has resolved that no matter awaiting or under adjudication by a court of law should be brought before it by a motion or otherwise.' This rule may be waived at the discretion of the Chair. అందుచేత మెయిజ్ పార్లమెంటరీ ప్రాక్టీసెస్‌లో ....

DR. M.V.MYSOORA REDDY: You are telling about sub judice.

SRI Y. RAMAKRISHNUDU: Yes. I am telling about sub judice.

DR. M.V.MYSOORA REDDY: When we had already discussed,where is the question of attracting the point of sub judice. మినిస్టర్ గారూ, స్పీకర్ గారు పర్మిట్ చేసారు.

SRI Y. RAMAKRISHNUDU: I have told in the beignning itself. ఏదైనా మేటర్ డిస్కస్ చేసుకోడానికి మనకు ఛాన్స్ వుంది. మనకు ప్రిసిడెంట్స్, ట్రెడిషన్స్ అలౌ చేస్తున్నాయి. కాని, మనం ఒక కన్‌క్లూజన్ కావాలనుకున్నపుడు, మెరిట్స్, డీ–మెరిట్స్‌లోకి వెళ్లాలనుకున్నపుడు, అలా వెళ్లకూడదని చాలా సుస్పష్టంగా చెబుతోంది. మన పార్లమెంట్ కాని, మన హౌజ్ కాని, హౌజ్ ఆఫ్ కామన్స్‌లో వుండే ప్రాక్టీసెస్‌ను ఫాలో అవుతాము. దీంట్లో కూడా చాలా సుస్పష్టంగా చెప్పడం జరిగింది. కౌల్ అండ్ షగ్దర్‌లో కూడా నాలుగైదు పేజీలు సబ్ జుడిస్ మీదనే వుంది, బహుషా, మైసూరా రెడ్డిగారికి కూడా తెలుసు. అదే కాకుండా, I would like to quote May's Parliamentary Practices also. 'The House has resolved that no

matter awaiting or under adjudication by court of law should be brought before it either on motion or otherwise.' అందుచేత ఇటువంటి ఇస్యూస్ వచ్చినపుడు స్పీకర్‌గారు ఒకవేళ రూల్ అవుట్ చేయాలనుకుంటే, వారు రూల్ అవుట్ చేయవచ్చు. కాని మనకు వున్న సిస్టమ్ ప్రకారం, ఎప్పుడైతే ఒక ఇస్యూ కోర్టులో పెండింగ్‌లో వుందో, అది సబ్ జుడిస్ అవుతుంది. ఇక్కడ రెండు కేసులు పెండింగ్‌లో వున్నాయి. ఒకటి డివిజన్ బెంచ్ ముందు గవర్నమెంట్ వేసిన అపీల్ వుంది, రెండోది, పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్ వుంది. ఈ రెండూ ఎడ్జుడికేషన్ కోసం ఎవెయిట్ చేస్తున్నాము. ఆ జడ్జిమెంట్ ఏమొస్తుందో చూడాలి. జడ్జిమెంట్ చూడకుండా కమిషన్స్ వేసుకుంటూ పోతే, పారలెల్‌గా మనం ఎంక్వైరీ చేస్తే అది పద్ధతి కాదు. మీరు కావాలంటే థర్డ్ పార్టీగా ఇంప్లీడ్ చేసుకునే అవకాశం వుంది. ఆ రకంగా మీరు చేసుకుని, మీకు కావలసిన రెమిడీను మీరు కోర్టులోనే సాధించుకోడానికి అవకాశం వుంది.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : స్పీకర్ మేడమ్, ...

మేడమ్ స్పీకర్ : మీరు సుప్రీం కోర్టు జడ్జిచేత ఎంక్వైరీ కావాలని అడుగుతున్నారు. Government is not prepared. There ends the matter.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : మంత్రిగారు అభ్యంతరాలు వున్నట్లు చెబుతున్నారు. సబ్ జుడిస్ అని, మోషన్ తీసుకురావద్దని అన్నారు. కాని మీరు ఆల్‌రెడీ అలా చేసారు. ఎందుకంటే, Freedom of speech is the primary right where the rule of sub judice is self-imposed. ఆల్‌రెడీ మీరు దయతో అంగీకరించారు, చర్చ అయిపోయింది. ఆయన చెప్పిన మెయిజ్ పార్లమెంటరీ ప్రాక్టీసెస్ మోషన్‌కు సంబంధించింది, శాసన సభకు సంబంధించింది, ఆ మేటర్ అయిపోయింది. మీ ఛాంబర్‌లో డిస్కస్ చేసాము, ఆ అభ్యంతరం ఓవర్ రూల్ చేయవలసింది. కాకపోతే పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్ గురించి చెప్పారు. అఫిడవిట్ చూడమనండి. మంత్రిగారిని 'ప్లీ' ఏముందో చూడమని చెప్పండి. ప్రభుత్వం ముందుకు రావాలి కాని, ప్రతిపక్ష సభ్యులను పట్టుకుని, అన్ని రికార్డులను తెమ్మంటే ఇక ప్రభుత్వం ఎందుకండి? నేనే ముఖ్యమంత్రిని అయి కూర్చుంటాను.

(సభలో నవ్వులు)

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, మైసూరా రెడ్డిగారి కల నాకు తెలియదు కాని, గవర్నమెంట్ నుంచి రికార్డులను ఎట్లా తెచ్చుకోవాలో ఆయనకు బాగా తెలుసు. మా దగ్గరకు రాక ముందు ఆయన ఒక ఛాలెంజ్ చేసారు. ' మీరు రికార్డులు పెట్టలేకపోతే నేనే పెడతాను, నా దగ్గర రిపోర్ట్ వుందని' అన్నారు. అందుచేత రికార్డులు ఎట్లా తెచ్చుకోవాలో, పేపర్స్ ఎట్లా తెచ్చుకోవాలో మైసూరా రెడ్డిగారికి బాగా అనుభవం వుంది. ఆ అనుభవంతో ఆయన తెచ్చుకోవచ్చు. లేకపోతే ఆ కాపీ మా దగ్గర వుంది, కావాలంటే మీరు చూసుకోవచ్చు. ఇక్కడ గవర్నమెంట్ పాయింట్ ఒక్కటే. రూల్స్ కూడా చూస్తే, పేజ్ 121లో, రూల్ 286లో చాలా క్లియర్‌గా వుంది. Subject to the provision of sub-rule (3) of Rule 283, the reply of the Mover of the original Resolution shall in particular case conclude the debate. అందుచేత డిస్కషన్ అయి, ఒకసారి మొత్తం రిప్లయ్ వచ్చిన తరువాత, ఎవరు మూవ్ చేసారో వారికి క్లారిఫికేషన్స్ అయిన తరువాత, ఆ డిబేట్ అంతటితో క్లోజ్ అయిపోయింది. Therefore, either debate or any clarification or any demand cannot be re-opened on the Floor of the House again.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : నేను అడిగిన దానికి మంత్రిగారు సమాధానం చెప్పలేదు. చాలాసార్లు ఇక్కడ డిబేట్ చేసిన సభా సాంప్రదాయాలున్నాయి. ఇక్కడ డిస్కస్ చేసిన తరువాత, స్పీకర్ ఛాంబర్స్‌లో ఫైల్స్ పెట్టిన తరువాత, చూసి వచ్చి ఈ

హౌజ్‌లోనే రెయిజ్ చేసిన సంఘటనలు గతంలో చాలా వున్నాయి, నేను ఆ వివరాలలోకి పోవడం లేదు. పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్‌లో ఏముంది? 1998-99లో, అప్‌టు జూలై 1999 వరకు రు.249.00 కోట్ల వరకు..... నేను ప్లీ చదువుతున్నాను జడ్జిమెంట్‌లోకి కాని, డిస్కషన్‌లోకి కాని పోవడంలేదు -- ఆయన అఫిడవిట్ అడిగాడు కాబట్టి అందులో ఏమి వుండేది చూస్తేనే కదా, కోర్టులో పెండింగ్ వున్న దాని గురించా, లేకపోతే మేము అడిగేది ఏమిటి అనేది ఆయనకు తెలిసేది?

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా, రూల్ 286 క్రింద క్లోజ్ అవుతుంది అంటే, అది ఇన్‌క్లూడింగ్ డిమాండ్. డిస్కషన్ ఎప్పుడు క్లోజ్ అవుతుంది? తమరి దగ్గర ఫైల్స్ పెట్టారు. వారు ఫైల్స్ చూసుకున్నారు. మేము రిపోర్ట్ పెడతామని అన్నాము. కాని ఒక రిపోర్టే పెట్టలేదు, వారడిగిన అన్ని వివరాలనూ మీ సమక్షంలో పెట్టడం జరిగింది. వేరే ఫైల్స్ కూడా వారికి చూపించడం జరిగింది. అన్నీ చూసారు, ప్రెస్‌కు కూడా చూపించాము. వారు అడిగింది ఒక రిపోర్టే అయినప్పటికీ కూడా మినిస్టర్‌గారు దానికి రిలవెంట్ పేపర్స్ అన్నీ కూడా చూపించడం జరిగింది. ఫర్దర్‌గా దీని మీద ఆలోచించవలసిన అవసరం లేదు, దీని మీద ఎంక్వైరీ కూడా అవసరం లేదు. రెండు కేసులు ఈ విషయంలో హైకోర్టులో పెండింగ్‌లో వున్నాయి.

డా. ఎం.వి.మైసూరా రెడ్డి : మేడమ్ స్పీకర్, ఆయన నన్ను మధ్యలో ఇంటరప్ట్ చేసారు. పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్ 1997-98, 1998-99 సంవత్సరాలలో 1999 వరకు వుంది. 2(7) క్లాజ్ కోట్ చేసి, రు.249.00 కోట్లు వారి దగ్గర నుంచి రికవర్ చేయాలనేదాని గురించి. మా దగ్గర వుండేది, అంతకు ముందు జరిగినవి, తరువాత ఇప్పుడు 2001 సంవత్సరానికి ఎ,బి,సి,డి, క్లాసిఫికేషన్స్ మీద, తరువాత ఎ.పి.ఎక్సైజ్ డ్యూటీ 10% తగ్గించినా అదే ప్రొక్యూర్‌మెంట్ ఇస్తున్నారని, ఆ మాదిరిగా ఇచ్చిన కన్‌సెషన్స్ వల్ల ఐ.ఎం.ఎఫ్.ఎల్. మాన్యుఫేక్చరర్స్‌కు మేలు జరిగిందని, ఆ డబ్బు అధికారులకు, రాజకీయ నాయకులకు పోతోందని, మద్యపాన ప్రియులు నడ్డి విరగగొట్టుకుంటున్నారని, రిటెయిల్ ప్రైస్ ఎక్కువగా వుంది, ఇష్యూ ప్రైస్ కూడా ఈక్వల్‌గా వుంది, రాష్ట్ర ఆదాయానికి గండి పడుతోందని మేము అడుగుతున్నాము.

పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్ మీద లిమిటెడ్ పార్టీ వుంది కాబట్టి హోల్ గామెట్ చూస్తే అది సబ్ జుడిస్ కాదు. మీరు ఒకసారి కౌల్ అండ్ షఖ్దర్ కూడా చూడండి. పేజ్ నెం.1069. The rule of sub judice applies only with regards the specific issues before the Court. The entire matter of the matter is not precluded. ఒక్క ఇష్యూ గురించి అయితే సరే, ఎంటైర్ గామెట్ ఎప్పుడూ సబ్ జుడిస్ కాదు. గతంలో కూడా రూల్స్ ప్రకారం, సభా సాంప్రదాయాల ప్రకారమే శాసన సభలో డిస్కస్ చెసిన తరువాత, స్పీకర్ ఛాంబర్‌లోకి వెళ్లి ఫైల్స్ చూసి వచ్చిన తరువాత ఇక్కడ అదే ఇష్యూని రెయిజ్ చేసారు. తమరికి గుర్తు వుండే వుంటుంది.

ఉ.11.40

అటువంటివి ఎన్నోమార్లు ఈ శాసనసభలోజరిగాయి. ఇన్‌కంక్లుజివ్ క్రిందకు వస్తుంది. శాసనసభలోగానీ, తమ వద్దగానీ చర్చల్లో కంటిన్యూటి ఉంటుంది. కాకపోతే సెలవులు ఏవో వచ్చాయి. నిన్న స్టేట్‌మెంట్ వచ్చింది. 304 రాలేదు. ఇన్‌కంక్లూజివ్ కాబట్టి in the first meeting before 304 we took up this issue. కోర్ట్‌లో ఉండే కేసులకు ఇక్కడ జరిగే సమస్యలకు అక్కడ రాజకీయ నాయకులకి ముడుపులు, అధికార యంత్రాంగాని కి అని లేదు. 10 శాతం ఎక్సైజ్ డ్యూటీస్ తగ్గించిన విషయం లేదు. ఈ సమస్యలు ఉన్నాయి కాబట్టి ఎంక్వయిరీ జరగవలసిన అవసరం ఉంది. కమీషన్ ఆఫ్ ఎంక్వయిరీ ఆక్ట్‌లో ఎప్పుడూ రిజల్ట్ రాదు. కావాలంపటే కమీషన్ ఆఫ్ ఎంక్వయిరీ ఏదనేది చెబుతాను. కమీషన్ ఆఫ్ ఎంక్వయిరీకి, కోర్ట్‌కి, కమీషన్‌కి తేడా చెబుతాను. Commission is not a Court, nor it is a Judicial Body. They differ in their nature and manner of functioning and also differ in their performance and results. There is no lis, no prosecutor or accused no formality of procedure of law or Evidence Act. The procedure is inquisitor rather than exquisitor. Where the conduct and reputation are involved, the Commission is investigator, prosecutor,

defender and judging all facts recited into one.. కమీషన్ అంటే evidence or material collected by or before the Commission. It is its own responsibility unlike courts which have to decide only on the material produced by the party or the police. Like public interested litigation proceedings before the Commission cannot be withdrawn. పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్‌కి తేడా ఉంది. Public interested litigation cannot be withdrawn or dismissed for default nor for absence of the respondents or material. The Commission proceeds to decide on the material available even in the absence of ether party or their advocate. Like one day cricket match, Commission must produce results. It must give the assessment of facts in the form of report or recommendation for furture course of action which may or may not be acceptable to the Government. May or may not be acceptable to the Government. They may refuse to take action. అది సరేలెండి. రిపోర్ట్ ఇవ్వమంటారా, ప్రజలు న్యాయనిర్ణేతలు. ప్రజలకు విషయాలన్నీ తెలియాలి . కమీషన్ ఆఫ్ ఎంక్వయిరీ ఆక్ట్ క్రింద కమీషన్ వేస్తేనే నిజాలు బయటపడతాయి. ప్రజలకు తెలుస్తాయి. వారే న్యాయనిర్ణేతలు. కోర్ట్‌లో వేసి వీరిని జైలుకి పంపించి, అల్లరి చేయాలనేది మా ధ్యేయం కాదు. దేశంలో బ్రివరేజెస్ కార్పొరేషన్ ఎక్కడా లేదు. ఒక్క ఆంధ్ర, తమిళనాడులోతప్ప. ప్రభుత్వం ఇంటర్‌ఫేర్ అయ్యింది. ఈ ట్రేడ్‌లు ఇంక ఎక్కడా లేవు. ఈ రెండు రాష్ట్రాలలోనే. కాని ఇది ఇక్కడ జరిగింది.

SRI Y. RAMAKRISHNUDU: Unless he is allowed by the Speaker, how can he speak?

డా. యం .వి. మైసూరారెడ్డిః ఇక్కడ ప్రజలు న్యాయ నిర్ణేతలు. ప్రజలకు అన్నీ తెలియాలి. కోర్ట్ వేరు, కమీషన్ వేరు. ఇక్కడ సీక్రసి స్క్రీన్ తొలగిస్తారు. కమీషన్ ఆఫ్ ఎంక్వయిరి రహస్యాలను ఛేదిస్తుంది. రికార్డ్ అడుగుతుంది. నేను అడిగేదేమంటే, కమీషన్‌ని వేయమని , వారి నిజ నిర్ధారణ నిరూపించుకోమని అంటున్నాము. బ్రివరేజ్ కార్పొరేషన్ ఎక్కడా లేదు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడులలో మాత్రమే ఉన్నాయి. ఇన్ని జరుగుతున్నాయి కాబట్టి క మీషన్‌ని సుప్రీం కోర్ట్ జడ్జ్‌తో వేయమని అడుగుతున్నాము.

శ్రీ వై. రామకృష్ణుడుః గౌరవ సభ్యులు మైసూరారెడ్డిగారు చెప్పినదానిలోనే జవాబు ఉంది. ఎందుకంటే we cannot see High Court on par with the Commission of Enquiry because the High Court is at higher stage. కనీసం ఈ రెండు కేసులు హైయ్యర్ కోర్ట్‌లో పెండింగ్‌గా ఉంటే వారు జ్యుడీషియల్ ప్రొసీడింగ్స్, మైసూరారెడ్డిగారు చెప్పినట్లు proceedings of the Commission of Enquiry are not at all judicial proceedings. That is very clear. The Commission of Enquiry is only fact finding enquiry తప్ప వారేమీ రెకమెండ్ చేయవలసిన అవసరం లేదు. హైకో ర్ట్‌లో ఇష్యూ పెట్టినప్పుడు it is not only fact finding but the High Court is empowered under the Constitution to give judgment and it has to be followed by the Government. అందుచేత అక్కడి కీ, ఇక్కడి కీ చాలా తేడా ఉంది. ఇటువంటి ముఖ్యమయిన కేసును క్రిటిసైజ్ చేయాలనే ఉద్దేశ్యంతో కమీషన్ ఆఫ్ ఎంక్వయిరీ కావాలని అంటున్నారు, అసలు రియల్ రిలీఫ్ కావాలన్నప్పుడు ఆల్‌రెడీ రెండు పిటీషన్స్ హైకోర్ట్‌లో ఉన్నాయి. ఈ రెండు పిటీషన్స్ మీద హైకోర్ట్ జడ్జ్‌మెంట్ ఇస్తే డెఫనెట్‌లీ గవర్నమెంట్ బైండ్ అవ్వవలసిన అవసరం ఉంది. క్లియర్‌గా క్యాటగారికల్‌గా ఉంది. హైకోర్ట్‌లో పెండింగ్‌లో ఉండి , క్రింది వారి గురించి Another important thing is that the Court of Enquiry can follow the procedure of CPC. But it is not a judicial proceeding. But they are asking for a judicial proceeding. Already it is pending in the judicial court. Let it be decided. Let us await for judicial decision.

డా. యం .వి. మైసూరారెడ్డిః అధ్యక్షా, అధ్యక్షా.......

మేడమ్ స్పీకర్: మీరు చెప్పవలసింది చెప్పారు. నేను మీకు ఆంపిల్ టైమ్ ఇచ్చాను. చెప్పవలసింది చెప్పారు. మనకు ఇంకా అదర్ ఇష్యూస్ డిస్కస్ చేయడానికి ఉన్నాయి. రికార్డ్స్ చూశారు. తరువాత వచ్చారు. మీరు రైజ్ చేయాలనుకున్నారు. మీరుచెప్పవలసింది చెప్పారు. అడగవలసింది అడిగారు. నెక్స్ట్ ఇష్యూ 304కి వెళదాము....

డా. యం .వి. మైసూరారెడ్డి: మీరు నిర్ణయం తీసుకోవాలి.

MADAM SPEAKER: I don't want to take any decision.

డా. యం .వి. మైసూరారెడ్డి: మేము చెప్పేదల్లా, ఏ మెటీరియల్ అవైలబుల్ ఉందో, ఆ మెటీరియల్ బేస్ చేసుకొని కోర్టులో జడ్జిమెంట్ వస్తుంది. ఇరు పార్టీలు ఉంటాయి. ఇరు పార్టీలు డిటేల్స్ ఏదయితే ఇస్తారో దానిని బేస్ చేసుకుంటారు. ఇది అలా కాదు. కమీషన్ ఆఫ్ ఎంక్వయిరీ నిజ నిర్ధారణ చేస్తుంది. ఫ్యాక్ట్స్ని కనుగొంటుంది. ప్రజలకు ఇందులో ఉండే నిగుణాలు తెలియాలి. డబ్బులు తీసుకున్నారని సూట్కేస్ తీసుకున్న ఫోటోస్ తెహెల్కా డాట్ కామ్ ఏమయినా కోర్టులో పెడతారా? వాస్తవాలు ప్రజలకు తెలియాలి. గోల్మాల్ ప్రజలకు తెలియాలని చెబుతున్నాను. వారిని జైలుకి పంపాలని కాదు. నిజం 10 మంది ప్రజలకు తెలియాలి పేదవారికి అన్యాయం జరుగుతోంది. మద్యం తాగేవారికి అన్యాయం జరుగుతోంది. ధరలు ఎక్కువగా ఉన్నాయి.

MADAM SPEAKER: Do you want to say anything?

శ్రీ వై. రామకృష్ణుడు: ఎప్పుడయినా, పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్ ఫైల్ చేసినప్పుడు అది ఏదయినా కోర్టులో పెండింగ్లో ఉన్నప్పుడు అదే ఇష్యూ ఏ పార్టీకయినా ఇంట్రస్ట్ ఉన్నప్పుడు కూడా, we can request the High Court and the High Court implead that party. అటువంటి అవకాశం గౌరవసభ్యులందరికి ఉంది. బయటివారికీ ఉంది. ప్రభుత్వం దీనిలో నుండి పోతుందని అనుకుంటే అప్పుడు ఒక డిసీషన్ తీసుకుంది. అది ఇప్పుడు హైకోర్టులో పెండింగ్లో ఉంది. ఆ డిసీషన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వచ్చినప్పుడు కూడా we have not kept quiet. We have appealed to the Division Bench of the High Court which is higher authority than that of the Commissioner of Enquiry. అందుచేత వారు అడిగినదానికి, అంత కన్నా ఎక్కువగా ఆ విషయంలో మేము కేర్ఫుల్గా ఉన్నాము. అందుచేతనే హైకోర్టుకి అప్పీల్ చేయడం జరిగింది. కమీషన్ ఆఫ్ ఎంక్వయిరీ వారు అడుగుతున్నారంటే, రాజకీయ ప్రయోజనాల గురించి కమీషన్ ఆఫ్ ఎంక్వయిరీ అడుగుతున్నారుకానీ వేరేది కాదు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, అధ్యక్షా......

మేడమ్ స్పీకర్: రాజశేఖరరెడ్డిగారూ, మీకు అవకాశం ఇవ్వడం జరిగింది. మీరు ఎంక్వయిరీ అడుగుతున్నారు....
ఉ.11.50

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, దయచేసి గమనించండనికోరుతున్నాను. చిన్న చిన్న టెక్నికాలిటీస్ అన్నీ అడ్డం పెట్టుకొని ఈ ఇష్యూ క్లోజ్ అయ్యిందని అంటారు. అసలు డిస్కషన్ అనేది ఎప్పుడు క్లోజ్ అయింది. ఒక మోషన్ పైన లేకపోతె బడ్జెట్ డిస్కషన్ పైన ఈ రోజు రైజ్ చేసింది, అంతకుముందు ఇన్కంక్లూజివ్ 304ని ఈనాడు జీరో అవర్లో మళ్లీ రైజ్ చేశాము. మేము ఆ విధంగా రైజ్ చేస్తే, మీరు పర్మిషన్ ఇస్తే, అసలుఎప్పుడో గొడవ జరిగింది దీని క్రింద మాట్లాడరాదని అంటారు. కమీషన్ ఆఫ్ ఎంక్వయిరీకి, కోర్టుకి చాలా, చాలా తేడా ఉంది. ఇంతకుముందు కూడా చెప్పడం జరిగింది. ఎట్టి పరిస్థితిలో అయినా దీని

ఆంబిట్ వేరే. మొత్తం మీద మేము ఎంక్వయిరీ కావాలని అంటున్నాము. ప్రతి నెలా రు.18 కోట్లు ఏ,బి,సి,డి అని నాలుగు క్యాటగిరిలకు సంబంధించి లిక్కర్ కేసులో వస్తున్న ఎక్సెస్ పేమెంట్ దానికి సంబంధించింది.

కోర్ట్‌లో చాలా స్పెసిఫిక్‌గా ఉన్న ఆ మూడు కంపెనీలకు సంబంధించిన ఇష్యూ ఒక్కటే. ఆ రెండు సంవత్సరాలకు సంబంధించిన ఇష్యూ ఒక్కటే. ఆ రెండు సంవత్సరాలే కాదు. అంతకుముందు సంవత్సరాలు, ఇప్పుడు వచ్చే సంవత్సరానికి సంబంధించిన మొత్తం ఇష్యూ అడుగుతున్నాము. కాబట్టి దానికీ, దీనికి ఏ సమాధానం లేదు. కారణాలు లేకుండా సబ్జుడీస్‌అనే ఆర్గ్యుమెంట్ తీసుకువచ్చారు. ఆర్గ్యుమెంట్ ఎప్పుడు తీసుకోవాలి. ఈ ఇష్యూ వారం రోజుల క్రితం డిస్‌కషన్‌కి వస్తే, ఆ రోజునే సబ్‌జ్యుడీస్ అవునా, కాదాఅని ఆర్గ్యుమెంట్ చేయాలి. సబ్‌జ్యుడీస్ ఇటువంటి ఇష్యూలో రానే రాదు. లేకపోయినా, ఎప్పుడూ డిస్‌కస్ చేస్తూనే ఉన్నాము. మీరు అలౌ చేశారు. ఫ్యాక్ట్స్ పైన డిస్‌కస్ చేశాము. దాని గురించి మళ్లీ ఇప్పుడు సబ్‌జ్యుడీస్ అంటారేమి? మాకు అర్థమయ్యేది ఏమిటంటే, ఏదో విధంగా, టెక్నికాలిటీస్ అడ్డం పెట్టుకొని ఈ ఇష్యూలో ప్రభుత్వం ముందుకు రావడం లేదు. మేము పారదర్శకత, పారదర్శకతఅని అంటాము. ఆ పారదర్శకతఅనే పదం నోటికి దాటి పోదు. మా పెదాలను కూడా ఆ పదం దాటి పోదు. అసలు పారదర్శకతకి అవకాశం లేదు, మేము చేయలేముఅని చెప్పడం చాలా తప్పు. ప్రభుత్వాన్ని ముందుకు రమ్మనమనండి. రు.18 కోట్లు ప్రతినెలా ఎక్కడికి పోతున్నాయి? ......

శ్రీ పై. రామకృష్ణుడుః అనుమతి ఇస్తే సబ్జక్ట్ మాట్లడతాను.....

( అంతరాయం )

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః అధ్యక్షా.....

మేడమ్ స్పీకర్ః అదే చెబుతున్నారుకదా. మైసూరారెడ్డిగారు ఇదే అడిగారు.

( అంతరాయం )

రాజశేఖరరెడ్డిగారూ మాట్లాడండి....

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః మంత్రిగారు లేచారు, ఇక మాకు మైక్ కట్ అవుతుంది. అసలు ఎప్పుడయినా మంత్రిగారు లేచినిలబడితే మైక్ కట్ చేయాలని మీకు ఏమయినా స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారా? భలేవారండీ, మేము మాట్లాడుతూ ఉంటే, ఇష్టం వచ్చినట్లు మైక్ కట్ చేస్తారా?

MADAM SPEAKER: I have not given any instructions. Just I called him.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః ఎంక్వయిరికి ఒకసారి కోర్ట్‌లో కేసు పెండింగ్‌లో ఉంటే వెళ్లడం ఏమాత్రమూ కొత్త కాదు. లాకప్ డెత్‌లో చాలా చోట్ల వేశాము. కనకదుర్గ ఆభరణాల కేసులో ఎంక్వయిరీలు వేశాము. చాలా చోట్ల వేస్తున్నాము. ఏ మాత్రమూ కొత్త కాదు. దయచేసి Let the Government not shield or try to shield behind technicalities. Let the Government come forward. వారికి పారదర్శకత ఉందని చెప్పమనండి. రు. 18 కోట్ల సంగతి తేల్చమనండి. సంవత్సరానికి కాదు, ప్రతి నెలా రు.18 కోట్లు.

శ్రీ వై. రామకృష్ణుడుః రెండు విషయాలు చెప్పారు. ఇంతకుముందే ప్రభుత్వ అభిప్రాయాన్ని సభకు తెలియచేసాను. ఒక్కోసారి రెండు ఇంపార్టెంట్ వర్డ్స్ మనకు ఇక్కడ సభలో ఉంటాయి. కోర్టులో ఉన్నటువంటి సబ్జెక్ట్‌ని డిస్‌కస్ చేయరాదు. ఒకవేళ డిస్‌కస్ చేసినాకూడా డీటేల్స్‌కి, మెరిట్, డీమెరిట్స్‌కి పోరాదు. ఇంతకుముందే ఈ సభలో డిస్‌కస్ చేశాము. కాదనడం లేదు. మళ్లీ కావాలని డిమాండ్ చేసి చేసి repetition is also not allowed as per our rules. అదేకాకుండా, ఇక్కడ చూస్తే, కమీషన్ ఆఫ్ ఎంక్వయిరీ కావాలనేది Facts finding Committee. That is not a judicial proceeding. జ్యుడీషియల్ ప్రొసీడింగ్స్ క్రిందకు రాదు. They are asking for judicial proceedings. జ్యుడీషియల్ ప్రొసీడింగ్స్ ముందు ఆల్‌రెడీ ఈ కేసు ఉంది. వారేమి అడుగుతున్నారో అది పెండింగ్‌లో ఉంది. జ్యుడీషియల్ ప్రొసీడింగ్స్ జరుగుతోంది. ఎక్కడయితే కమీషన్ ఆఫ్ ఎంక్వయిరీ అడుగుతున్నారో This is not judicial proceeding. It is only a fact-finding Committee. ఎప్పుడయితే రిపోర్ట్ కావాలని అన్నారో, అప్పుడు రిపోర్ట్ పెడతామని అన్నారు. ప్రభుత్వం దగ్గర ఉండే ప్రతి సమాచారం గౌరవసభ్యులకు చెప్పడం జరిగింది. అన్ని ఫ్యాక్ట్స్ చెప్పడం జరిగింది. ఇంతకన్నా ఎక్కువ కాదు. వారికి కావలసిన సమాచారం Every fact has been disclosed. But I don't know whether they are satisfied. వారు ఎంత చెప్పినా సాటిస్‌పై కారు. That is not our responsibility. నిజాలు, ఫ్యాక్ట్స్ తెలుసుకున్న తరువాత కూడా జ్యుడీషియల్ కమిటి కావాలి, సుప్రీం కోర్ట్ జడ్జ్‌తో కమీషన్ వేయాలనే విధానం మంచిది కాదు. ఇప్పటికయినా, ఫుల్‌స్టాప్ చెప్పి మనం నెక్స్ట్ అజెండాకి వెళదాము. చాలా ముఖ్యమయినది ఉంది. దానికి వెళదాము.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డిః అధ్యక్షా, అధ్యక్షా.....

మేడమ్ స్పీకర్ః నేను మీకు ఆంపిల్ టైమ్ ఇచ్చాను. 11 గంటల నుండి 12 గంటల వరకూ మాట్లాడుతూనే ఈఉన్నాము. ఇప్పుడు 5 నిమిషాలు తక్కువ 12 అయ్యింది. ఇంకా ముఖ్యమయిన ఇష్యూస్ అజెండాలో ఉన్నాయి. ఎవరిని ఇక అలౌ చేయను. ఎక్కువసేపు డిస్‌కస్ చేశారు. నేను టైమ్ ఇచ్చాను. దీని మీద డిస్‌కషన్ అయ్యింది. ఇక నేను అలౌ చేయను.

( గౌరవ కాంగ్రెస్ పార్టీ, యం .ఐ.యం, సి.పి.యం శాసనసభ్యులందరూ తమ తమ స్థానాలలో నిలబడి మాట్లాడసాగారు )

నేను ఎవరిని అలౌ చేయను. ఆంపిల్ టైమ్ ఇచ్చాను. .... నేను ఆల్‌రెడీ టైమ్ ఇచ్చాను. ఒక గంట సేపు సమయం ఇవ్వడం జరిగింది. నేను ఎవరిని అలౌ చేయను.

( కాంగ్రెస్ పార్టీ సభ్యులనుంచి ప్రతి నెలా 18 కోట్లు అని నినాదాలు )

శ్రీ వై. రామకృష్ణుడుః నేను సబ్జెక్ట్‌లోకి వెళ్లకూడదని చెప్పినా, డిమాండ్ చేశారు. డిమాండ్ చేసిన తరువాత కూడా నేను క్యాటగారికల్‌గా చెప్పాను. జ్యుడీషియల్ ప్రొసీడింగ్స్ హైకోర్ట్‌లో ఉంది. కాబట్టి ప్రస్తుతం ఇది సబ్జెక్ట్ టు ప్రెజుడీస్ అవుతుంది. కాబట్టి ప్రెజుడీషియల్ మ్యాటర్స్‌లో మనం డిస్‌కస్ చేయవద్దని అనుకున్నాము. అదే విధంగా, డిమాండ్ చేయవద్దని అనుకున్నాము. ఫర్‌దర్ ఎంక్వయిరీ వద్దు అనుకున్నాము. దానికి నేను ఎవిడెన్స్‌గా హైకోర్ట్‌కి సంబంధించిన కేస్ నెంః79 చూపించడం జరిగింది. ఇంత చెప్పిన తరువాత మాకు ఇది కావాలని లేచి వారంతా ఇలా డిమాండ్ చేయడం ఇదంతా కూడా పొలిటికలైజేషన్ చేయడం తప్ప మరొకటి కాదు.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి ప్రతి నెలా 18 కోట్లు, 18 కోట్లు అని నినాదాలు )

మేడమ్ స్పీకర్‌ః నేను ఆంపిల్ టైమ్ ఇచ్చాను.....

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి ప్రతి నెలా 18 కోట్లు దుర్వినియోగం చేస్తున్నారు అని నినాదాలు )

నేను ఎవరికి టైమ్ ఇవ్వను. ఆల్‌రెడీ గంట టైమ్ ఇచ్చాను.....

శ్రీ వై. రామకృష్ణుడుః ఇప్పటివరకూ టెక్నికాలిటీస్ మాట్లాడాము. కనసర్న్డ్ మినిస్టర్ ఏదో చెప్పాలని నిలబడ్డారు. వారికి నిజంగా వినే అలవాటు ఉంటే, ఏమిచెబుతారో విన్న తరువాత గొడవ చేయాలి. ఏమీ లేకుండానే గొడవ మొదలుపెట్టారు అంటే కావాలనే గొడవ చేయాలని వచ్చారని చాలా సుస్పష్టంగా అర్థమవుతోంది.

మ.12.00

SRI ASADUDDIN OWAISI: Initially the Excise Minister should have given a reply. Legislative Affairs Minister has wasted a lot of time of the House.

SRI Y. RAMAKRISHNUDU: I have not wasted any time. I made my efforts to make known all our Hon'ble Members as to what was there in the rules - what was there in the Act and what was there in the law and what was the system.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :- అధ్యక్షా, ఈ మద్యం కొనుగోలు విషయంలో 304లో వచ్చిన సందర్భంలో దీనిలో ఉన్న వాస్తవాలతో బాటు మీ ఆదేశాల మేరకు, గౌరవ ఫ్లోర్ లీడర్సు అభ్యర్థనల మేరకు మీ సమక్షంలో ఈ ఎపిబిసిఎల్ తీసుకున్న మొదటి రోజు నుంచి, అంతకు ముందున్న పరిస్థితులను, ఏ ఒక్కటీ దాయకుండా 1993-94లో ఎపిబిసిఎల్ ఈ వ్యాపారం టేకోవర్ చేయని క్రితం ఈ రాష్ట్రంలో ఉన్న పరిస్థితిని, అదే విధంగా పక్కరాష్ట్రాలలో ఉన్న పరిస్థితిని, దేశవ్యాప్తంగా ఉన్న పరిస్థితిని, ఇక్కడ ఉన్న వ్యాపారం తీసుకున్న మొదటి రోజు సంఘటనలు, 1993-94లో ఆ రోజు ఎపిబిసిఎల్ ఛైర్మన్, అప్పటి చీఫ్ సెక్రటరీ జయభారత్‌రెడ్డి గారి నెగోసియేషన్సు, మీటింగు అబ్జర్వేషన్సు గాని, ఏ పరిస్థితులలో ఈ రేట్సు నిర్ణయించారో ఆ పరిస్థితులను అన్నింటినీ గౌరవ సభ్యులకు, ఫ్లోర్ లీడర్సుకు మీ ముందు చెప్పాము. ఆ రోజు ఉన్న ఓపెన్ మార్కెట్ ధరలను స్థిరీకరించడానికి, రెస్ట్రిక్షను చేయడానికి, తగ్గించడానికి, సిరీస్ ఆఫ్ మీటింగ్సులో 1993-94లో మొట్టమొదటిసారిగా ఎపిబిసిఎల్ టేకోవర్ చేశాక పరిస్థితిని కేవలం ఒక్క తమిళనాడులో అక్కడున్న చారిత్రక పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, వాస్తవ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని డిస్టిలర్సు సంఖ్య గాని, వ్యాపారం మోనోపలీని దృష్టిలో ఉంచుకుని అక్కడున్న మార్కెట్ ఫోర్సును దృష్టిలో ఉంచుకుని, దేశంలో, మిగిలిన రాష్ట్రాలలో ఉన్న పరిస్థితిని అన్నింటినీ కూలంకషంగా చర్చించాము. ఆ రకంగా సందేహాలు తీర్చుకుని 1993-94లో ఆ కమిటీ రేట్సు నిర్ణయించింది. ఆ కమిటీ పరిస్థితిని పూర్తిగా గౌరవ సభ్యులకు 'ఇన్ టోటో' మినిట్సులో, నోట్ ఫైల్సులో ఉన్న వాస్తవాలను, ప్రభుత్వం యొక్క ఫైల్సును మీ ముందుంచాము. ఆ రకంగా వాస్తవాలు చెప్పేక, తెలుగుదేశం ప్రభుత్వం వచ్చేక టోటల్ ప్రొహిబిషన్‌కి వచ్చాము. తర్వాత పార్షియల్‌గా మాడిఫై చేశాము. 1997-98 లోగాని, 1998-99 లో గాని ఇదే పరిస్థితి ఈ ప్రభుత్వానికి వచ్చింది. ఆ రోజు జరిగిన డిస్కషన్సు గాని, నెగోసియేషన్సు గాని, ఆ రోజున్న పరిస్థితులను అన్నింటినీ గౌరవ సభ్యులకు చెప్పాము. ఇది చారిత్రక వాస్తవం. ఇందులో రహస్యం ఉందని, దానిని బైట పెట్టామని, ఊహించుకుని, ఊహా పద్ధతులలో గౌరవ సభ్యులున్నారు. అప్పుడున్న పరిస్థితులలో రేట్సు ఏ విధంగా పెట్టామో, తమిళనాడులో ఏ రకంగా ఉన్నాయో, ఎందుకున్నాయో అన్న దాని విషయంలో, ఇక్కడ 30 డిస్టిలర్సు ఉన్నాయి. 300 బ్రాండ్సు ఉన్నాయి. ఇక్కడ కన్స్యూమర్ చాయిస్ ఉంది. ఈ బ్రాండే కొనాలి, ఆ బ్రాండు కొనకూడదు అనే రెస్ట్రిక్షను ఇక్కడ లేదు. అదే విధంగా కన్స్యూమరు, రీటెయిలరు తనకిష్టం వచ్చిన బ్రాండు కొనుక్కోవచ్చు, లేకపోతే లేదు. తమిళనాడులో కేవలం 5 డిస్టిలర్సు ఉన్నాయి. వాళ్లు అదే బ్రాండ్సుతో రెండు షిఫ్ట్‌ల ద్వారా ప్రొడ్యూస్ చేస్తారు. ఆ రాష్ట్రంలో వేరే బ్రాండ్సు, డిస్టిలర్సు .. ..

( కాంగ్రెసు పక్షానికి చెందిన సభ్యులు ఒక్క సారిగా లేచి అభ్యంతరం తెలిపారు.)

( అంతరాయం )

వాస్తవాలు వస్తున్నాయని ఇలా చేస్తున్నారు.

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి :– అధ్యక్షా, డిస్కషన్‌కి ఎలవ్ చేస్తే మాకు కూడా అవకాశం ఇవ్వండి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :– ఎంక్వయిరీ అవసరం లేదని చెప్పడానికి మీ దృష్టికి తెస్తున్నాను. చెప్పాము. టెక్నికల్‌గా చెప్పడం కూడా జరిగింది.

డా. ఎం.వి. మైసూరారెడ్డి:– ఆ చెప్పుకునేదేదో కమిషను ముందు చెప్పండి.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు :– మీరు చెప్పుకునేదేదో హైకోర్టు ముందు చెప్పుకోండి. స్పీకరు గారి ముందు చెప్పినా మీకు తెలియదు. గవర్నమెంటు వద్ద ఉన్న నిర్ణయాలన్నీ ముందు పెట్టినా మీకు కుదరదు. మీరు వినరు. చారిత్రక వాస్తవాలు వినరు. ఇప్పుడు జరిగింది వినరు. వారికి కావలసింది రాజకీయం. వారికి కావలసిన కంపెనీలకు వత్తాసు పలకాలి. వారు బాధపడుతున్న దానిని రెస్ట్రిక్ట్ చేశాము. స్ట్రీమ్‌లైన్ చేశాము. ఏ రాష్ట్రంలో లేని పాలసీని ఇక్కడ పెట్టాము. Ours is the best policy in entire country. అయినా వారికి అవసరం లేదు. కాని ఏ కంపెనీస్‌ని రెస్ట్రిక్ట్ చేశామో, గత సంవత్సరం ఎవరి వ్యాపారాలు పడిపోయాయో వారి తరపున వత్తాసు పలకడానికి వచ్చారు.

( అంతరాయం)

వాళ్లు అడిగేది రెండు సంవత్సరాల క్రితమే చెప్పాము. రెస్ట్రిక్ట్ చేశాము. స్ట్రీమ్‌లైన్ చేశాము. ఎపిబిసిఎల్ ఒక్క పైసా కూడా వ్యాపారం చేయదని చెప్పాము. వారికి అది అవసరం లేదు. ప్రభుత్వానికి అవసరమని చెబుతున్నారు. త్రాగే వారికి కొనుక్కునే విధంగా భారత దేశంలో ఏ బ్రాండ్సు ఉన్నాయో వాటిని ఎవైలబుల్‌గా పెట్టాము. తమిళనాడులో ఆ పరిస్థితి లేదని చెప్పాము. ఈ నష్టపోయిన కంపెనీలు ఏవైతే ఉన్నాయో వాటి తరపున వకాల్తా పుచ్చుకుని, ముడుపులు తీసుకుని ఇక్కడికి చర్చకు వచ్చారు. దెబ్బలాడటం ఎందుకు? మేము హైకోర్టులో ఉందని చెప్పాము. స్ట్రీమ్‌లైన్ చేశాము. వాళ్లు చెప్పిన దానిని కంట్రోల్ చేయడానికి ప్రయత్నం చే శాము. కంట్రోల్ కాకపోతే రిజెక్టు చేశాము. కోర్టు ఆర్డరు ఇచ్చాక అపీల్‌కు వెళ్లాము. ఇంకా ఏం కావాలి? ప్రభుత్వానికి నష్టాలు వచ్చాయన్న మాట కాదు. ప్రభుత్వం ట్రేడ్‌లో లేదు. కేవలం కంట్రోలింగ్, కేనలైజింగ్. కన్స్యూమరు ఏది కోరుకుంటాడో అది కొనుక్కోవచ్చు. తమిళనాడులో ఆ పరిస్థితి లేదు. 5 డిస్టిలర్స్ ఉన్నాయి. అందువల్ల వారికి చేతి నిండా బిజినెస్ ఉంది. అక్కడ తక్కువ ఇచ్చే మాట వాస్తవం. ఇది ఈ వేళ విషయం కాదు. 10 – 20 సంవత్సరాల క్రితం మాట. ఎపిబిసిఎల్ లేనపుడు కూడా ఈ రేట్లు ఇక్కడున్నాయి. తమిళనాడులో కంపెనీ మాకు సప్లయి చేయదు. మేము కొనే కంపెనీ తమిళనాడుకు సప్లయి చేయదు. ఆ తేడా ఉంది. పబ్లిక్, పాపులారిటీ తేడా ఉంది. ఇక్కడ ఇష్టం వచ్చినట్లు కొనుక్కోవచ్చు, అక్కడా అవకాశం లేదు. ఇక్కడ తగ్గించడానికి, రెస్ట్రిక్ట్ చేయడానికి ప్రయత్నం చేసి, రిజెక్టు చేసి, కోర్టుకు పోయి ఫైట్ చేస్తే ఈ రోజు ఆ కంపెనీస్ తరపున వత్తాసు పలుకుతున్నారు. మరి వారు కన్స్యూమర్ కోసమా? ప్రభుత్వం కన్స్యూమర్ కోసమా? ప్రజలు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. ఎంక్వయిరీ అవసరం లేదు. మేము చెప్పాల్సింది హైకోర్టుకు చెప్పాము. హైకోర్టు డెసిషన్‌కు కట్టుబడి ఉంటాము.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారు ఆవేశపూరితమైన ప్రసంగం చేశారు. నేను ఒకటే అడుగుతున్నాను. తమిళనాడు మనకంటే తక్కువ రేటుతో కొంటోంది. తమిళనాడులో ప్రొక్యూర్‌మెంటు మనకంటే తక్కువ జరుగుతోందని మంత్రి గారంటున్నారు. We are not going to hold brief for anybody.

మ.12.10

విజిలెన్సు కమీషన్ రిపోర్టు ప్రకారమే మ్యాక్‌డోల్ బ్రాండ్ కేరళలో 368 రూపాయలు, లోయస్టు రేట్ ఇన్ సౌత్ ఇండియా, బ్యాగ్ పేపర్ విస్కీ కేరళలో 441 రూపాయలు లోయస్టు రేట్ ఇన్ సౌత్ ఇండియా. మిగిలిన రాష్ట్రాలలో కంటే మన రాష్ట్రంలో ప్రొక్యూర్‌మెంటుకు ఎక్కువ ఇస్తున్నామని ప్రభుత్వం ఒప్పుకుంటుంది. ఆ విధంగా లెక్క వేసుకుంటే ప్రతి నెల 18 కోట్ల రూపాయలు, ప్రతిరోజు 60 లక్షల రూపాయలు .

(అంతరాయం)

వాళ్లు మాట్లాడుతున్నప్పుడు నేను లేవలేదే,

(అంతరాయం)

మన రాష్ట్రంలో సంపూర్ణ మధ్యనిషేధం కాదు పరిపూర్ణ మధ్యనిషేదం ఇస్తామని ఈ ప్రస్తుత ముఖ్యమంత్రిగారు అన్నారు. అంతకుముందు ఎన్.టి. రామారావుగారు సంపూర్ణ మధ్యనిషేదం అంటే కాదు, కాదు, పరిపూర్ణమధ్యనిషేధం అమలు పరుస్తామని చెప్పి చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం హెల్తు పర్మిట్సు కూడా రద్దు చేశారు. వారు నూటికి నూరు పాళ్లు బివరేజస్ కార్పొరేషన్ ద్వారా బెస్టు సేల్సుమెన్‌గా వ్యవహరిస్తున్నారు. బెస్టు మార్కెటింగ్‌లో వీరు కంటే మరొకరు లేరు. రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రభుత్వ ఆస్థులను, రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాన్ని ఎక్కడ పడితే అక్కడ కొల్ల గొట్టడంలో వీరి కంటె గొప్ప వాళ్లు లేరు. నెలకు 18 కోట్ల రూపాయలు , రోజుకు 60 లక్షల రూపాయలతో మాకు సంబంధం లేదని అంటున్నారు. అంతా శాఖా ఆహారులే బుట్టలో రొయ్యలు మటుకు ఎక్కడికి పోయాయో చెప్పమని అడుగుతున్నాను. దయచేసి చెప్పండి, ఎక్కడికి పోయాయి రొయ్యలు. ఎక్కడ తప్పులేకపోయినా మేము కేవలం ఏదో కొన్ని కంపెనీలకు వత్తాసు పలకడానికే ఈ కార్యక్రమం చేస్తున్నారని మంత్రిగారు అంటున్నారు. కమీషనర్ ఆఫ్ ఎంక్వైరీకి ఇచ్చే టర్మ్స్ ఆఫ్ రిఫరెన్సులో ఇది కూడా చేర్చండి. ఒకటో, రెండో మద్యపు విక్రయదారులకో, డిస్టలరీలో ఒత్తాసు పలకడానికి ఈ కార్యక్రమం చేశామా లేదా అనే విషయాన్ని కూడా టర్మ్స్ ఆఫ్ రిఫరెన్సులో చేర్చండి.

(అంతరాయం)

వెలుగులోకి తీసుకురండి, మా తరుపున మేము ఏమైనా తప్పులు చేసివుంటే ఆ తప్పులను కూడా వెలుగులోకి తీసుకురండీ మాకు ఏ విధమైన అభ్యంతరం లేదు. 1993 నుంచి ఇటువంటి కార్యక్రమాలు జరుగుతున్నాయని చెప్పారు. 1993 సంవత్సరంలోని విషయాలను కూడా టర్మ్స్ ఆఫ్ రిఫరిన్సులోకి తీసుకురండి. ఎవరైనా తప్పులు చేసివుంటే ఆ తప్పులను కూడా వెలుగులోకి తీసుకురండి. ఇంతకు ముందు కాంగ్రేస్ అధికారంలో ఉన్నప్పుడు ఆ రోజున ఏవరైనా మంత్రులు , ముఖ్యమంత్రులు, అధికారులు తప్పుచేసివుంటే అవి కూడా వెలుగులోకి తీసుకురండీ మాకు ఏ విధమైనా అభ్యంతరం లేదు. కాని మేము అడిగింది అల్లా రొయ్యలు మాయం కాకుండా చూడండి. ప్రతిరోజు 60 లక్షల రూపాయల అంటే నెలకు 18 కోట్ల

రూపాయలు, ప్రతి సంవత్సరానికి 216 కోట్ల రూపాయలు అంటే గడిచిన 3,4 సంవత్సరాలతో ఇది కలుపు కొంటే కనీసం వెయ్యి కోట్ల రూపాయలు ఈ విధంగా పోతావున్నాయి. ఎ.బి.సి.డి. మొత్తం అన్నీ కేటగిరీస్‌కు సంబంధించి ఇంత దోపిడీ జరుగుతావుంటే హమ్‌పట్ అవుతావుంటే దయచేసి జవాబు చెప్పవలసిన అవసరం ప్రభుత్వానికి వున్నది. ఎవరు తింటున్నారు ఇది? మంత్రిగారికి ఎంతపోతుంది? ముఖ్యమంత్రిగారికి ఎంతపోతుంది? అధికారులకు ఎంతపోతుంది తేల్చవలసిన అవసరం నూటికి నూరు పాళ్లు ఉన్నది.

మేడమ్ స్పీకర్: ఐ విల్ నాట్ ఎలౌ

డా . వై.ఎస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఊరకే ఆవేశపూరితమైన ప్రసంగాలతో మమ్ములను నోరు మూయించలేరు చెప్పి సవినయంగా మనవిచేస్తున్నాను. ఆవేశపూరిత ప్రసంగాలు మేము చేయగలమండీ ఆవేశాలు కాదు మాకు కావలసింది పారదర్శకత కావాలి.

మేడమ్ స్పీకర్: ఐ విల్ నాట్ ఎలౌ

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ప్రజలకు నీతీ, నిజాయితీగా పరిపాలించే ప్రభుత్వం కావాలి. ప్రభుత్వం భోజనం చేస్తావుంటే దోపిడి చేస్తావుంటే చూస్తూ వూరుకోవలసిన అవసరం ప్రతిపక్షపార్టీకి మాకు లేదు . ఆ విషయం తేల్చండీ.

మేడమ్ స్పీకర్: ఐ విల్ నాట్ ఎలౌ

డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి; అధ్యక్షా, రోజూ 60 లక్షల రూపాయలు ఎక్కడికి పోతున్నాయి అనే విషయాన్ని తేల్చండీ చెప్పి మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: అధ్యక్షా, రాజశేఖరరెడ్డిగారు చెప్పారు. ఒక్క తమిళనాడులో తప్ప భారత దేశంలో గతంలో ఉన్న రేట్లు అన్నీ కూడా చెప్పాను. పక్క రాష్ట్రాలలో మధ్య ప్రదేశ్, కేరళ ధరలు కూడా చెప్పాను.

(అంతరాయం)

మన రాష్ట్రంలో 826 రూపాయలు, కర్నాటకలో 833 రూపాయలు, కేరళలో 816 రూపాయలు, పశ్చిమ బెంగాల్‌లో 875 రూపాయలు, ఉత్తరప్రదేశ్‌లో 927 రూపాయలు, రాజస్థాన్‌లో 978రూపాయలు, మధ్యప్రదేశ్‌లో 1221 రూపాయలు, హర్యానాలో 944 రూపాయలు, ఒరిస్సాలో 1351 రూపాయలు, జమ్ము కాశ్మీర్‌లో 870 రూపాయలు ఆ రకంగా సిక్కిం,నాగాలాండ్, మేఘాలయ, అస్సాం, త్రిపుర, అరుణాచల ప్రదేశ్, బీహర్, గుజరాత్, గోవా, డామన్, పాండిచేరి,, హిమాచల్‌ప్రదేశ్ అన్నీ రాష్ట్రాల కంటే తమిళనాడులోనే తక్కువ. గత సంవత్సరాలుగా ఆ ప్రభుత్వం నిర్వహిస్తున్న తీరుకి అక్కడ ఇంకో డిస్టలరీనీ కూడా ఎలౌ చేయరు. ఇంకోక బ్రాండ్‌ను కూడా ఎలౌ చేయరు. ఈ 5 బ్రాండ్‌లకు, ఈ కంపెనీలకు సంబంధించిన వాళ్లు విచ్చలవిడిగా వాళ్లు వ్యాపారం చేసుకోవచ్చు, రాత్రిపగలు షిప్టులు కూడా పెట్టుకోవచ్చు, తయారు చేసుకోవచ్చు వాళ్లు అనుకొనేటటువంటి ధరలకు అక్కడ. అమ్ముకొనే అవకాశం వుంది. అందుకనే అక్కడ ధరలు తక్కువగా

ఉన్నాయి. మిగతా రాష్ట్రాలలో అన్నీ చోట్ల సిమిలర్‌గా ఉన్నాయి . మేము తగ్గించడానికి ప్రయత్నం చేశాము.1997-98లో ప్రయత్నం చేశాము 1998-99 టెండర్ క్లాజ్‌లో కూడా ఇంటర్‌డ్యూస్ చేసి 2.7 యొక్క కండిషన్ కూడా ఇంపోజ్ చేశాము. తగ్గలేదు. ఆ రోజు రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకొని ఆ రోజు ఉన్నటువంటి పరిస్థితులు డిసైడ్ చేసిన మాట వాస్తమే. ఈ యొక్క ఆడ్వర్సు స్టేటుమెంటు దృష్టిలో పెట్టుకొని ఆ కంపెనీలయొక్క కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని 2వేల సంవత్సరంలో విజిలెన్సు కమీషన్ రిపోర్టును రెవ్యూ చేసిన తరువాత వెంటనే వచ్చినటువంటి పాలసీలో మేము ఎలా చేయమని చెప్పాము. క్లాజ్ లేకపోయినా ప్రభుత్వానికి ఉన్నటువంటి ఆథారిటిని బివరేజెస్ కార్పొరేషన్ వినియోగించి ప్రక్క రాష్ట్రాలలోని బ్రాండులను ఈ రాష్ట్రంలో తీసుకోమని చెప్పాము. తీసుకోకపోవడం మూలనే ఆ కంపెనీలు ఈ ప్రభుత్వం మీద కోర్టుకు వెళ్లాయి. కోర్టు తీసుకోమని చెప్పడం జరిగింది. మీరు ఎవాల్యు చేసినటువంటి కండిషన్సు వాస్తవం కాదు. ఇక్కడ ఉన్న పరిస్థితులు వేరు అక్కడ ఉన్న పరిస్థితిలు వేరు. ఇవాళ ఈ రకంగా మాట్లాడితారనే ఈ రకంగా కార్యక్రమాలు తీసుకుంటారని ఈ సంవత్సరం రెవెన్యూ క్రింద 45 కోట్లరూపాంలు నష్టం వచ్చినా ప్రభుత్వంఎక్కడా రాజీ పడలేదు. ఇందాక రాజశేఖరరెడ్డిగారు 2 వేల కోట్ల రూపాయలకు వెళ్లారని చెప్పారు. గత 3 సంవత్సరాలు నోషనల్‌గా మేము పే చేసింది కాదు. కన్‌జ్యూమర్సు చాయిస్ కోసం, కన్‌జ్యూమర్సు ఇంటరెస్టు కోసం, వాళ్ల యొక్క సంతృప్తి కోసం కన్‌జ్యూమర్ కంపెనీలకు పే చేసిన మొత్తం 1997-98లో 44 కోట్లు , 1998-99లో 60 కోట్లు, 1999-2000 60 కోట్లు నోషనల్ పేమెంట్ . ఇది కూడా కన్‌జ్యూమర్సు ఇష్టానుసారం చేసుకుంటే చేసుకోవచ్చు, చేసుకోకపోతే చేసుకోకపోవచ్చు .
మ.12.20

ఈ మాదిరి తేడా కూడా ఉండకూడదనే ఉద్దేశ్యంతో ఆ బ్రాండ్స్ రిజక్ట్ చేసిన మాట వాస్తవమే. ఆ రూ.2,000 కోట్లలో వీరికి ఎంత వస్తుందో చెప్పమని అడుగుతున్నాను. వీరికి ఎంత ఇస్తామని చెబితే వీరు ఈవిధంగా చేస్తున్నారని చెబుతున్నాను. వీరు మాట్లాడుతున్నది ఆ కంపెనీకి వత్తాసు పలకటం కోసం తప్ప కన్‌జ్యూమర్స్ కోసం కాదు. తరతరాలనుండి వస్తున్న ఈ వాస్తవాలను తప్పుపట్టి కేవలం రాజకీయం కోసమే. ఆ కంపెనీనుండి వస్తున్న ముడుపుల కోసమే ఈవిధంగా చేస్తున్నారని చెబుతున్నాను.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: స్పీకర్ మేడమ్, మంత్రిగారు బాధ్యతగా మాట్లాడతారని అనుకున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు: మైసూరారెడ్డిగారికి ఇందులో అన్నీ తెలుసు. ఈ రోజు కాదు, ఆయన గతంలో మంత్రిగా ఉన్నప్పటినుండి ఏమి జరుగుతుందో తెలసు. ఆయన బాధ్యతగా మట్లాడతారని నేను చాలా కామ్‌గా కూర్చున్నాను. ఎప్పుడైతే వారు బాధ్యత తప్పారో , ఎప్పుడైతే ఆ కంపెనీకి వత్తాసు పలుకుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు తప్పుపట్టి మాట్లాడారో అప్పుడు బాధ్యత తప్పాను తప్ప మరొకటి కాదు. వారు బాధ్యతగా ఉన్నంతకాలం ప్రభుత్వం కూడా బాధ్యతగా ఉంటుందని ఈ సందర్భంగా నేను మనవిచేస్తున్నాను.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: ★★ **ఈ శాసనసభలో ఏ విషయం లేవనెత్తినా ప్రభుత్వం ఎవరికో ఒకరికి బాధ్యత అంటగట్టడం జరుగుతోందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను.

డా. డి. శివరామ్ (కందుకూరు): అధ్యక్షా, ....................

(అంతరాయం)

* Expunged as ordered by the Chair

MADAM SPEAKER: It will not go into the records. I will expunge it from the records. That particular word will be expunged from the records.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: ఇది చాలామంది పేద ప్రజలకు సంబంధించిన సమస్య. పైకి మాత్రం వేదికలెక్కి ఆడపడుచులను ఆదరించాలి, ఆడపడుచులు అన్యాయమైపోతున్నారు. ఏ సంసారాలైతే గుల్ల అయిపోతున్నాయో ఆ సంసారాలకు సంబంధించిన సమస్య ఇది. త్రాగుబోతులను దండుకోవటం అన్యాయం. వారికి కూడా హక్కు ఉంది. నాపైన పర్సనల్ ఎలిగేషన్ చేశారు. సమాధానం చెప్పే హక్కు నాకుంది.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి) : 1994-95లో అతను మినిష్టర్‌గా ఉన్నాడు.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: వస్తాను, వస్తాను నాయనా. ఎందుకు భయపడతారు? ఆ సబ్జెక్ట్‌కు కూడా వస్తున్నాను కదా. నేను చాలా కూల్‌గా ఉన్నాను. వారెందుకు ఆవేశపడుతున్నారో నాకు అర్థంకావటంలేదు. సమస్యను డైల్యూట్ చేయటానికి ఎన్నో పద్ధతులు ఉన్నాయి. అవన్నీ అమలుచేస్తున్నారు. కమిటీలు వేసుకున్నది మీరు. తప్పుడు సమాచారం సభలోకి తెచ్చేది మీరు, నేను కాదు. సమస్యను ప్రక్కదారి పట్టించటానికి ప్రయత్నిస్తున్నారు. శాసనసభలో సమస్యలు చర్చించబడాలి. అంతేగాని సభనుండి బయటకు వెళ్లిన తరువాత ఏవేవో ఊహలు చేసి సభలో ప్రస్తావిస్తున్న సమస్యలను ప్రక్కదారి పట్టించటానికి ప్రయత్నిస్తున్నారు. నిన్న కూడా తప్పుడు కేసు బనాయించి దానిపై చర్చించారు. ఈనాడు ఈ సమస్య వస్తే అల్లరిపెడుతున్నారు. చర్చించండి. ఎవరు వద్దన్నారు? 1993-94 సంవత్సరం విషయం ప్రస్తావించిన తరువాత నాపై చేసిన పర్సనల్ ఎలిగేషన్ విషయానికొస్తాను. నేను ఆనాడు ఎక్సైజ్ మినిష్టర్‌ను కాను. ట్రాన్స్‌పోర్ట్ మరియు హోం మంత్రిగా చేశాను. ఇప్పుడు జరుగుతున్న చర్చపై మిగిలిన మంత్రులను బాధ్యత పెట్టుకోమంటే ఎవరూ పెట్టుకోరు. సంబంధిత మంత్రి మరియు ముఖ్యమంత్రికే సంబంధం ఉంటుంది. ఇక్కడ కూడా సంబంధిత మంత్రికి, ముఖ్యమంత్రికి బాధ్యత ఉంటుంది.

1993-94 సంవత్సరంలో దేశంలో ఎక్కడా బెవరేజ్ కార్పోరేషన్స్ లేవు. ఒక్క ఆంధ్రప్రదేశ్, తమిళనాడులలో మాత్రమే ఈ బెవరేజ్ కార్పోరేషన్స్ ఉన్నాయన్న విషయం మరచిపోకుండా మంత్రిగారిని ఆ విషయాలన్నీ కంపేర్ చేసుకోమనండి. 1993-94 సంవత్సరాల్లో ప్రభుత్వ జోక్యం లేదు. ఎ.పి.బి.సి.ఎల్. వారే టెండర్స్ పిలిచేవారు. వారే రేటు ఫైనలైజ్ చేస్తారు. 1993-94లో మార్కెట్‌లో రేటు ఎక్కువగా ఉండేది. పార్షియల్‌గా ప్రొహిబిషన్ పెట్టిన తరువాత ప్రభుత్వం ట్రేడ్‌కు వచ్చింది. గతంలో టెండర్లలో 2.7 క్లాజ్ లేనేలేదు. మంత్రిగారికి కూడా తెలుసు. అప్పుడు రేట్లు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి నెగోషియేట్ చేసి టెండర్లలో తగ్గించారు. చీప్ లిక్కర్, మధ్యరకం లిక్కర్, కాస్ట్లీ లిక్కర్ అని మూడు రకాల లిక్కర్ ఉండేది. ప్రొడక్ట్‌నుబట్టి ధర నిర్ణయించేవారు. టెండర్స్ పిలిచి ఫైనలైజ్ చేసేవారు. ఎక్సైజ్ డ్యూటి మాత్రం తగ్గించలేదు. అదంతే ఉంది. కాని 1997లో పార్షియల్ ప్రొహిబిషన్ పెట్టి మద్యం షాపులను వదిలినప్పుడు ఈ 2.7 క్లాజు వచ్చింది. ఈనాడు ప్రభుత్వానికి ఫైల్స్ పోతున్నాయి. ప్రభుత్వ ఆదేశాలను బెవరేజ్ కార్పోరేషన్ పాటిస్తోంది. ప్రభుత్వం నూటికి నూరుపాళ్లు ఇందులో ఇన్‌వాల్వ్ అయినది. అంతకుముందు పరిస్థితి ఈవిధంగా లేదు. 1997 తరువాతే ఈ 2.7 క్లాజు వచ్చింది. ఏ ఉద్దేశ్యంతో ఈ క్లాజును తెచ్చారు? ఇతర రాష్ట్రాలకంటే రేట్లు తక్కువగా ఉండేట్లు చూడాలనే ఉద్దేశ్యమే కదా? 2.7 క్లాజు వచ్చిన తరువాత తప్పనిసరిగా కంపారిజన్ చేయాల్సి వస్తోంది. అప్పుడు మీరు సబ్‌స్టాన్షియేట్ చేసుకోగలగాలి. మద్యం మార్కెట్‌నుబట్టి, మార్కెట్ ఇష్యూస్‌నుబట్టి ఉంటుంది.

ఒక్క విషయం మంత్రిగారిని అడుగుతున్నాను. ఓల్డ్ టావరిన్ విషయం తీసుకోండి. 2001 సంవత్సరానికి Mohan Bevarages and Distillaries Limited reduced the price of its brand Old Monk rum. కేస్ రూ.505 ఉండగా

దానిని రూ.303కు తగ్గించామని అన్నారు. అంటే దాదాపు రూ.160 ధర తగ్గింది. కేస్‌కు రూ.160 తగ్గితే ఎంత డబ్బు ఈ మధ్య సంవత్సరాల్లో ప్రభుత్వానికి నష్టం వచ్చింది? గవర్నమెంట్ ఒప్పుకోకుండానే ఒప్పుకుంది. ఈనాడు రూ.43కు కేస్ ఇచ్చినప్పుడు మీరు నెగోషియేట్ చేసి ఎందుకు తగ్గించుకోలేకపోయారని అడుగుతున్నాను. నెగోషియేషన్స్ కమిటి అంటే ఏమిటి? నెగోషియేషన్స్ కమిటిలో ఉండే వారంతా సత్యహరిశ్చంద్రులా అనే విషయాన్ని అడుగుతున్నాను. సత్యహరిశ్చంద్రులైతే నేను ఒప్పుకునేవాడిని. దివినుండి దిగివచ్చిన వారైతే ఒప్పుకునేవాడిని. అయ్యా, మీ మీద ఆరోపణలు వచ్చాయి కాబట్టి నిరూపించుకోండి, కమీషన్ వేసుకోండంటే అట్లా చేయకుండా మమ్మల్ని గురించి మాట్లాడతారు. మీకు కమీషన్ వేసుకోవటానికి ధైర్యం లేదా, సత్తా లేదా అని అడుగుతున్నాను. నిజం నిరూపించబడాలంటే, అన్యాయం జరగలేదంటే, వక్రీకరణ జరగలేదంటే కమిషన్ వేసి నిజం నిర్ధారణ చేయండి. అంతేగాని ఊరకే అందరి మీద అపవాదులు వేస్తే ప్రయోజనం ఉండదని మనవిచేస్తున్నాను. నేను చూసేది ప్రొక్యూర్‌మెంట్ ప్రైస్ కాదు, ఇష్యూ ప్రైస్ కాదు, ప్రభుత్వంలో ఏమి జరిగిందో కాదు, బెవరేజ్ కార్పోరేషన్‌లో ఏమి జరిగిందో కాదు. చివరగా బజారులో సరుకు ఎంతకు వస్తుందో మాత్రమే ప్రజలు చూస్తారు. వారికి ఇవేమి తెలియదు. త్రాగేవాడు బ్రాందీషాపుకు వెళ్లి ఎంతకు కొంటాడో అతనికే ధర తెలుస్తుందిగాని ఎక్కడో జరిగే ప్రొక్యూర్‌మెంట్ ప్రైస్, ఇష్యూ ప్రైస్, వాదనలు, ప్రతివాదనలు మొదలైనవన్నీ వారికి తెలియదు. ఓల్డ్ టావరిన్ చెన్నైలో ఫుల్ బాటిల్ రూ.212కాగా ఆంధ్రప్రదేశ్‌లో రూ.228. ఈ సమస్య వస్తుందనే చెన్నైకు ఫోన్‌చేసి అక్కడ రేట్లు ఎట్లా ఉన్నాయో బ్రాందీ షాపునుండి వివరాలు తెప్పించాను.

**( ఈ సందర్భంగా తెలుగుదేశం సభ్యులనుండి చప్పట్లు )**

ఎందుకు చప్పట్లు కొడుతున్నారో నాకు అర్థంకావటంలేదు. ఎక్కువ రేట్లకు అమ్ముతున్నామని చప్పట్లు కొడుతున్నారా? నేను టెలిఫోన్ చేసి తెప్పించిన చెన్నై రేట్లకు, ఇక్కడ రేట్లకు వ్యత్యాసం చెబుతున్నాను. అందులో తప్పేమి ఉంది? అక్కడ హాఫ్ బాటిలో రూ.108 ఉండగా ఇక్కడ రూ.116 ఉంది, అక్కడ రూ.54 క్వార్టర్ ఉండగా ఇక్కడ రూ.58 ఉన్నది, అక్కడ రాయల్ ఛాలెంజ్ రూ.452 ఉండగా ఇక్కడ రూ.554 ఉంది, అక్కడ హాఫ్ బాటిల్ రూ.227 ఉండగా ఇక్కడ రూ.285 ఉంది, అక్కడ క్వార్టర్ రూ.114 ఉండగా ఇక్కడ రూ.144 ఉంది. మంత్రిగారిని నేను ఒక్కటే కోరుతున్నాను. ఎ, బి, సి, డి క్లాసిఫికేషన్స్ ఏమైపోయాయి? ఈ క్లాసిఫికేషన్స్ రేటు మీద ఆధారపడి చేశారా, ప్రాడక్ట్‌మీద ఆధారపడి చేశారా, క్వాలిటీ మీద ఆధారపడి చేశారా? 1997–98 నుండి ఎ, బి క్లాసిఫికేషన్స్‌లో ఉన్న సరుకుకు 10% ఎక్సైజ్ డ్యూటి మినహాయింపు ఇచ్చారు. ఇది వాస్తవమా, కాదా? 10% ఎక్సైజ్ డ్యూటి మినహాయింపు ఇచ్చినప్పటికీ తమిళనాడు కంటే రేట్లు ఎక్కువగా ఉంటాయా? 1993–94 కంటే రేట్లు తగ్గాలి కదా? 10% ఎక్సైజ్ డ్యూటి మినహాయింపు ఇవ్వటంవలన ఐ.ఎం.ఎఫ్. ఓనర్లకు, మద్యపానం ఉత్పత్తిదారులకు లాభం కాదా అని నేను అడుగుతున్నాను. మీరు ఆ లాభాన్ని పంచుకుంటున్నారని నేను అంటున్నాను.
మ.12–30

మేము మద్యం కంపెనీలకు వత్తాసు పలుకుతున్నామని ఈరోజు ఆరోపణలు చేస్తున్నారే నేను ఛాలెంజ్ చేసి అడుగుతున్నాను ముఖ్యమంత్రి గారికి గానీ, మంత్రి గారికి కానీ ధైర్యముంటే వేయమనండి కమీషన్‌ను.దీన్ని కూడా టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌లో పెట్టమనండి. వాళ్ల సవాలును మేము స్వీకరిస్తున్నాము. మరి మా సవాలును కూడా స్వీకరించమనండి.దీనిని కూడా టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌లో పెట్టమనండి. మీకు ధైర్యం, నిజాయితీ ఉంటేనిరూపణ చేయండి. కమీషన్‌ను వేయండి. మీకు మైకు వచ్చింది కదా అని ఊరికే ఆరోపణలు చేస్తూ మీ ఇష్టం వచ్చినట్లు విమర్శిస్తే ఊరుకునేది లేదు.

(అంతరాయం)

శ్రీ జి.బుచ్చయ్య చౌదరిః మేడమ్ స్పీకర్, పాయింటాఫ్ ఆర్డర్.....

మేడమ్ స్పీకర్ః ఏం పాయింటాఫ్ ఆర్డరండీ.... What is your point of order?

శ్రీ జి.బుచ్చయ్య చౌదరిః మేడమ్ స్పీకర్, చేనేత కార్మికులకు సంబంధించి 304 ఇచ్చాము. ఇంకా చర్చించవలసిన సమస్యలున్నాయి. ఇంకా ఎంతో అజెండా ఉంది. అవన్నీ వదిలేసి డిబేట్ చేసినవే చేస్తూ ఉంటే మిగిలిన అజెండా ఐటమ్స్ ఎప్పుడురావాలి అధ్యక్షా?

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ః మినిస్టర్ ఫార్ ఎక్సైజ్........

(అంతరాయం)

శ్రీ తుమ్మల నాగేశ్వర రావుఃఅధ్యక్షా, గౌరవ మైసూరా రెడ్డి గారు చెప్పినట్లు పేద ప్రజలకు సంబంధించిన సమస్య కాబట్టి ఒక్క ఏ -క్యాటగిరీ మీద మేము పర్ఫెక్ట్‌గా ఉన్నామనేది వాస్తవం . తమిళనాడు కంటే ఒక్క పైసా కూడా ఏ క్యాటగిరీక్రింద ఆధ్రప్రదేశ్‌లో ఎక్కువ లేదు.

డా.ఎం .వి.మైసూరా రెడ్డిః ఎక్సైజ్ ట్యాక్స్ వేశారు కదా.

శ్రీ తుమ్మల నాగేశ్వర రావుః అధ్యక్షా, ఎక్సైజ్ ట్యాక్స్ వేసినా కూడా దాని మీదనే వేశాము తప్ప మిగతా క్యాటగిరీస్ మీద ఎక్కడా తగ్గించలేదు. ఓ -క్యాటగిరీమీద కావాలనే పేద ప్రజలను ఐ.డి. నుండి రక్షించడం కోసం క్రియేట్ చేసి తగ్గించిన మాట వాస్తవం.కావాలంటే డిఫరెన్షియేట్ చేసుకోవచ్చు. కామన్ బ్రాండ్స్ ఏవైతే ఉన్నాయో అవి ఆంధ్రప్రదేశ్‌లో యునైటెడ్ త్రిబులెక్స్ రమ్ 298---296 అదేవిధంగా త్రిబులెక్స్ రమ్ ఓల్డ్ కాస్ట్ 399---399 హేవర్డ్స్ విస్కీ 319--312 చొప్పున ఉన్నాయి ఒకటి రెండు రూపాయలు ఒకసారి అక్కడ ఒకసారి ఇక్కడ తేడా ఉంది తప్ప కన్‌జ్యూమర్‌కు ఎక్కడ కూడా ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ ఉండడం కాని, తమిళ్‌నాడులో తక్కువ ఉండడం కాని జరగలేదు. తమిళనాడు యొక్క ట్రేడ్ పాలసీ వల్లనే అక్కడ తక్కువ ఉండడానికి అవకాశముంది.ఆంధ్రప్రదేశ్ భారతదేశంలోని డిస్టిలరీస్అందరికీ ఓపెన్ మార్కెట్‌గా ఉంది కాబట్టి ఎవరైనా వచ్చి ఇక్కడ లో కొటేషన్స్ చేసుకోవచ్చు. అమ్ముకోవచ్చు. కాని తమిళనాడులో అలాంటి అవకాశాలు లేవు. కేవలం ఐదుగురు డిస్టిలరీస్ మాత్రమే తమ 30 బ్రాండ్లను అమ్ముకునే విధంగా అక్కడున్నటువంటి ఓనర్స్‌కే దక్కేటటువంటి ప్రయత్నాలు చేస్తున్నారు. అక్కడ వ్యాపారం మొత్తం వీరి చేతుల్లోనే ఉంది. వేరే వాళ్లు ఎంటర్ కావడానికి వీలు లేదు. అక్కడ ఉన్నటువంటిచరిత్రాత్మక విధానం వలననే తరతరాలుగా తమిళనాడులో గత 20 సంవత్సరాల నుండి ఆ రేట్లు అక్కడ ప్రివేల్ అవుతున్నాయి. కాని ఆ పద్ధతి మన రాష్ట్రంలో లేదు. ఇండియాలో ఉన్నటువంటి అన్ని డిస్టిలరీస్‌కు ఓపెన్ టెండర్స్ పెట్టాము. ఈ సి, డి క్యాటగిరీల మీద నేషన్‌వైడ్‌గా టెండర్స్ పిలుస్తున్నాము. ట్రాన్స్పరెంట్‌గా పిలుస్తున్నాము . ఇక్కడున్నటువంటి అధికారులందరూ సత్య హరిశ్చంద్రులా అని అన్నారు. సత్య హరిశ్చంద్రులని అందరు నమ్మిన వారినే 15 మందితో కమిటీ వేసి ఎవాల్యుయేట్ చేయించాము. నాన్ ఇంటిగ్రేటెడ్ ఆఫీసర్లు మాత్రమే ఈ నెగోషియేషన్స్ కమిటీ గానీ, ధరల నిర్ణాయక కమిటీకానీ ఈ ఏపీబీసీ విషయంలో మొదటి నుండీ ఉపయోగించుకుంటున్నాము. కాబట్టి ఎక్కడ కూడా తప్పు చేయలేదు. తమిళనాడులో కేవలం చారిత్రాత్మకమైన ట్రేడ్ పొజిషన్‌ను, ఆంధ్రదేశం, మిగతా రాష్ట్రాలలో ఉన్న ట్రేడ్ పొజిషన్‌ను బట్టి, ఇక్కడున్న పాపులారిటీని బట్టి, ఆ బ్రాండుల యొక్క వాల్యూ, ఇక్కడి ప్రజలకున్నటువంటి ఇంటరెస్ట్ కొద్దీ వాళ్లిష్టమైతే కొనుక్కునే పద్ధతి తప్ప ఇక్కడే కొనమనే రెస్ట్రిక్షన్ లేదు.రీటైలర్స్‌ను మేము ఆర్గనైజ్ చేసే చేసే పద్ధతి లేదు. కేవలం అన్ని బ్రాండ్స్‌ను కూడా వయబుల్ చేస్తున్నాము. కాబట్టి ఇందులో ఎవరూ ఏమీ

ఊహించడానికి ఏమీ లేదని, ఊహించినా అది వాస్తవం కాదని గౌ.సభ్యులకు మనవి చేస్తున్నాను. కాబట్టి ఇందులో వేరే ఉద్దేశాలు లేవు. మీకు వాస్తవాలు తెలుసు. తెలిసీ రాజకీయం చేయడం సమంజసం కాదని విజ్ఞప్తి చేస్తున్నాను.

(అంతరాయం)

MADAM SPEAKER: No, I will close this issue now. Let us now go to regular agenda.

(అంతరాయం)

No, I will not allow. మీరు అడిగిన వాటన్నిటికీ జవాబు చెప్పారు కదా మంత్రి గారు. No, I will not allow. What do you mean by 'No'? I have given you 1 1/2 hous' time. లెవనో క్లాక్ స్టార్ట్ చేసి .. ఇప్పుడు 12-35 అవుతున్నది. గంటన్నర టైం ఇవ్వడం జరిగింది. అజెండాలో తరువాత బిజినెస్ ఉంది. అజెండాకు వెళ్లవలసిన అవసరముంది. Now I will not allow anybody. మీరు అడిగిన వాటన్నిటికీ మంత్రి గారు క్లారిఫై చేయడం జరిగింది నౌ ఐ విల్ నాట్ అలౌ ఎనిబడీ....

(అంతరాయం)

శ్రీ నోముల నరసింహయ్య: మేడమ్ స్పీకర్, ఈ 304కు సంబంధించి తమరి ఛేంబర్స్‌లో రికార్డ్స్ అన్నీ చూపించారు. దానికి సంబంధించి అడుగుతున్నాను. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వారిచ్చిన రిపోర్టులోని ఫైండింగ్స్ ప్రకారం మూడవ అంశంలో "It may also be pertinent to mention that the process of fixing of price in the manner it was done had caused wrongful loss to the A.P.B.C.L. and wrongful gain to the supplier." ఈ మాటలు నావి కాదు మేడమ్ It is not a report of C.P.I.(M) Party or any other party. It is the report of the Vigilance and Enforcement Department. దీని మీద రిలై కావాలి. మనం ఆ రోజు అనుకున్నాము. కాబట్టి విజిలెన్స్ రిపోర్టు ఏమైనా వాస్తవాలను వెలికి తీసినట్లయితే దాని మీద ఖచ్చితమైన విచారణ జరిపించవలసిందేనని అనుకున్నాము. కలకత్తాకు సంబంధించి ఏఐఆర్,1971 గురించి గౌరవ మంత్రివర్యులు రామకృష్ణుడు గారు ఉటంకించారు ఈ మ్యాటర్ డిస్పోజ్ ఆఫ్ కాలేదు. మనకు ఆ సిమిలర్ కేసుకు సంబంధంలేదు. ఈ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రిపోర్ట్ ప్రకారం .....

శ్రీ వై.రామకృష్ణుడు: మేడమ్ స్పీకర్......

శ్రీ నోముల నరసింహయ్య: అయ్యా మంత్రి గారూ, మీరు మళ్లీ మాట్లాడవచ్చును. మీకు మైకు వెంటనే వస్తుంది. మళ్లీ మాకు అవకాశం రాదు. కాబట్టి నన్ను పుర్తిగా చెప్పనివ్వండి...

శ్రీ వై.రామకృష్ణుడు: అధ్యక్షా, నేను చదివిన ఏఐఆర్1971ను వక్రీకరించి చెబుతున్నారు గౌ.సభ్యులు. కేస్ ఆల్‌రెడీ హైకోర్టులో డిస్పోజ్ అయ్యింది. పిటిషనర్‌కు ఫేవర్‌గా డిస్పోజ్ అయ్యింది. అయినప్పటికీ Government has not kept quiet. We have appealed again once it is disposed of. It is ready for disposal again. At this stage we need not appoint another Commission to go into this mattrer.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, నేను వేరే వివరాలలోకి పోవడం లేదు. మన విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రిపోర్టులోనే ఎక్సెస్ పేమెంట్ వల్ల రీటైలర్స్ బాగా లాభపడ్డారని, ప్రయివేట్ పర్సన్స్ లాభపడుతున్నారని ఉంది. ఇది వాస్తవమే కదా.

దీనిని బట్టి కొన్ని కోట్ల రూపాయలు ప్రభుత్వానికి నష్టమే కదా. ముఖ్యమంత్రి గారికి ఈ విషయం తెలియదు. He is not a culprit. దీనికి సంబంధించి ఆయన దోషి కాదు. నేను వారిని తప్పు పట్టడం లేదు. కాని దోషులను మనం శిక్షించవలసిన అవసరమున్నది కదా. కాని వారిని రక్షించడానికి ప్రయత్నం చేస్తున్నాము చూడండి అది సరియైనది కాదు కదా?

మ 12.40

అధ్యక్షా, నేను మనవి చేసేదేమంటే, కోర్టులో ఇప్పటికీ పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగేషన్ వుందని మంత్రిగారు చెప్పారు. అది వాస్తవమే . కమిషన్‌కు కావలసిన సమాచారం గాని, రిపోర్టుకు కావలసిన విషయాలు గాని మనం ప్రొవైడ్ చేయలేదని అనేక రకాలుగా ఆధారాలున్నాయి. ఆసక్తి వుంటే పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్‌లో మమ్ములను కూడా ఇంప్లీడ్ అవ్వమని అంటున్నారు. విషయానికి సంబంధించి మీకు పూర్తి వివరాలున్నాయి, it goes against you only. ఇక్కడ రిపోర్టు వుంది. మీరు పారదర్శకతకు మారుపేరు కాబట్టి థరో ఎంక్వైరీ చేయవలసిన అవసరం వుంది. ప్రక్షాళన చేసుకోండి. 1993కంటె ముందే ఆ రేటు వుందని చెబుతున్నారు. ఈ మొత్తం విషయానికి సంబంధించి తమరి ఛేంబర్‌లో మాట్లాడిన తర్వాత మంత్రిగారు ప్రెస్ మీట్ పెట్టారు, అధికారులు ఆ ప్రెస్ మీట్‌లో వున్నారు, అది ఎంతవరకు సబబు? ఎవరి కొమ్ము కాస్తున్నారు? ఈ కార్యక్రమాలు జరుగలేదని ఎవ్వరూ అనడం లేదు. ఎక్సైజ్ విధానానికి సంబంధించి మార్పులు చేసిన సందర్భంలో అఖిలపక్షాల వారిని పిలిచారు. అందరినీ పిలిచి చర్చించారు. అయితే 2.7 క్లాజు గురించి ఏమీ చెప్పలేదు. అంత రహస్యంగా మార్పులు చేయాలా? అంత రహస్యంగా ఆ క్లాజును తొలగించాలా? మన డబ్బు వందల కోట్లలో ప్రైవేటు వారికి పోతోంది. నాప్రక్కన వున్న వారు మాట్లాడుతూ, రూ.18కోట్లు పోతోందని అన్నారు, ఇంతకైతే అంతో ఇంతో పోతోంది కదా. ఈ విషయం గురించి ఆలోచించండి. అధ్యక్షా, ఒకటైతే నిజం, ఈ విషయానికి సంబంధించి జరిగిన చర్చల్లో మంత్రిగారు పూర్తిగా, అంత మంచిగా సమాధానం చెప్పలేదని చెప్పి ముఖ్యమంత్రిగారు కోప్పడినారు, అందుకే ఇప్పుడు ఎక్సైజ్ మినిష్టర్‌గారు చాలా ఫెరోషియస్‌గా సమాధానం చెబుతున్నారు. ప్రభుత్వ చిత్తశుద్ధి నిరూపించుకోవడం కోసం, దుబారాను బయటపెట్టడానికి కచ్చితంగా న్యాయ విచారణకు ఆదేశించివలసిన అవసరం వుంది. హైకోర్టులో వున్న కేసుకు కూడా ఇది బార్ కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, మొన్న 304 క్రింద డిస్కషన్ వచ్చిన తర్వాత, ఈ విషయానికి సంబంధించి మీ ఛేంబర్‌కు మమ్మల్నందరినీ పిలిచినపుడు ఫైల్స్ అన్నీ కూడా చూడడం జరిగింది. అ సందర్భంగా నేను రెయిజ్ చేసిన ఇష్యూపై సమాధానం చెబుతూ, 1993లోనే రేటు తక్కువ వుందని వాళ్లు చెప్పారు. ఇంత తక్కువ వుంది, అక్కడికి ఇక్కడికి డిఫరెన్స్ ఏమిటి అన్నపుడు కొన్ని విషయాలు మాత్రమే మా దృష్టికి వచ్చాయి. సెల్లింగ్ ప్రైస్ విషయంలో, కన్జూమర్ ప్రైస్ విషయంలో మాత్రం తమిళనాడు, ఇక్కడ ఒకటే అని చెప్పారు. అదేవిధంగా 1993లో పర్చేజ్ చేసినపుడు అసలు 1993 కంటె ముందు ఈ డిపరెన్స్ వచ్చింది, ఎందుకు వచ్చింది, అక్కడికంటె ఇక్కడ ఎక్కువ ఎందుకు ఇచ్చారు, అప్పుడు ఎందుకు ఈ నిర్ణయం తీసుకున్నారని అడగడం జరిగింది. అప్పుడు వాళ్లు చెప్పిందేమంటే, మనకంటె తమిళనాడులో ముందు నుంచీ కూడా తక్కువే వుందని చెప్పారు. మాదగ్గర ఎక్కువ వుందని, వాళ్ల దగ్గర తక్కువ వుందని చెప్పారు. దీన్ని తగ్గించడం కోసం నలుగురు ఆఫీసర్స్‌తో ఒక కమిటి వేశారు. రేట్ల నిర్ణయం కోసం అప్పుడు వున్నటువంటి ప్రభుత్వం ఆనాడు వున్నటువంటి అధికారులతో కమిటి వేశారని వాళ్లు చెప్పారు. ఆరోజు రేట్లను డిసైడ్ చేయడానికి వేసిన కమిటీలో ఎవరైతే అధికారులున్నారో, వాళ్లే ఈరోజు రేట్లను డిసైడ్ చేసిన వారిలో వున్నారు. 1993 ను బేస్‌చేసుకుని 1997-98 లో ఒక కమిటి వేశారు. ఆ తర్వాత ఇక్కడ 2.7 అనే ఒక క్లాజును పెట్టారు. 2.7 క్లాజు అంటే ఏమిటంటే, కాంట్రాక్ట్ అగ్రిమెంటులో మనకు ఇచ్చిన దానికంటె మిగతా ప్లేసెస్‌లో ఎక్కడా కూడా రేటు తక్కువగా వుండడానికి వీలు లేదు. ఆవిధంగా కండిషన్ పెడితే వేరే ప్లేసెస్‌లో రేట్లను తగ్గించకుండా వుంటారనే ఉద్దేశ్యంతో టెండర్ నోటీసులో ఆ విధంగా క్లాజును పెట్టారు. వాస్తవంగా అయితే ఆ రేటుకు ఇవ్వమని వాళ్లు చెప్పారు. ఆవిధంగా వారు ఇవ్వమని చెప్పినపుడు రేటును ఎవరు నిర్ణయం చేశారంటే, ఇది చాలా క్రిటికల్ ఇష్యూ కాబట్టి, ఇక లాభం లేదని చెప్పి నాలుగైదు మంది ఆఫీసర్లతో, అందులో పోలీలు వాళ్లు, విజిలెన్స్ ఆఫీసర్స్‌ను పిలిచారు కాని వారు రాలేదు, ఎక్కడైనా

లూప్‌హోల్స్ వుంటే కనుక్కోవడానికి ఎసిబి  కి సంబంధించిన అధికారులతో కమిటి వేశామని,  వారంతా కలిసి నిర్ణయం తీసుకున్నారని చెప్పడం జరిగింది.       ఆ తర్వాత వాళ్లు చెప్పినదేమంటే,  2.7 క్లాజును మేము ఇంప్లిమెంటు చేయలేకపోయాం, కాబట్టి అల్టిమేట్‌గా మా ముందు వున్న ఆప్షన్ ఒక్కటే,  ఆ పర్టిక్యులర్ బ్రాండును మనం కొనుక్కోకుండా వదలేయడమా, లేకపోతే ఎక్కువ పే చేయడమా, లేదా రేటును వాళ్లతోటే తగ్గించడమా, వాళ్లతో రేటు తగ్గింపజేయడానికి పాజిబిలిటీ లేదు కాబట్టి, మనకు మార్కెట్‌లో మేజర్ సేల్స్ అదే వుంది కాబట్టి, మనం కనుక ఈ బ్రాండును పుష్ చేయకపోతే మనకు రావలసిన ఇన్‌కమ్  రాదు, ప్రక్క రాష్ట్రాలకు వెళ్లి తప్పుడు మార్గంలో తెచ్చుకుని జీరో రెవెన్యూ చేస్తారని  ఈ క్లాజును తొలగించి  యాజ్ యిట్ ఈజ్ గా  ఆ రేట్లే ఇవ్వడం జరిగిందని  చెప్పారు.     ఆ తర్వాత  దీనికి సంబంధించి కుంభకోణం జరిగిందని పేపర్లలో వచ్చింది.  అదేవిధంగా విజిలెన్స్ రిపోర్టు కూడా ఇచ్చారని, పేపర్లలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈవిషయానికి సంబంధించి పబ్లిసిటీ వచ్చిందని,  పోతే పోయిందని చెప్పి జాగ్రత్తపడదామని  ఈ బ్రాండుకు సంబంధించి రేటు విషయంలో మళ్లీ డిస్కస్ చేసి ఈ బ్రాండును కొనడానికి వీలు లేదని చెప్పి కొనడం మానేశామని అన్నారు.    అయితే తమ బ్రాండును ప్రభుత్వం  కొనితీరాలి, తమ బ్రాండును గవర్నమెంటు చేత  కొనిపించి న్యాయం చేయమని కోరుతూ ఆ  పర్టిక్యులర్ కంపెనీ వారు కోర్టుకు వెళ్లారు.     ఈ బ్రాండును కన్సిడర్ చేయమని కోర్టు చెప్పడం జరిగింది.   అయితే కోర్టు ఆర్డర్స్ ఇంప్లిమెంట్ చేయకుండా వీళ్లు ఏమి చేశారంటే,  ఈ కోర్టు ఆర్డర్ వల్ల మనకు నష్టం వస్తుంది, అవసరమనుకుంటే గవర్నమెంట్ అప్పీలుకు వెళుతుందని  చెప్పారు.

మన ముందున్న సమస్య ఏమంటే, అసలు ఈ రేటు డిఫరెన్స్ ఎందుకు వచ్చింది?   ఎందుకు ఎక్కువగా వుంది, ఇది కరెక్టా, కాదా?   విజిలెన్స్ వాళ్లను రమ్మంటే రాలేదు.   వాళ్లు తర్వాత రిపోర్టు ఇచ్చారు.   ఈ రిపోర్టును ఇంప్లిమెంట్ చేయాలా? వద్దా? దాన్ని ఇంప్లిమెంట్ చేయవలసిన బాధ్యత ఎవరిది?  అనేది ఇక్కడ వుంది.       అధ్యక్షా, రెండు విషయాలు నేను చెప్పదలుచుకున్నాను.   ఎకౌంట్స్ మానీటరింగ్, ఆడిటింగ్ విషయం వచ్చినపుడు రెండు అర్థాలు వస్తాయి.    నాదగ్గర ఒక చిన్న ఎగ్జాంపుల్ వుంది.   మా దగ్గర సేల్స్‌ట్యాక్స్‌కు సంబంధించి ఒక చెక్‌పోస్ట్ వుంది.  ట్యాక్స్ ఎగ్గొట్టే వారిని పట్టుకుని వారిచే ట్యాక్స్ కట్టిస్తారు అక్కడ వుండే ఆఫీసర్స్ .      లారీలు చెక్‌పోస్ట్ గుండా పోకుండా  ఆ చెక్‌పోస్టుకు ఒక ఫర్లాంగు దూరంలో వేరే దారిలో పోతున్నాయని చెప్పి ఒక ఆఫీసర్  అక్కడికి వెళ్లి లారీలను ఆపుజేసి లక్ష రూపాయల పెనాల్టీని కలెక్ట్ చేశారు.   తర్వాత చెక్‌పోస్టును వదలిపెట్టి వెళ్లి వాళ్లను ఎందుకు పట్టుకున్నావని ఆ పర్టిక్యులర్ ఆఫీసర్‌ను సస్పెండ్ చేయడం జరిగింది.   ట్యాక్స్ ఎగ్గొడుతున్నారని చెప్పి ఆవిధంగా చేస్తే,  అతను కరెక్ట్ చేసినట్లా, లేక తప్పు చేసినట్లవుతుందా?   ఆడిట్ వాళ్ల దృష్టిలో  చెక్‌పోస్టు వదలిపెట్టి వెళ్లాడని, రూల్స్ పట్టించుకోలేదని చెప్పి అతని మీద  యాక్షన్ తీసుకున్నట్లుంది.    ఎవరైతే  నిర్ణయాలు తీసుకుంటారో, వాళ్ల గురించి ఏ రకంగానైనా అనుకోవచ్చు,  ఏ విధంగానైనా అనుకోవడానికి అవకాశం వుంది.     ఈ పర్టిక్యులర్ విషయంలో అధికారులంతా కలసి డిసైడ్ చేశారు.   దానికి సంబంధించి కోర్టు ఆర్డర్ వచ్చింది కాబట్టి, ఆ కోర్టు ఆర్డర్‌ను ఇంప్లిమెంట్ చేసింటే  ఈ ప్రాబ్లమ్ వుండేది కాదు.

మ. 12.50

అధ్యక్షా మనం    in the good interest, in the good faith    ఆఫీసర్సు ఎవరైతే నిర్ణయం తీసుకున్నారో, వారైనా అదే పని చేశారు.  నలుగురు ఆఫీసర్సు తీసుకున్నటువంటి నిర్ణయం .  1993లో తీసుకున్న నిర్ణయం, దానిని చేశారు.  లేటర్‌గా ఎక్స్టెండ్ చేసి, 12మందితో కమిటీ వేసి నిర్ణయం తీసుకున్నారు.  కాబట్టి మనం దానిని ఎక్కువగా లాగకుండా వదలి వేసి ఫర్దర్‌గా చర్చకు వెళ్లాలని కోరుతున్నాను.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావుః అధ్యక్షా, చారిత్రకంగా  ఎందుకు తేడా ఉందో చెప్పాను.  దానిని ఈ ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచి గత నాలుగు సంవత్సరాలలో , 1998లో పార్షియల్ ప్రొహిబిషన్‌ను రిలాక్సేషన్ చేసిన తరువాత ఇమ్మీడియట్‌గా 70 శాతం ఉన్న మార్కెట్ షేర్స్‌ను అవాయిడ్  చేస్తూ రాష్ట్రంలో ఉన్న వ్యాపారస్తులకు అప్పుడున్న స్టాక్స్‌ను, అప్పుడున్న మార్కెట్ రేటును

ఫాలో కావలసిన పరిస్థితి వచ్చింది. అందుకని మేము నెగోషియేషన్ చేసిన తరువాత సీరీస్ ఆఫ్ మీటింగ్స్ అయిన తరువాత ఆప్షన్ 70 శాతం మార్కెట్‌ను వదులుకోవడమా లేక వేరే బ్రాండుకు వెళ్లడమా అన్నప్పుడు, ఇప్పటికిప్పుడు మార్కెట్‌ను వదులుకుంటే, రాష్ట్రంలో గవర్నమెంట్ యొక్క రెవిన్యూ దెబ్బతింటుందనే ఉద్దేశ్యంతో, ఆ సంవత్సరం అలా చేసిన మాట వాస్తవము. తరువాత సబ్‌సిక్వెంట్ ఇయర్‌లో వేరే క్యాటగిరీస్‌లో నేషన్ వైడ్ గా టెండర్సు పిలిచి, వేరే కంపెనీస్‌కు, వేరే బ్రాండ్సును ఈ రాష్ట్రంలో ఇంట్రడ్యూస్ చేయించి, ఆల్ ఇండియా లెవెల్‌లో ఓపెన్ మార్కెట్ పెట్టి, ఆ బ్రాండును, ఈ మోనోపొలీని తగ్గించుకుంటూ చేశాము. 2.7 క్లాజ్‌ను ఒక ఇంటెన్షన్‌తో పెట్టాము. టెండర్ వేసేటప్పుడు ఆ వ్యాపారస్తులకు కంపెనీలకు తగ్గుతారని ఇంట్రడ్యూస్ చేసిన మాట వాస్తవము. 70 శాతం మార్కెట్ షేర్ ఉన్నప్పటికీ, వారు ఇష్టపడకపోయినప్పటికీ, ఇంటెన్షనల్‌గా రెవిన్యూ కోసం, గవర్నమెంట్ విధానం ప్రక్కకు పెట్టి, ఆ సంవత్సరం ఇంక్లూడ్ చేశాము. టెండర్ ఫైనల్ చేసిన తరువాత, నెక్స్ట్ ఇయర్ విజిలెన్సు రిపోర్టు యొక్క కామెంట్సు, యాడ్వర్సు రిపోర్ట్సు కాని, తరువాత ఈ రెండు సంవత్సరాలలో ఇతర కంపెనీలు ఈ మార్కెట్‌లో ఇంట్రడ్యూస్ చేయడం వల్ల 50 శాతం – 50 శాతం, వేరే కంపెనీలు కూడా మార్కెట్ షేర్‌లోకి వచ్చాయి. అప్పుడు మేము 2.7 క్లాజ్ లేకపోయినా, 2000లో ఈ కంపెనీలను రిజెక్టు చేశాయి. ఈ కంపెనీల ఓనర్సు ఎవరో తెలుసు. ఏ పార్టీకి సంబంధించిన వారో జగానికి తెలుసు. కోర్టులో డైరెక్షన్ ఇచ్చిన తరువాత అయినా సరే, ఈ మార్కెట్‌లోకి ప్రవేశించవచ్చు అనుకున్నారు. కోర్టును ధిక్కరించి, కన్జూమర్స్ యొక్క ఇంట్రస్టు, ప్రభుత్వానికి రు.40కోట్లు వచ్చిన రిస్క్ తీసుకొని, ఆ కంపెనీలను ఎప్పుడు రిజెక్ట్ చేశామో, కోర్టులో కూడా కోర్టు యొక్క ఆర్డర్‌ను ప్రభుత్వం ఖాతరు చేయలేదో, అప్పుడు ఇది చర్చకు వచ్చింది. గత రెండు సంవత్సరాల క్రితం తీసుకున్న నిర్ణయం సంవత్సరం తరువాత అదే రిప్లై ఫైనల్ చేసిన తరువాత, మూడు సంవత్సరాలు ఇదే సభ మీ సమక్షంలో మూడుసార్లు బడ్జెట్ సమావేశాలు నిర్వహించింది. కోర్టు ఆర్డర్‌ను కూడా ఖాతరు చేయని పరిస్థితులలో ఈ కంపెనీలు ఎవరి వద్దకు పోయాయి? ఈ రోజెందుకు చర్చకు వచ్చింది? రాష్ట్ర ప్రజలను గమనించమని మీ ద్వారా అడుగుతున్నాను. కాబట్టి ఆ రొయ్యలని ఎవరు ఊహించుకున్నారో, ఆ రొయ్యలు ఎక్కడికి రావాలని కోరుకుంటున్నారు? ఎవరు తినాలని కోరుకుంటున్నారు? వాటిని తేల్చాలి. అందుకని మేము మార్కెట్ పోర్సుకు పోయాము. రిస్ట్రిక్షన్ చేయడానికి పోయాము, తగ్గించడానికి ప్రయత్నం చేశాం, తగ్గించాము. తగ్గించిన తరువాత కూడా కోర్టు ఆర్డర్సును ఖాతరు చేయలేదు. అందువల్ల ఈ సమస్యను తెచ్చారు. ఇది కేవలం రాజకీయం కోసం, వారి యొక్క పార్టీ ప్రముఖులను రక్షించుకోవడం కోసం . వారు ఎంత వాదించినా, ఎంత ప్రొవోక్ చేసినా, అటువంటి కంపెనీలకు ఈ ప్రభుత్వం వత్తాసు పలికే అవకాశం లేదు. ఓపెన్ మార్కెట్‌లోకి వచ్చి నెగోషియేషన్ లేకుండా ఫ్రీ మార్కెట్ చేయాలని, వారి కడుపులో ఉందేమో కాని అది కూడా వారికి సాధ్యం కాదు. ప్రతి పైసా కూడా ఈ రాష్ట్ర అభివృద్ధి కోసం ఖర్చు పెడతాము. ఇంతకంటే బెస్ట్ పాలసీ, ఇంతకంటే బెస్ట్ నెగోషియేషన్సు చేసే పద్ధతి ఉంటే గౌరవ సభ్యులను చెప్పమని చెబుతున్నాను. ఇంత కంటే తక్కువ ఇచ్చే కంపెనీలు ఉంటే ప్రవేశ పెట్టమని చెబుతున్నాను. ఇంతకంటే రాష్ట్ర ప్రభుత్వం పెంచడానికి ఉంటే చెప్పమని చెబుతున్నాను. దీనిని రాజకీయం చేయవద్దు. రాజకీయం చేసినా కాదు, కాదు అని తెలియచేస్తున్నాను.

(అంతరాయం)

డా.ఎమ్.వి. మైసూరా రెడ్డిః అధ్యక్షా .............

మేడమ్ స్పీకర్ః మీరు క్లారిఫికేషన్సు అడిగారు. ఈ డిస్కషన్సు ఎంతవరకు చేస్తారు? మీరు క్లారిఫికేషన్సు అడిగారు. ఐహావ్ గివెన్ ఆపర్చునిటీ. ప్లీజ్ లిజన్ . కూర్చోండి. కూర్చోండి. రాజశేఖర్ రెడ్డిగారికి, ఇంద్రసేనారెడ్డిగారికి, నర్సింహయ్యగారికి అవకాశం ఇచ్చాను. మినిస్టరుగారు రిప్లై ఇవ్వడం జరిగింది. ఇంకా ఎంతసేపండీ? పదకొండు గంటలకు ప్రారంభించాము, ఒంటిగంట అవుతుంది. ఎంతసేపు డిస్కషన్ చేస్తాము?

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః మైకు ఎందుకు ఇవ్వరు? మాకు హక్కు లేదా?

మేడమ్ స్పీకర్ః మీకు ఆపర్చునిటీ ఇవ్వడం జరిగింది.

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః మేడమ్ మేము క్లారిఫికేషన్స్ అడగాలి. ఆయన ఏదైతే అలిగేషన్ చేశారో, అలిగేషన్‌కు జవాబు చెప్పాను. నాకు హక్కు ఉంది. కాబట్టి అలిగేషన్ చేశాక మీరు ఇవ్వాలి.

మేడమ్ స్పీకర్ః నేను మీకు అవకాశం ఇవ్వలేదా?

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః మేడమ్ మంత్రిగారు ఏమన్నారు? ఎవరో కోర్టుకు వెళితే వారి తరపున వాదిస్తున్నానంట. ఇంత వక్రంగా చిత్రించడం అన్యాయం .

(అంతరాయం)

అరుపులే తప్ప వ్యూహంలో అరుపులేనేమో చెప్పేది.....అది కాదు. ఒక కంపెనీ వారి పేరు కూడా చెప్పాను. ఈ కంపెనీ కేసులు పెండింగులో ఉన్నాయి. కాబట్టి ఎంక్వైరీ వేయమని అన్నాము. ఆ కంపెనీలకు సపోర్టు చేసినట్టా?

(అంతరాయం)

మ. 1.00

ఈ కంపెనీలు కోర్టుకు వెళ్లాయి? మాకు సంబంధం లేదు. అది రేటు కాంట్రాక్టుకు సంబంధించిన విషయం . ఆ కంపెనీలవి లేబుల్సు మార్చి తీసుకుంటున్న విషయం నిజం కాదా? కంపెనీలు ఓల్డ్‌వి, న్యూ అని చెప్పి ఈ ప్రభుత్వం ఆ కంపెనీల సరుకు తీసుకుంటుంది. ఎ- క్యాటగిరీ పేదవారికి సంబంధించింది. ఎ- క్యాటగిరీలో రేట్సు ఎక్కువున్నాయి. ప్రొక్యూర్‌మెంట్ ప్రైస్ ఇంతా? వారికి ఎక్కువ ఇస్తున్నారు. ఎ క్యాటగిరీ పర్టిక్యులర్ కంపెనీకి తమిళనాడులో ★★* ఒక కంపెనీకి మోనోపలీ చేస్తున్నారు. అక్కడ ★★ మోనోపలీ చేస్తూంటే, దానికంటే ఎక్కువ రేట్సు ఇస్తున్నారు. అంటే ★★ ఒకటే కంపెనీ, ఏ బ్రాండ్ లేకుండా అమ్ముకుని తింటుంది.★★ అటువంటి కంపెనీకి మరల రేట్సు ఎక్కువ ఇస్తావు. కంపెనీల లేబుల్సు మార్చి, సప్లై తీసుకుంటూ, ఆ కంపెనీలకు వత్తాసు పలుకుతూ, కంపెనీలతో లాలూచీ పడికోర్టుకు పంపించారు. మరల కోర్టుకు అప్పీల్ చేసుకొని, మీరు కంపెనీకి వత్తాసు పలుకుతున్నారు. ఎవరిదైనా కాని, కాంగ్రెసు వారిదైనా కాని, సత్తా ఉంటే విచారణకు ఒప్పుకోండి. కంపెనీలకు వత్తాసు పలికే ఏ కంపెనీల గురించి ఆరోపణలు చేస్తున్నారో, ఆ కంపెనీలకు వత్తాసు పలుకుతున్నది ప్రభుత్వమే. వాటి నుండి ముడుపులు ముడుతున్నది.

(అంతరాయం)

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డిః అధ్యక్షా, నేను చెప్పేది పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఉందో, లేదో చెప్పండి. వారు మాట్లాడేప్పుడు ప్రక్కనున్న రాష్ట్ర ప్రభుత్వం ★★ విషయం ఇక్కడ మాట్లాడడం సరైంది మంచిది కాదు. ఒక సభలో ఉన్న వారు ఇంకొక సభ గురించీ, ఇంకొక రాష్ట్రం గురించి కాని ఎలిగేషన్సు చేయడం సరైనటువంటిది కాదు. ఈ రోజు కాంగ్రెసు ప్రభుత్వాలు ఎక్కువ పే

---

* Expunged as ordered by the Chair

చేస్తున్నాయి. ★★ ఏమి మాట్లాడుతున్నారు? వేరే రాష్ట్రం గురించి మనం మాట్లాడకూడదు. కాబట్టి మీరు ఏ రకంగా మాట్లాడుతున్నారో మాకు తెలుసు. దీని మీద రూలింగ్ ఇవ్వండి.

మేడమ్ స్పీకర్ః వారు ఒక రాష్ట్రం గురించి అన్నారు. మీరు చాలా రాష్ట్రాల గురించి అన్నారు.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డిః రికార్డ్సు నుండి తీసివేయండి.

మేడమ్ స్పీకర్ః ప్రక్క రాష్ట్రాల గురించి అన్నది, మీరన్నది, వారన్నది , I am expunging from the records.

శ్రీ తుమ్మల నాగేశ్వరరావుః రిజెక్టు అయిన ఈక్వేషన్సు అన్నీ చెప్పాను. లేబుల్సు తెలుసు అన్నీ తెలుసు. ఏదైతే ప్రక్క రాష్ట్రాలలో ఉన్న రేట్సుకు మేము ఆ బ్రాండ్సు తీసుకోమని రిజెక్టు చేశాము. వేరే బ్రాండు, వేరే క్వాలిటీ సుపీరియర్ అని చెప్పి ఇండెమ్నిటీ బ్రాండ్సు తీసుకొని 50 శాతం కలెక్షన్ చేసే అధికారం ఇప్పుడు ప్రభుత్వం దగ్గర ఉంది. తమిళనాడు బాటిల్సు కాని, ఆంధ్రకు సప్లై చేసే బాటిల్సు కాని , ఏ రోజుకు ఆ రోజు చెక్ చేసుకుంటూ కెమికల్ అనాలసిస్ చేసి, తేడా వస్తే అప్పుడే పే చేసి మా కన్స్యూమర్ చేసే ప్రతి పైసా వసూలు చేసే అధికారం ఈ ప్రభుత్వానికి ఉంది. లేదు, మీరు ఆ బ్రాండులో ఉన్నది ఇన్ఫీరియర్ క్వాలిటీ అని నిరూపించగలిగితే వి విల్ పే మనీ టు ది కంపెనీ. అధర్వైజ్ మీరు పే చేస్తారా?

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః అందుకనే ఎంక్వైరీ వేయమని అడుగుతున్నాము.

(అంతరాయం)

శ్రీ తుమ్మల నాగేశ్వరరావుః అందుకని సేమ్ బ్రాండ్ అనే మాట వాస్తవం కాదు. ఇక్కడి బ్రాండ్సు, ఇక్కడి క్వాలిటీస్ సుపీరియర్ క్వాలిటీవి. మైసూరా రెడ్డిగారి ఎలిగేషన్‌కు సంబంధించి బ్రాండ్సు ఒకటే కాదు.,క్వాలిటీలో ఒకటి కాదు. ఇండెమ్నిటీ బాండ్సు తీసుకున్నాము. సంతకం తీసుకున్నాము. అగ్రిమెంట్ తీసుకున్నాము. మాగుంట శ్రీనివాస రెడ్డిగారి కంపెనీకి లాస్ జరుగుతుందని, ఆ కంపెనీకి ప్రలోభం కోసం, వాటిని రక్షించడం కోసం తప్ప ఇంకొకటి కాదు. కంపెనీల గురించి తప్ప ఇంకొకటి కాదు అని తెలియచేస్తున్నాను.

( వి డిమాండ్ ఎంక్వైరీ అని కాంగ్రెసు సభ్యుల నుంచి నినాదాలు )

MADAM SPEAKER: Now, let us close the issue. రెండు గంటలు ఇవ్వడం జరిగింది. డిస్కషన్ చేశారు. I have given you ample time. Now, I will go to the 304 ie., to raise the matter regarding the problems relating to the weavers in the State.

(అంతరాయం)

(రోజుకు ముడుపులు 30 లక్షలు అని కాంగ్రెసు సభ్యుల నుంచి నినాదాలు )

శ్రీ వై.రామకృష్ణుడుః అధ్యక్షా, ఇందాకే చెప్పడం జరిగింది. రాజకీయం చేయదలచుకున్నారు తప్ప గవర్నమెంట్ చెబితే వినదలచుకోలేదు. మినిస్టరుగారు క్యాటగారికల్‌గా చెప్పారు. అయినప్పటికీ రాజకీయం చేయాలనే ఉద్దేశ్యంతో మిగతా ఇష్యూకు రాకుండా చేస్తున్నారు. ఈ డిస్కషన్‌లో ..........

(అంతరాయం)

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః హౌస్ ఆర్డర్‌లో లేకుండా మంత్రిగారు మాట్లాడుతున్నారు. ఇది అన్యాయం కాదా?

మేడమ్ స్పీకర్ః మీరు ఆర్డర్‌లో ఉండవచ్చు కదా. ఆర్డర్‌లో ఉంటే బాగుంటుంది. మీరు కూర్చోండి. కూర్చోకుండా డిస్టర్బ్ చేస్తే ఎలా? మైసూరా రెడ్డిగారు ఇదేమి పద్ధతి? మీరు సీనియర్ మెంబర్. మీరే చెప్పండి.

(కాంగ్రెసు సభ్యులు పోడియం వద్దకు వచ్చారు.)

(రోజుకు ముడుపులు 30 లక్షలు అని కాంగ్రెసు సభ్యుల నుంచి నినాదాలు )

SRI Y.RAMAKRISHNUDU: I am not going into the subject. A new subject has been raised on the Floor of the House on which I want to say. రాజకీయం చేయడానికి తప్ప ఇంకొకటి కాదు. మీరు అడిగిన ప్రతి దానికి సమాధానం చెప్పారు. క్యాటగారికల్‌గా సమాధానం చెప్పారు. టెక్నికల్‌గా, సబ్జక్ట్ వైజ్ క్లారిఫై చేసిన తరువాత ఈ విధంగా చేయడం బాగలేదు. అనుభవం ఉన్న మైసూరా రెడ్డిగారు ఈ విధంగా హౌస్‌ను స్టాల్ చేయడం మంచి సంప్రదాయం కాదు. కొత్త పాయింట్ వచ్చింది. రెయిజ్ చేయాలనుకున్నాను. సర్కమస్టెన్షియల్ ఎవిడెన్సు చూస్తూ మంత్రిగారు ఒకటే చెప్పారు. వారికి వినే ఓపిక లేకుండా పోయింది.

( వి డిమాండ్ ఎంక్వైరీ అని కాంగ్రెసు సభ్యుల నుంచి నినాదాలు )

(అంతరాయం)

ఫ్రీడమ్ ఆఫ్ రైట్స్ అనేది ఉంది. దాని ప్రకారం మన మెంబర్స్ హౌస్‌లో ఏ పని చేయకూడదో ఆ పని చేసినట్లయితే అది కంటెమ్ట్ ఆఫ్‌ది హౌస్ అవుతుంది. ప్రివిలేజ్ క్రిందకు వస్తుందని మీ ద్వారా సభ్యులకు తెలియచేస్తున్నాను. ఈ కేసులో మంత్రిగారు చెప్పిన ప్రకారం చూస్తే , ఈ కంపెనీ కాంగ్రెసు అభ్యర్థి ఎక్స్ ఎమ్.పి.కి సంబంధించింది. అంతే కాకుండా వారు కంపెనీ ఇంట్రస్టుతో ఈ విధంగా చేస్తున్నట్టుగా మంత్రిగారు చెప్పడం జరిగింది. అందుచేత if you look at the May's Parliamentary Practices పేజ్- 119లో " The acceptance by any Member of either House of a bribe .... "

(Interruptions)

I am on a point of order.

MADAM SPEAKER: He is on a point of order.

SRI Y.RAMAKRISHNUDU: " The acceptance of a bribe by any Member of either House or entering into an agreement with another person to advocate the points of questions in the House for pecuniary reasons. " This is very clear. చాలా క్లియర్‌గా ఉంది.

డా.ఎమ్.వి.మైసూరా రెడ్డిః మేము సాయంత్రం కూడా హౌస్ జరగనివ్వము.
మ. 1.10

శ్రీ కాగిత వెంకటరావు (మల్లేశ్వరం) ః మేడమ్, పాయింట్ ఆఫ్ ఆర్డర్ ..

(పోడియం వద్ద గల కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి తీవ్ర అంతరాయం )

మేడమ్ స్పీకర్ః పాయింట్ ఆఫ్ ఆర్డర్ వద్దా?

డా. ఎం.వి. మైసూరా రెడ్డిః హౌస్ ఆర్డర్‌లో లేనప్పుడు పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటండీ?

( We demand enquiry అంటూ కాంగ్రెస్ సభ్యుల నుంచి నినాదాలు )
( ఒక రోజుకు రు. 60 లక్షల ముడుపులు అంటూ నినాదాలు )

మేడమ్ స్పీకర్ః ఇదేం పద్ధతండీ? పాయింట్ ఆఫ్ ఆర్డర్ వద్దు, మినిస్టర్ ఫర్ లెజిస్లేటివ్ ఎఫైర్స్ మాట్లాడకూడదు. మీరు పోడియం వద్దకు వస్తారు. వెల్‌లో కూర్చుంటారు. ఏం పద్ధతి చెప్పండి?

( రోజుకు రు. 60 లక్షల ముడుపులు అంటూ నినాదాలు )

కోఆపరేట్ చెయ్యాలి. మీరు అడిగారు. ప్రభుత్వం చెప్పేది చెప్పింది. Please resume your seats ఇదేం పద్ధతి?

(పోడియం వద్ద గల కాంగ్రెస్ పార్టీ సభ్యులు మేడమ్ స్పీకర్‌తో ఎంక్వయిరీ నిమిత్తమై వాదన చెయ్యసాగారు.)

Donot ask all these things. You resume your seats. సభలో ఎట్లా ఉండాలో మీరు నేర్చుకోవాలి. ఇదేం పద్ధతి? 2 గంటల పాటు ఎలవ్ చేశాను.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు సభ్యులు 'వెల్'లో కూర్చున్నారు. )

మీరు మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి.

( We want enquiry అంటూ నినాదాలు కొనసాగించారు.)

ఏమిటండీ ఇది?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డిః మేడమ్, మంత్రిగారికే ఇవ్వండి మైక్. వారికే ఇవ్వండమ్మా.

శ్రీ ఆనం వివేకానంద రెడ్డి (నెల్లూరు)ః చెప్పండి మేడమ్.

మేడమ్ స్పీకర్ః ఏం చెప్పాలి? మీరు అడిగేది అడిగారు. గవర్నమెంట్ చెప్పవలసింది చెప్పింది. ఏమిటండీ ఇది?ఇదేం పద్ధతి?

(నెలకు రు. 18 కోట్ల ముడుపులు, ఎవడబ్బ సొమ్ము, ప్రజల సొమ్ము అంటూ నినాదాలు చెయ్యసాగారు.)

శ్రీ నోముల నర్సింహయ్యః మేడమ్, ...

మేడమ్ స్పీకర్ః మీరు వారికి చెప్పండి వింటారేమో? వారు చెబితే మీరు వింటారుగా.

(''వెల్'' లో ఉన్న సభ్యుల నుండి '' అసలు దొంగ ముందుకు రావాలి'' అంటూ నినాదాలు)

(తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు సభ్యులు వారి స్థానాలలో నిలబడి అభ్యంతరం చెప్పసాగారు.)

(దొంగలకు దొంగ ముఖ్యమంత్రి దొంగ, ఎక్సైజ్ దొంగ అంటూ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి నినాదాలు)

(రాష్ట్రప్రభుత్వం గోవిందా, గోవిందా, ముఖ్యమంత్రి, ఎక్సైజ్ మంత్రి గోవిందా గోవిందా అనే నినాదాలు)

SRI Y. RAMAKRISHNUDU: I want to appeal to the Members who are sitting in the Well. దీని మీద ఇంతకు ముందు ఒక రోజున డిస్కస్ చేశాము. ఈ రోజున కూడా డిస్కస్ చేశాము. గవర్నమెంట్ క్యాటగారికల్‌గా చెప్పింది. వారు శాటిస్‌ఫై కాలేదు. ఎంక్వయిరీ వేస్తేనే పని జరుగుతుందనే ఉద్దేశంతో, పూర్తిగా ప్రీ ఆక్యుపైడెడ్ మైండ్‌తో, ఏదో మనసులో పెట్టుకుని, హౌస్‌ను స్టాల్ చెయ్యడం మంచిది కాదు. ఇంకా 304 ఉంది. చాలా ముఖ్యమైనది. వీకర్ సెక్షన్స్‌కు చెందిన ఇష్యూస్. అవి కాకుండా, ఈ విధంగా హౌస్‌ను స్టాల్ చేసి, ప్రీ డిటర్మిన్డ్ మైండ్‌తో, సభలోకి వచ్చి, గొడవ చెయ్యడం, స్టాల్ చెయ్యడం మంచిది కాదు. వారు అడిగింది అడిగారు, గవర్నమెంట్ చెప్పింది చెప్పింది. ఎంక్వయిరీ అవసరం లేదని క్యాటగారికల్‌గా చెప్పిన తరువాత కూడా ఈ రకంగా చెయ్యడం మంచిది కాదు.

(We want enquiry అంటూ ''వెల్'' లో గల సభ్యుల నుండి నినాదాలు)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః మేడమ్ స్పీకర్, మీరు లెజిస్లేటివ్ ఎఫైర్స్ మంత్రిగారికి అవకాశం ఇచ్చారు. .. ..

శ్రీ గద్దె బాబూరావుః వారిని ముందు సీట్లలో కూర్చోమని చెప్పండి.

మేడమ్ స్పీకర్ః మంత్రిగారికి అప్పీల్ చెయ్యడానికి అవకాశం ఇచ్చాను. మీరూ అప్పీల్ చేస్తారా మీ మెంబర్స్‌ని కూర్చోమని?

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః వారు అప్పీల్ చేశారు. మేము చెయ్యవద్దా?

(అంతరాయం)

దయచేసి గమనించాలని కోరుతున్నాను. గ్రామాలలో కనీసం మంచినీరు లేదు. ఒక్క బోర్ వెయ్యడానికయినా ప్రభుత్వం డబ్బు లేదని అంటోంది. వందల కోట్ల రూపాయలు ఈ రకంగా దోచుకుని తింటోంది. ఈ విషయాలు తేలడానికి మేము ఎంక్వయిరీని అడుగుతున్నాము. ప్రభుత్వాన్ని ప్రాధేయపడుతున్నాము. చేతులు జోడించి అడుగుతున్నాము. ఎంక్వయిరీ కమిటీ వెయ్యమని అడుగుతున్నాము. అది ఎందుకు చెయ్యరు? కమిటీ వేస్తే దోపిడీ దేశానికి తెలుస్తుంది. కమిటీ వెయ్యమనండి. వారి దోపిడీ తెలియడానికి అవకాశం అడుగుతున్నాము. కమిటీ వెయ్యమనండి.

( తెలుగుదేశం పార్టీ నుండి తీవ్ర అంతరాయం)

దోచుకుని తింటున్నారు. చిన్న దొంగకు తెలియదు. పెద్ద దొంగను రమ్మనండి. పెద్ద దొంగ ఎక్కడండీ? అసలు దొంగ హౌస్‌లో లేరు.

మ. 1.20

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, నేను మీ పర్మిషన్ తీసుకుని ఎవరైతే మెంబర్స్ వెల్‌లో కూర్చున్నారో వారిని వెళ్లి వారి వారి సీట్లలో కూర్చోమని అపీల్ చేయడానికి నేను లేచాను. అపీల్ చేశాను. కానీ రాజశేఖర రెడ్డి గారు అపీల్ చేస్తాను అని మైకు తీసుకుని చిన్న దొంగ, పెద్ద దొంగ అని అటువంటి పదాలను ఉపయోగించడం వారి సంస్కృతి క్లియర్‌కట్‌గా అర్థం అవుతున్నది. దటీజ్ దైర్ కల్చర్.

(అంతరాయం)

వారి సభ్యులను వెళ్లి వారి సీట్లలో కూర్చోమనండి. తరువాత ఏమైనా మాట్లాడమనండి. వారి మెంబర్లను కూర్చోమని చెప్పడానికి ఫ్లోర్ లీడర్ గారు వారికి అపీల్ చేయక్కర్లేదు. వారిని వెళ్లి సీట్లో కూర్చోమంటే వారు వెళ్లి కూర్చుంటారు. తరువాత వారు ఏదైనా అడగాలి అంటే అడగవచ్చు. నేను అపీల్ చేస్తాను అని చెప్పి వారు దొంగ, వీరు దొంగ అనడం దటీజ్ దైర్ కల్చర్.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి ఇదేమి రాజ్యం? ఇదేమి రాజ్యం? దొంగల రాజ్యం, దోపిడి రాజ్యం అని నినాదాలు)

(అంతరాయం)

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుంచి బోఫోర్స్ కాంగ్రెస్ గో బ్యాక్, గో బ్యాక్ అని నినాదాలు)

(అంతరాయం)

మేడమ్ స్పీకర్:- ప్లీజ్ కూర్చోండి. ప్లీజ్.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- హౌస్ అడ్జర్న్ చేయండి మేడమ్.

మేడమ్ స్పీకర్:– అలాగే మాట్లాడండి. నేను ఎందుకు హౌస్ అడ్జర్న్ చేయాలి?

(అంతరాయం)

శ్రీ వై. రామకృష్ణుడు:– మేడమ్, ప్రతిపక్షనాయకులు రాజశేఖర రెడ్డి గారికి నేను అపీల్ చేస్తున్నాను. ఎందుకంటే మనకు ప్రధానమైన సమస్యలు ఉన్నాయి. వీవర్స్‌కు సంబంధించి మాట్లాడాలి. ట్రైబల్స్‌కు సంబంధించి మాట్లాడాలి. రెండూ ప్రధానమైనవే. దానిని గురించి మెంబర్స్ మాట్లాడాలి. వాటిమీద డిస్కషన్ చేయాలి. ఈ విధంగా వెల్‌లో కూర్చోవడం మంచి పద్ధతి కాదు. Therefore I appeal Sri Rajasekhar Reddy to ask his Memembers to resume their seats.

MADAM SPEAKER:(Addressing Dr.Y.S.Rajasekhar Reddy) I have already given you opportunity. He is appealing your Members.

(అంతరాయం)

శ్రీ వై. రామకృష్ణుడు:– అందుచేత ఫ్లోర్ లీడర్ సంప్రదాయాలను పాటించకుండా , రూల్సుని పాటించకుండా ఈ విధమైనటువంటి విధానాలను అవలంభించకుండా ఉండడం మంచి సంప్రదాయం కాదు. I once again appeal to the Hon'ble Member Rajasekhar Reddy garu to ask his Members to resume their seats. Whatever you want, you have demanded and whatever information the Government could give, the Government had given. ఇంతకంటే చెప్పేది ఏమీ లేదు. అందుచేత గౌరవ సభ్యులు అందరూ హౌస్‌ను బాగా రన్ చేసుకోవడానికి సహకరించవలసినదిగా కోరుతున్నాను.

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి we want enquiry, we want enquiry – లిక్కర్ కా చోర్ ఆంధ్రా సర్కార్ – రెండు వేల కోట్ల సంగతి చెప్పండి అని నినాదాలు)

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుంచి బోఫోర్స్ కాంగ్రెస్ గో బ్యాక్ అని నినాదాలు)

(అంతరాయం)

శ్రీ టి. దేవేందర్ గౌడ్:– అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ గౌరవ శాసన సభ్యులకు స్మాల్ అప్పీల్ చేస్తున్నాను. చాలా మంది ఇక్కడ సభ్యులు అంతా లాస్ట్ వన్ వీక్ నుంచి ఇదే సభలో డిస్కషన్ జరుగుతోంది. 304 పైన 3 గంటలో, 4 గంటలో ఇంకా ఎంత టైమ్ మాట్లాడారో తెలియదు కాని చాలాసేపు మాట్లాడడం జరిగింది.

మేడమ్ స్పీకర్:– 5 గంటలు మాట్లాడారు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:– వారు చాలా విషయాలు తెచ్చారు. మేము చెప్పాము. చాలాసార్లు క్లారిఫికేషన్ అయింది. తరువాత మీ దగ్గరకు రమ్మన్నారు. ఫైల్స్ కాని, రిపోర్టులు కాని ఏది కావాలంటే అది – మేము కూడా ఉన్నాము. వారు ఏ క్లారిఫికేషన్స్ కోరినా ఫైల్స్‌తో సహా వారి ముందు పెట్టాము. మినిట్స్‌తో పెట్టాము.

(అంతరాయం)

లెట్ మి కంప్లీట్. నేను అసలు సంగతి చెబుతాను. ఇక్కడ డిస్కషన్ అయింది. అక్కడ జరిగిన విజిలెన్స్ కమీషన్ రిపోర్టు, ఏ ఆఫీసర్స్ ఏ విధంగా నోట్స్ ఇచ్చారు, వారి డిఫికల్టీస్ ఏమిటి, రేటు ఫిక్సేషన్ విషయంలో ఎన్ని ఇబ్బందులు పడ్డారు

ఇన్‌క్లూడింగ్ ఫైల్స్ ఇచ్చాము. ఒట్టిగా మాట్లాడడం కాదు. గవర్నమెంట్ నోట్ ఫైల్స్ 10, 15 మంది అధికారులు కూర్చుని వారు ఏ విధంగా డెసిషన్‌కు వచ్చారు వారికి వచ్చిన ఇబ్బందులు ఏమిటి అన్నది అన్నీ కూడా అందులో ఉన్నాయి.

నేను ఒకటి అడగదలచుకున్నాను. రెండు సంవత్సరాల క్రితం నుంచి ఇదంతా జరుగుతూ వచ్చింది.

(అంతరాయం)

ఒక్క నిముషం మీరు ఆగండి. నన్ను చెప్పనివ్వండి. కొన్ని విషయాలు మీకు కూడా తెలియకపోవచ్చు. ప్రొహిబిషన్ లిఫ్ట్ చేసిన తరువాత ఇమీడియట్‌గా ఈ రాష్ట్రంలో ఒక పర్టిక్యులర్ కంపెనీ వారికి నూటికి 70 శాతం మార్కెట్ అంతా వారి చేతులలో, వారి గుప్పెట్లో పెట్టుకుని మోనాపలైజ్ చేశారు. వారికి తప్ప రెండవ వారికి అవకాశం ఇవ్వలేదు. ఆ విధంగా ఎడిక్ట్ చేశారు జనాన్ని. ప్రొహిబిషన్ లిఫ్ట్ చేయగానే ఆ రోజులలో ఉన్న ఆఫీసర్స్ అందరూ కూర్చుని తప్పని సరిగా ఆ కంపెనీని బ్యాన్ చేయాలని తప్పనిసరి పరిస్థితులలో తీసుకున్న సందర్భం తెలుసు.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్:– హోం మినిస్టర్ గారు సబ్జెక్టులోకి వెళ్లకండి. వారికి అప్పీల్ చేయండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:– మేడమ్, వారికి తెలియని విషయాలు తెలియజేయాలి. ఆనాడు కొంతమందికి తెలియకపోవచ్చు. ఆనాడు వారికి ఆలోచన రాలేదు. ఎప్పుడైతే ఆ కంపెనీని బ్యాన్ చేశామో, ఎప్పటి నుంచీ ఆ బ్రాండ్ రాకుండా చేశామో అప్పుడు వారికి ఆలోచన వచ్చింది. పేమెంట్ ఎందుకు చేయలేదో అన్న ఆలోచన చేయలేదు. కోర్టు డైరెక్షన్ తరువాత కూడా మేము ఒప్పుకోకుంటే డివిజన్ బెంచ్‌కు కూడా పోయాము. ఈనాడే వారికి ఆలోచన వచ్చింది. ఈనాడు ఇట్లా చేస్తున్నారు. గడచిన రెండు సంవత్సరాలుగా ఏమి చేశారు? ఈ రోజు వారికి బెనిఫిట్ చేయడానికి వారి తరపున వకాల్తా తీసుకోవడానికి వచ్చారు.

(కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యుల నుంచి నో నో అన్న మాటలు)

రెండు సంవత్సరాల క్రితం నుంచీ ఎందుకు రాలేదు? ఎన్నో సార్లు ఈ సభ సమావేశం అయింది. మూడు బడ్జెటులు పాస్ అయ్యాయి. డిమాండ్స్ పాస్ అయ్యాయి. డిస్కషన్ జరిగింది ఇక్కడ. ఆనాడు మాత్రం రాలేదు. ఆ కంపెనీని ఆపిన తరువాత, ఆ కంపెనీని రాకుండా చేసిన తరువాత – పకడ్‌బందీగా ఆపితే – ఈ రోజు ఫ్రీ మార్కెట్ చేసినట్లయితే, అమ్ముకోవడానికి ఓపెన్ అప్ చేసినట్లయితే మళ్లీ ఆ కంపెనీ ఇక్కడకు రావడానికి 70 శాతం గతంలో వారికి మార్కెట్ ఉంది కాబట్టి ఆ విధంగా రాష్ట్రాన్ని దోచుకు తినడానికి ఈ డోర్స్ ఓపెన్ చేసుకోవడానికి చేస్తున్న ప్రయత్నం, కుట్రలు మీ నాయకులు చేస్తున్నారు. మీరు కళ్లు తెరిచి ఈ వాస్తవాన్ని మీరు తెలుసుకోండి.

మ. 1.30

వాస్తవాన్ని తెలుసుకోవలసిందిగా గౌరవసభ్యులకు, ప్రజానీకానికి, అందరికీ తెలియజేస్తున్నాను. We are not going to allow. అని తెలియజేస్తున్నాను.

శ్రీ డి. శ్రీనివాస్: దేవేందర్ గౌడ్ గారు చాలా విషయాలు మాట్లాడారు. నేను ఒక్క విషయం చెప్పదలచుకున్నాను అధ్యక్షా. మేము మొదటి నుండి, 304 డిస్కషన్ మొదలైనప్పటి నుండి చాలా క్లియర్‌గా చెబుతూ వున్నాము. ఒకవేళ మా ఎలిగేషన్స్, విజిలెన్స్ కమిటీ రిపోర్ట్ కొరిలేట్ అవుతే, జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నాము. మెక్‌డోవెల్ కంపెనీకి వ్యతిరేకంగా తమ ఛాంబ ర్‌లో యివన్నీ డిస్కస్ అయిన తరువాత before going for further discussion, our Leader made it very clear, 'in case our allegations correlate with Vigilance Report which is against Mac Dowell we have demanded judicial probe.' అనే మాట తప్ప, ఆ తరువాత when we demanded against - that is very clear అక్కడ సెటిల్ కాకపోతే, రెండు యిస్యూస్ కొరిలేట్ అవుతే, మా ఎలిగేషన్స్, విజిలెన్స్ కమిటీ రిపోర్ట్ కోయిన్సయిడ్ అయినప్పుడు, వుయ్ విల్ బ్రింగ్ బ్యాక్ ది యిస్యూ టు ది హౌస్ అనేది చెప్పాము. మేము జ్యుడిషియల్ ఎంక్వయిరీ డిమాండ్ చేస్తున్నాము. వీరు యిన్ని కథలు చెప్పవలసిన అవసరం ఏమిటి? Let them agree forthwith for enquiry. వాళ్లు యిన్ని మాట్లాడుతున్నారు. Cost where is the difference going? మేము దొంగలమో, వారు దొంగలో బయటకు రానీయండి. మా మీద ఎలిగేషన్స్ పెట్టారు. We are not in power. They are in power. They have made allegations against us. Let every thing comes out if they have any guts. వారు సత్యవంతులవుతే జ్యుడిషియల్ ప్రోబ్‌కు ఒప్పుకోమనండి.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: మేడం స్పీకర్, రెండు విషయాలు వున్నాయి. ఒకటి ముందు సభను ఆర్డర్‌లో పెట్టి వారికి మాట్లాడడానికి అవకాశం యివ్వండి. రెండవది, మధ్యాహ్నం 1. 30 గంటలు అయింది. మరలా సాయంత్రం 4.30 గంటలకు సమావేశం కావలసి వుంది. కనుక ఎడ్జర్న్ చేయండి. హౌస్‌ను ఎడ్జర్న్ చేయవలసిందిగా రిక్వెస్ట్ చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

MADAM SPEAKER: I will not allow anybody. గవర్నమెంట్ తరఫున వారు చెప్పవలసింది వారు చెప్పారు. Let us close the issue. Let us now go to 304. గౌరవసభ్యులు మాట్లాడారు. ప్రభుత్వం తరఫున ఎక్సయిజ్ మినిస్టర్, లెజిస్లేటివ్ ఎఫయిర్స్ మినిస్టర్ మాట్లాడారు. Let us close the issue. Let us now go to 304.

SRI P.ASHOK GAJAPATHI RAJU: I am not going into the issue. I am also not going into any book of Parliamentary Practice and Procedures. లిస్ట్‌లో లేని అంశాన్ని గౌరవ శాసనసభ్యులు లేవనెత్తారు. రూల్ 317 క్రింద తమరు పార్షియల్‌గా గాని, మొత్తం గాని రూల్‌ను వెయివ్ చేయలేదు. ఈనాడు 304 నిబంధన క్రింద చేనేత కార్మికుల సమస్యలు, రైతుల సమస్యలు సభ దృష్టికి రావలసి వున్నది.

( '' ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం, దోపిడి రాజ్యం, దొంగల రాజ్యం '' అంటూ కాంగ్రెస్ సభ్యుల నుండి నినాదాలు)

ఇవేవీ సభలో రాకుండా అడ్డుపడడం ఒక భాగం . అడ్డుపడడమే కాకుండా they committed a clear case of breach of privilege of the House. ఇది రెండవ భాగం . అధ్యక్షా, ఒక కంపెనీకి ఒత్తాసు పలుకుతూ యిస్యూను లేవనెత్తినట్లయితే it is a clear case of privilege of this House. అంతే కాదు, అందరి సమయం వృథా చేయడానికి, ప్రజల సమస్యలు చర్చకు రాకుండా అడ్డుపడడానికి, తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు అధ్యక్షా. It is against the Parliament Democracy. అన్ని విధాలుగా ప్రజలకు వ్యతిరేకంగా, ఈ హౌస్‌కు వ్యతిరేకంగా వచ్చినందుకు దె షుడ్ బీ పనిష్డ్ అధ్యక్షా.

MADAM SPEAKER: I appeal to the Members once again. Please go and resume your seats. దయచేసి కూర్చోండి. I had given you ample opportunity. మీరు చెప్పవలసింది మీరు చెప్పారు. గవర్నమెంట్ తరఫున ఎక్సయిజ్ మంత్రిగారు రిప్లయ్ చెప్పారు. దయచేసి కూర్చోండి. It is already 1.35. Time is running out. ప్రధానమైన సోషల్ వెల్ఫేర్ డిమాండ్స్ వున్నాయి. 304 నిబంధన క్రింద, 74 నిబంధన క్రింద ప్రస్తావించవలసిన అంశాలు మూడు రోజులుగా పోస్ట్‌పోన్ అవుతున్నాయి.

(ఇంటరప్షన్స్)

దయచేసి వినండి. దయచేసి కూర్చోండి.

Matters under Rule 304 and 74 are postponed.

Now, the House is adjourned to meet again at 4.30 PM today.

(The House then adjourned at 1.38 PM to meet again at 4.30 PM .)

---

**(సభ తిరిగి సాయంత్రం గం 4.32 ని.లకు సమావేశమైంది.)**

**(గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు.)**

(సభ ప్రారంభం అవుతుండగానే కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌ.సభ్యులు ' జనం మధ్యకు మద్యం యేరు, బాబు జేబులోకి ముడుపుల జోరు ', ' 1000 కోట్ల మద్యం స్కాంలో సి.ఎం . వాటా ఎంత? తుమ్మల వాటా ఎంత? ', ' మద్యం లాభాలు లిక్కర్ లాబీకి, నెలా నెలా 18 కోట్లు నారా బాబుకి ' అని వ్రాయబడిన ప్లేకార్డ్సను ప్రదర్శించారు)

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి: అమ్మా స్పీకర్‌గారూ, దయచేసి ఒకటి గమనించమని కోరుతున్నాను. ఈరోజు ఉదయం ప్రొసీడింగ్స్‌ను ఒకసారి గమనించండి. జనరల్‌గా హౌజ్ ఆర్డర్‌లో లేనప్పుడు ఏ ఒక్కరికీ కూడ మైక్ ఇవ్వడానికి అవకాశం ఉండకూడదు. ఉదయం ప్రొసీడింగ్స్ ఎట్లా జరిగాయో ఆలోచించండి. ముందు రామకృష్ణుడుగారు టెక్నికాలిటీస్ గురించి మాట్లాతామని చెప్పారు. మేము కూడ ఆ డిమాండ్ వరకే పరిమితమై మాట్లాడాం . తరువాత మినిస్టర్‌గారు మాట్లాడుతూ.........

మేడమ్ స్పీకర్ : రాజశేఖర్‌రెడ్డిగారు వినండి.... మీరు అడగవలసింది మీరు అడిగారు. మంత్రిగారు చెప్పవలసిన జవాబును మంత్రిగారు చెప్పారు. హౌజ్ ఆర్డర్‌లో లేనప్పుడు మాట్లాడారని అంటున్నారు. లెజిస్లేటివ్ మినిస్టర్ He wanted to appeal to the House. అందుకే వారికి అవకాశం ఇచ్చాను. మీకూ అవకాశం ఇవ్వడం జరిగింది. ఆ తరువాత మళ్లీ ఒక ప్రక్క హోమ్ మినిస్టర్‌గారికి అవకాశం ఇవ్వడం జరిగింది. తరువాత రెవెన్యూ మినిస్టర్‌గారు కూడ మాట్లాడారు. I have given opportunity. తరువాత ఇంద్రసేనారెడ్డిగారికి, నరసింహయ్యగారికి ఇచ్చాను. ఆ తరువాత శ్రీనివాస్ గారు కూడా మాట్లాడారు. దాని తరువాత మళ్లీ మీరు క్లారిఫికేషన్స్ అడిగితే Minister for Prohibition and Excise has given answer.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : మీరు చెప్పారు కదమ్మ, మీ అభిప్రాయం మీరు చెప్పారు. మా అభిప్రాయం కూడ వినండమ్మ...

మేడమ్ స్పీకర్ : జరిగింది అది.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : జరిగింది అది అని అంత డిక్టేటర్‌గా మాట్లాడితే ఎట్లామ్మ? మా అభిప్రాయం కూడ వినండి. ఎక్సైజ్ మినిస్టర్‌గారు మాట్లాడుతూ, మెక్‌డోవెల్ కంపెనీకి........

§ MADAM SPEAKER: Rajasekhara Reddy garu, I will not allow.
డిస్‌కషన్‌కు నేను అలౌ చేయడం లేదు.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : మేము ఏమి మాట్లాడుతున్నామో, వారేమి మాట్లాడుతున్నారో, మీరు ఏ విధంగా బిహేవ్ చేస్తున్నారో ప్రజలందరూ చూస్తున్నారు...

MADAM SPEAKER: I will not allow anybody.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : మినిస్టర్‌గారు ఏ విధంగా మాట్లాడారో చెపుతుంటే అలౌ చేయనంటే ఎట్లాగమ్మా? మా మీద అలిగేషన్స్ చేశారమ్మ. స్పెసిఫిక్‌గా ఒకరు, ఇద్దరు, ముగ్గురు, నల్గురు అలిగేషన్స్ చేశారు. ఆ అలిగేషన్స్ గురించి కూడ మేము చెప్పుకోవడానికి అవకాశం ఇవ్వరా?

మేడమ్ స్పీకర్ : కూర్చోండి......

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : వారు ఉదయం చేసిన అలిగేషన్స్ ప్రజలందరూ విన్నారు. ఈ హౌజ్‌లో ఏమి జరుగుతున్నదో మేము ఏమి మాట్లాడుతున్నదీ, వారు ఏమీ మాట్లాడుతున్నదీ వింటున్నారు.

మేడమ్ స్పీకర్ : వింటున్నారు. అందుకే లైవ్ టెలికాస్ట్ పెట్టింది.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : ఉదయం ఎక్సైజ్ మినిస్టర్‌గారు మాట్లాడుతూ, మేము మెక్‌డోవెల్ కంపెనీకి కొమ్ము కాశామని, అందుకే ఇదంతా చేస్తున్నామని, ఏదో ఒక విధంగా బేవరేజిస్ కార్పొరేషన్‌ను తీయించి వేసి, ఫ్రీ సేల్ కోసం మేము ఏదో ప్రయత్నం చేస్తున్నామనే అర్థం వచ్చేటట్లు మాట్లాడారు....

(అంతరాయం )

అరే వినండి. ఒక్కరు కాదమ్మ, రామకృష్ణుడుగారు ఒక్కరే కాదు, ఎక్సైజ్ మినిస్టర్‌గారు ఒక్కరే కాదు, హోమ్ మినిస్టర్‌గారు కూడ అదే మాట్లాడారు. దయచేసి వినండమ్మ....మొత్తం మద్యంలో

శ్రీ వై.రామకృష్ణుడు : అధ్యక్షా .....

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : నేను మాట్లాడుతున్నాను....సార్, మమ్మల్ని మాట్లాడనీయండి సార్...కూర్చోండి. కూర్చోండి రామకృష్ణుడుగారు. మమ్మల్ని మాట్లాడనీయండి......ఆయనగారు లేస్తేనే మైక్ ఇస్తారు. మేము లేవగానే మైక్ కట్ అవుతుంది. తప్పమ్మ.

మేడమ్ స్పీకర్ : మీకు మైక్ ఇవ్వలేదా నేను....

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : అంత కోపమైతే ఎట్లా?

(అంతరాయం )

మేడమ్ స్పీకర్ : నేను మీకు మైక్ ఇచ్చాను.....

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : మీకు అసలు అంత కోపం అయితే ఎట్లామ్మ? స్పీకర్‌గా మీరు ఆ ఛైర్‌లో ఉండి కోపగించుకోకూడదు...

మేడమ్ స్పీకర్ : కూర్చోండి.....

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : అసలు మీరు మా ప్రక్కన చూస్తూనే కోపంగా మాట్లాడుతారు.. ఎందుకండీ అంత కోపం ? స్పీకర్‌గా మమ్మల్ని కాని, వారిని కాని సమానంగా చూడాలి.

మేడమ్ స్పీకర్ : మీరు కూర్చోండి I will let you know.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : నేను కూర్చోను. నేను మాట్లాడుతాను..

మేడమ్ స్పీకర్ : మీరు చెప్పిన తరువాత నేను చెప్పకూడదా ? మీరు మాట్లాడుతానంటే I have given opportunity to you.నేను చెపుతాను. మీరు కూర్చోండి..

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : నేను మాట్లాడుతున్నప్పుడు ఎందుకు డిస్టర్బ్ చేశారు?

మేడమ్ స్పీకర్ : రాజశేఖర్‌రెడ్డిగారూ, మీరు రావడం రావడమే మైక్ అడిగారు. మైక్ ఇచ్చాను. ఇంతలో లెజిస్లేటివ్ అఫేర్స్ మినిస్టర్‌గారు లేచి నిలబడ్డారు. వారికి ఇంకా మైక్ ఇవ్వనే లేదు.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : మేము మాట్లాడుతుంటేనే మైక్ కట్ చేస్తారు. వారికి ఇస్తారు . మేము లేస్తేనే మైక్ కట్ చేస్తారు...

(అంతరాయం )

మేడమ్ స్పీకర్ : లెజిస్లేటివ్ మినిస్టర్‌గారు లేచి నిలబడి అడిగారు. ఆయనకు నేను మైక్ ఇవ్వలేదు.

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : ఇచ్చారమ్మా. మీరు ఏ రూల్స్ ప్రకారం వారికి మైక్ ఇస్తారు?

(అంతరాయం )

మేము మాట్లాడితే మాటి మాటికి మైక్ కట్ అవుతుంది. ఇంత దారుణం ఎక్కడా చూడలేదు.

మేడమ్ స్పీకర్ : నేను ఆయనకు ( శ్రీ వై.రామకృష్ణుడు ) మైక్ ఇచ్చానా?

డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి : మీరు ఇచ్చారు.

సా.4.40

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ :- రాజశేఖర్ రెడ్డి గారూ, నేను మీకు మైకు యిచ్చాను. లెజిస్లేచర్ ఎఫైర్స్ మినిస్టర్ గారికి ఎప్పుడు యిచ్చాను? ఇవ్వలేదు. మీకు మైకు కట్ చేయలేదండీ. కూర్చోండి, మీరు కూర్చోండి.

(అంతరాయం )

డా ఎమ్.వి.మైసురా రెడ్డి :– మేడమ్ స్పీకర్. He is only Minister for Legislative Affairs. He cannot rule this House.

మేడమ్ స్పీకర్ :– మైసురా రెడ్డి గారూ, నేను చెప్పేది వినండి. ప్లీజ్ వినండి, వినకపోతే ఎలా? ఇదేమి పద్ధతండీ? వారికి మైక్ వుంది. మంత్రి గారు లేచి నిలుచున్నారు. వారికి నేను మైకు యివ్వలేదు. లీడర్ ఆఫ్ ది అపోజిషన్ అని రాజశేఖరరెడ్డి గారికి మైకు యివ్వడం జరిగింది.

డా. వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి :– అమ్మా, మీరు నాకు మైకు యిచ్చారు. నేను మాట్లాడుతున్నాను. లెజిస్లేచర్ మినిష్టర్ రామకృష్ణుడు గారు లేచారు. వారు లేవగానే మీరు ఆ వైపే చూస్తారు. మాకు మైకు కట్ అవుతుంది.

మేడమ్ స్పీకర్ :– మైకు కట్ చేసానా? లేదు, మీకు మైకు వుంది. మాట్లాడుతూనే వున్నారు. మీరు మాట్లాడలేదా? మాట్లాడుతూనే వున్నారు. మీరు కూర్చోండి అన్నాను, మీకు మైకు కట్ చేయలేదు. వారు చెప్పిన తరువాత మాట్లాడుతానన్నారు. రాజశేఖర్ రెడ్డిగారూ, నేను మైకు కట్ చేయలేదు. నేను మైకు కట్ చేశానా? నేను హౌస్‌లోకి రాగానే మీరు మైకు అడిగారు. ఇచ్చాను. తర్వాత I have given him mike. I have given him mike. వారు మాట్లాడుతున్నప్పుడు మీరూ లేస్తూనే వుంటారు. అలా ఆయన లేచారు. మీరు మాట్లాడుతున్నపుడు నేను వారికి మైకు యివ్వలేదు.

SRI Y. RAMAKRISHNUDU: I am on a point of order.

MADAM SPEAKER: What is your point of order?

SRI Y. RAMAKRISHNUDU: I am on a point of order and you have no right to stop me. I am on a point of order. This is not your house. This is Assembly. You cannot stop it. I am on a point of order. స్పీకరు గారిని పట్టుకుని ' నువ్వు ' అని మాట్లాడటం,' డిక్టేటర్ ' అని అనడం , ఇదా ప్రొసిజర్? ఇదా నాయకులు చేసేది? వారు నిన్న చాలా సౌమ్యంగా పెద్ద మనిషిగా మాట్లాడటం జరిగింది ఈరోజు స్పీకరును పట్టుకుని నువ్వు, నువ్వు అంటే. హౌస్ వాళ్ల సొత్తా? We have to follow the traditions and conventions. రాజశేఖర్ రెడ్డి గారు పెద్ద మనిషి అనుకున్నాను. ఆయన యిటువంటి పదజాలం ఉపయోగించడం అంత సమంజసమా? ఉదయం ఈ ఇష్యూ అయిన తరువాత వాళ్లు ధర్నాకు దిగారు. ఇప్పుడు మళ్లీ దీనిని రెయిజ్ చేసి కంటిన్యూ చేయాలనే పద్ధతి మంచిదా? మై పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఏమిటంటే, అది మళ్లీ ఎందుకు చర్చ పెట్టాలి? మీరంతా వెల్‌లో కూర్చుని మీ ఇష్టం వచ్చినట్లు స్లోగన్స్ చేశారు. గవర్నమెంట్ కావలసిన ఇన్ఫర్మేషను చెప్పింది. గవర్నమెంట్ తరఫున చెప్పదలచు కున్నదంతా చెప్పాము. మీ డిమాండును మేము యాక్సెప్ట్ చేయలేదు. అందుచేత ఈ డిస్కషను వద్దంటే మళ్లీ మాట్లాడటం మొదలు పెట్టారు. అందుచేత I am demanding Rajasekhara Reddy garu that he should withdraw his words. నువ్వు అంటే డిక్టేటర్ అంటే Which is not at all good. It is totally unparliamentary.

డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి :– అమ్మా, దయ చేసి గమనించండి. మీరు వారిని మాట్లాడమన్న తరువాత వారు మాట్లాడటం పూర్తి అయేంత వరకు వారికి మైక్ కట్ కాదు. వారు మాట్లాడి కూర్చున్న తరువాతనే మీరు ప్రక్కకు తిరుగుతారు. వారికి ఒక రూల్, మాకు ఒక రూలా? అలా వుండ కూడదని అడిగాము. చరిత్ర చూసుకోండి. ఏ ఒక్క సారైనా కూడా మంత్రులు అందరూ మాట్లాడటం పూర్తి అయ్యేంత వరకూ ఎప్పుడైనా ఒక్కసారైనా మైక్ కట్ అయిన చరిత్ర ఉందా? చరిత్ర చూడండి. రికార్డులు చూడండి, మైక్ కట్ అయిందేమో. మీ పరిస్థితి అది. అపోజిషన్ పార్టీ లీడరుగా 91 మంది శాసనసభ్యులు ఉన్న పార్టీ లీడరుగా నేను ఎన్నోసార్లు మాట్లాడుతున్నపుడు మీరు మైక్ కట్ చేశారు. ఒకసారి రికార్డులు తిరిగి చూడండని

తెలియజేస్తున్నాను. అమ్మా, మంత్రి గారు మాట్లాడుతూ మిమ్మల్ని 'నువ్వు' అని సంబోధించానని అన్నారు. ఎప్పుడైనా పొరబాటున మాట దొర్లి వుంటే అది పొరబాటు తప్ప, మిమ్మల్ని ఏ విధంగానూ కించపరచాలన్న ఉద్దేశం మాకు ఏ ఒక్కరికీ లేదు. స్పీకరు ఇలా వ్యవహరించవద్దు అంటే వారిని, మమ్మలను కూడా సరిగా చూడమనే ఉద్దేశం తప్ప మరొకటి కాదు. వారు గాని, మేము గాని ఎవరైనా సమానమనే ఉద్దేశంతో చెప్పాము. దయచేసి గుర్తు తెచ్చుకోండి.

మేడమ్ స్పీకర్ :– మీరు మాట్లాడటానికి నేను మైక్ ఇవ్వలేదా?

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :– మైక్ కట్ అయింది. అది మాకు తెలుసు. మీకేమి తెలుసు? మీ డిపార్టుమెంటు మీ కనుసన్నలలో మెలగడం లేదు. మీ డిపార్టుమెంటు రామకృష్ణుడు గారి కనుసన్నలలో మెలుగుతోంది. అందులో అనుమానం లేదు.

MADAM SPEAKER: No. It is not correct. It is not at all correct.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :– అధ్యక్షా, మైకు ఇచ్చారు. మధ్యలో కట్ అయింది. సరే ఇప్పుడైనా ఇస్తారా? నేను మాట్లాడేది పూర్తయ్యేంతవరకూ మైక్ కట్ చేయనని, ఇప్పుడేనా గ్యారంటీ ఇస్తారా?

( ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం)

వాళ్లే విధంగా మాట్లాడుతున్నారో గమనించండి.

మేడమ్ స్పీకర్ :– మైక్ ఇస్తాను.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :– ఓకే. మంచిది, దయచేసి హౌసు ఆర్డరులో లేనపుడు ఆ సమయాన్ని .....

( అంతరాయం)

నేను మాట్లాడుతున్నాను. మళ్లీ వాళ్లు లేచారు. మీరు చూస్తున్నారా? ఇదేమి న్యాయం? No. It is not correct. I am not yielding. This Assembly does not belong to you.

సా. 4.50

డా . వై . ఎస్ రాజశేఖర రెడ్డి : అమ్మా, స్పీకర్‌గారూ, నాకు మైక్ ఇచ్చారమ్మా, I am not yielding. నాకు మీరు మైక్ ఇచ్చారు .

మేడమ్ స్పీకర్ : మాట్లాడండి .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : అమ్మా స్పీకర్‌గారూ, ఉదయం మంత్రిగారేమో మాట్లాడుతూ మేము మెక్‌డెవెల్ కంపెనీ కొమ్ము కాయడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు .

( అంతరాయం )

మాకు జవాబు చెప్పుకునే పరిస్థితి ఉందా ? మాకు జవాబు చెప్పుకునే పరిస్థితి ఉంది . మేము మాట్లాడాలి . ఏమిటి అధ్యక్షా ఇది ?

మేడమ్ స్పీకర్ : వారు ఏదో అంటే మీరు ఎందుకండీ చెప్పాలి ? మీకు మైక్‌లో మాట్లాడేదానికి అవకాశం ఇచ్చాను .

( అంతరాయం )

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : అంటే హౌస్ ఆర్డరులో పెట్టే బాధ్యత నాదా ? మీదా ?

మేడమ్ స్పీకర్ : నాదే . మైక్ ఆపమంటారా ? నన్ను చెప్పనివ్వండి . మీరు కూర్చోండి .

( అధికారపక్ష సభ్యులను ఉద్దేశించి )

వారిని చెప్పనివ్వండి, మీరు కూర్చోండి . మీరు మాట్లడేప్పుడు వారు, వారు మాట్లాడేప్పుడు మీరు రన్నింగ్ కామెంటరి చేయకుండా ఉంటే హౌస్ ఆర్డరులోనే ఉంటుంది . ఒకరు మాట్లాడేప్పుడు ఒకరు రన్నింగ్ కామెంటరీ చేస్తుంటే ఎలా వుంటుంది ? ఎట్లా కంట్రోల్ చేస్తానండీ ? సభ్యులందరూ సహకరించితే కంట్రోల్‌లో ఉంటుంది . మా మటుకు మేము చెబుతూనే ఉంటాము, మిగతావారి సంగతి మాకు అక్కరలేదనుకుంటే హౌస్ ఎలా కంట్రోల్ అవుతుంది ?

( అంతరాయం )

అదే ... మీరు మరి 90 మంది ఉన్నారు, వాళ్లు 180 మంది ఉన్నారు . అదే వచ్చింది బాధ . అందరూ సహకరించితే హౌస్ కంట్రోల్‌లోనే వుంటుంది .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : స్పీకర్‌గారూ, ఉదయం మంత్రిగారు మాట్లాడుతూ, మామీద ఎలిగేషన్స్ పెట్టారు . మేము మెక్‌డెవెల్ కంపెని కొమ్ము కాస్తున్నామని అన్నారు .

( అంతరాయం )

ఇది హౌస్ ఆర్డరులో ఉన్నట్లా అధ్యక్షా, వారు చెప్పిన విషయాలు చెబితే వారు యస్, యస్ అని కేకలు వేస్తే, హౌస్ ఆర్డరులో ఉన్నట్లా? ఇదీ నా తప్పేనా చెప్పండి .

మేడమ్ స్పీకర్ : వారు మాట్లాడేప్పుడు మీ సభ్యులు అలాగే అంటున్నారు . బిఏసిలో చర్చిద్దాము . ఒక గౌరవసభ్యుడు మాట్లాడేప్పుడు మిగిలిన సభ్యులు నిశ్శబ్దం పాటిస్తే గొడవే లేదు .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : మేము ఏమి మాట్లాడుతున్నామో, వారేమి మాట్లాడుతున్నారో, మీరేమి మాట్లాడుతున్నారో రాష్ట్రప్రజలందరూ చూస్తున్నారు .

మేడమ్ స్పీకర్ : చూస్తున్నారు చూస్తున్నారు . అందుకే లైవ్ టెలికాస్ట్ పెట్టాము .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : వారు చేసిన ఎలిగేషన్ మేము మెక్‌డెవెల్ కంపెనీ కొమ్ము కాస్తున్నామని ......

( అంతరాయం )

ఫైన్, ఫైన్ ..... అంతేనా మంత్రిగారూ? వారు చేసిన ఎలిగేషన్స్‌తో పాటు యనమల రామకృష్ణుడు గారు చేశారు, రెవిన్యూ మంత్రిగారు చేశారు, హోంమంత్రిగారు చేశారు .

అధ్యక్షా, ఒక బ్రాహ్మణునకు ఒక రాజుగారు ఒక మేకను ఇచ్చారట . ఆ మేకను ఆ బ్రాహ్మణుడు ఇంటికి తీసుకుని వెళ్లేప్పుడు నలుగురు దొంగలు దారిలో దారికాచి ఇది మేక కాదు కుక్క, మేక కాదు కుక్క అని నలుగురూ అంటే ఆఖరుకు ఆ బ్రాహ్మణుడు నిజంగా మేక కాదు కుక్కని వదిలిపెట్టి వెళ్లాడుట . రాష్ట్రప్రజలు గమనిస్తున్నారు. మేరేమో మామీద ఎలిగేషన్ పెట్టారు . మా మీద ఎలిగేషన్ పెట్టిన దాని గురించి మేము ఎంతో కొంత జవాబు చెప్పుకోవాల్సిన అవసరం ఉందా లేదా చెప్పండి .

శ్రీ వై. రామకృష్ణుడు : పాయింటాఫ్ ఆర్డర్ .

MADAM SPEAKER: He is on a point of order. Quote the rule.

శ్రీ వై. రామకృష్ణుడు : అధ్యక్షా, మార్నింగ్ డిస్కషన్ జరిగి రెండు వైపుల నుండి ఫర్‌దర్ డిస్కషన్ లేదని చెప్పడం జరిగింది . క్లోజ్ చేయడం జరిగింది . డిస్కషన్ లేదని చెప్పిన తరువాత మళ్లీ మొదలుపెడదామనే విధానం మంచిది కాదు . ఈవెనింగ్ బిజినెస్ వేరే ఉంది . If you permit me, I will move a closure motion. If you go on discussing the same issue, it is not at all good. మనకు చాలా ఎజెండా ఉంది . I want to move a closure motion because the subject has to be closed.

DR.M.V.MYSOORA REDDY: Point of order, Madam.

MADAM SPEAKER: What is your point of order?

డా . ఎం వి మైసూరా రెడ్డి : స్పీకర్ మేడమ్, మీకు తెలిసిందే . ఎలిగేషన్స్ చేసిన తరువాత ఆ ఎలిగేషన్‌కు సమాధానం చెప్పుకునే హక్కు మాకు ఉందమ్మా . చెబుతున్నారు . చెబుతుంటే అక్కడనుండి పాయింటాఫ్ ఆర్డర్ అని నిలబడితే ఎలిగేషన్‌కు ఆయన జవాబు చెప్పవద్దండీ ? చెప్పిన తరువాత మీరేమి మాట్లాడుతారో మాట్లాడండి .

( అంతరాయం )

శ్రీ వై. రామకృష్ణుడు : నాకు తెలియక అడుగుతాను, ఎన్నిసార్లు ఎలిగేషన్‌కు సమాధానం చెబుతారు ? ఉదయం ఎలిగేషన్‌కు సమాధానం చెప్పారు ? క్లారిఫికేషన్లు అడగడం కూడా అయిపోయింది . ఈ ఇష్యూకు ఫర్‌దర్‌గా వెళ్లేము అన్న తరువాత వెల్‌లోకి వచ్చి డిస్కస్ చేయడానికి కూర్చున్నారు . మళ్లీ ఇప్పుడు మొదలుపెడుతున్నారు . ఈవిధంగా ఎన్ని రోజులు మొదలు పెడతారు ? మిగతా ఇష్యూల మీద డిస్కషన్ చేయలేకపోతున్నారు . This House is not prepared to discuss the issue further. This House is prepared to move a closure motion. I may be permitted to move the motion under rule 289. ఈ సబ్జక్టు ను హౌస్‌లో క్లోజ్ చేయాలని ఈ సభను కోరుతున్నాను . With permission of the Hon'ble Speaker, I beg to move under rule 289:

"That further debate on the matter be closed.

MADAM SPEAKER: Motion moved. The question is:

"That further debate on the matter be closed."

**(Pause)**

The motion was adopted and the debate was closed.

( అంతరాయం )

MADAM SPEAKER: Now let us go to regular agenda. Now Statutory Resolution.

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : మేము ఎలిగేషన్స్‌పై సమాధానం చెప్పుకోడానికి కూడా మీరు అవకాశం ఇవ్వరా ? ఏమి పద్ధతండీ ఇది ? నో .. మేము ఎలిగేషన్స్‌పై జవాబు చెప్పడానికి అవకాశం ఇవ్వండి .

SRI N.RAGHUVEERA REDDY: It is not fair, Madam.

మేడమ్ స్పీకర్ : ప్లీజ్ దయచేసి కూర్చోండి . Please cooperate with the Chair.

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : వారు చేసిన ఎలిగేషన్స్‌కు జవాబు ఇవ్వవద్దా ?

( కాంగ్రెస్‌పార్టీ సభ్యులంతా తమస్థానాల నుండి లేచి నిలబడ్డారు )

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ : దయచేసి కూర్చోండి . I am requesting you. Please resume your seats. Already motion is adopted.

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : కూర్చుంటాము . ఎలిగేషన్స్‌కు రిప్లయి ఇవ్వడానికి అవకాశం ఇవ్వండి .

MADAM SPEAKER: Please cooperate with the Chair.

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : కొంచెం మైక్ ఇవ్వండి .

మేడమ్ స్పీకర్ : దీనిపైన డిబేట్ అయితే క్లోజ్ అయింది .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : కొంచెం మైక్ ఇవ్వండి చెబుతాను . ఇంత గొంతు నొక్కడం మంచిది కాదు .

మేడమ్ స్పీకర్ : దయచేసి కూర్చోండి . ప్లీజ్ . ఆల్‌రడీ మోషన్ మూవ్డ్ . దయచేసి కూర్చోండి .

డా . వై ఎస్ రాజశేఖర రెడ్డి : ఇంత గొంతు నొక్కడం మంచిది కాదు . మేము రిక్వెస్ట్ చేస్తున్నాము . దయచేసి ఒక్క నిముషం మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి తల్లీ .

( అంతరాయం )

శ్రీ డి నాగేందర్ : లీడరాఫ్ అపోజిషన్ అడిగితే మైక్ ఇవ్వరా మీరు ?

మేడమ్ స్పీకర్ : ఆల్‌రడీ మోషన్ మూవ్డ్ . దయచేసి కూర్చోండి .

( కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుల నుంచి ' ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం, దొంగల రాజ్యం, దోపిడి రాజ్యం ' అని నినాదాలు)
సా.5.00

(కాంగ్రెస్ సభ్యులు "ఇదేమి రాజ్యం ఇదేమి రాజ్యం--దొంగల రాజ్యం దోపిడి రాజ్యం", "చోర్ చోర్ ఉల్టా చోర్", "దొంగలకు దొంగ, చంద్రబాబు దొంగ" "ఒక్క రోజు ముడుపులు, 60.00 లక్షల రూపాయలు" అని నినాదాలు చేయగా, ట్రెజరీ బెంచెస్ సభ్యులు "కాంగ్రెస్ వారి దౌర్జన్యం నశించాలి" అని నినాదాలు చేసారు)

శ్రీ డి.నాగేందర్ : తుమ్మల నాగేశ్వర రావు గారు వన్యప్రాణులను తింటే, ముఖ్యమంత్రిగారు మనుషుల ప్రాణాలను తింటారు. ఎట్లా చెయ్యాలో చెప్పండి.

MADAM SPEAKER: I appeal to all the members to resume their seats. Please cooperate with the Chair. I am requesting the members. దయచేసి కూర్చోండి. ఇంకా చాలా బిల్స్ వున్నాయి, సోషల్ వెల్ఫేర్ డిమాండ్స్ వున్నాయి. మీకు అవకాశం ఇచ్చాను, మీరు మాట్లాడారు. ప్లీజ్, కూర్చోండి.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

శ్రీ ఆర్.శ్రీనివాసు : అధ్యక్షా, ఆకాశం పగిలింది, భూమి బ్రద్దలైందన్న నినాదాలిచ్చి అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం ఒరగబెట్టింది ఏమిటి? సాక్షాత్తు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్.టి.రామారావుగారినే సస్పెండ్ చేసారు వీరు. వారికే మాట్లాడడానికి అవకాశం ఇవ్వలేదు.

MADAM SPEAKER: Now the House is adjourned to meet again at 8.30 a.m. tomorrow, the 22nd March,2001.

(The House was adjourned at 5.07 p.m. to meet again at 8.30 a.m. onThursday the 22nd March,2001)

----